


ESTD: 1999

www.voodayam.com

# వుదయం




సంపుటి : 27 సంచిక : 103 | హైదరాబాద్ | 15-06-2026 సోమవారం | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal

Follow us on

# అవసరమైతే నేనూ రోడ్డుపైకి వస్తా



- వర్షా ల వేళ నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
- క్షేత్రస్థాయిలో లేని అధికారులపై కఠిన చర్యలు
- మున్సిపల్, పోలీస్ శాఖల మధ్య సమన్వయం ఎక్కడ?

**హైదరాబాద్, జూన్ 14 :**

హైదరాబాద్: రాష్ట్రంలో వానాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వర్షాలు, ప్రకృతి విపత్తుల నిర్వహణపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయంలో ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో ఇటీవల కురిసిన వర్షాల సమయంలో మున్సిపల్, పోలీసు సిబ్బంది మధ్య కనీస సమన్వయం కొరవడటంపై సీఎం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు ఆయన పదునైన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ నిబంధనల (మాన్యువల్) ప్రకారమే జరగాలని సీఎం స్పష్టం చేశారు. ప్రాజెక్టుల పరిధిలోని చీఫ్ ఇంజనీర్లు (సీఈలు), సూపర్‌వైజింగ్ ఇంజనీర్లు (ఎస్ఈలు) విధిగా స్థానికంగానే అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అలాగే ప్రాజెక్టుల నిర్వహణ, గేట్ల అత్యవసర మరమ్మతులకు తక్షణమే నిధులు విడుదల చేయాలని అధికారులను పురమాయించారు.

**ఆ రోజే చెప్పినా మార్పు లేదు.. 9 నాటి వానపై సీఎం ఆగ్రహం**

"జూన్ 1నే నిర్వహించిన సమీక్షలో వర్షాలపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాను. అయినప్పటికీ జూన్ 9న నగరంలో వర్షం పడినప్పుడు అధికారులు ఆశించిన స్థాయిలో స్పందించలేదు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసి, ట్రాఫిక్ పోలీసుల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది" అని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. నగరంలో నీరు నిలిచే ప్రాంతాలు (వాటర్ లాగిన్ పాయింట్లు), బ్లాక్‌స్పాట్ల డేటా ఆధారంగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, విద్యుత్‌శాఖ పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు.

**ఫీల్డ్‌లో లేకుంటే కఠిన చర్యలు తప్పవు!**

విధుల్లో నిర్లక్ష్యం వహించి, క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. "నగరంలో వర్షం పడగానే ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ రోడ్లపైకి వచ్చి పరిస్థితిని సమీక్షించాలి. ప్రజా రక్షణ కోసం అవసరమైతే నేనే స్వయంగా రోడ్డుపైకి వస్తాను. వర్షం కారణంగా నీరు నిలిచిపోయి కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌జామ్ ఏర్పడితే బాధ్యులపై వేటు తథ్యం" అని స్పష్టం చేశారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించేందుకు వీలుగా ట్రాఫిక్ విభాగంలో ఉన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు.

# పేపర్ లీకేజీలపై మండిపడ్డ యువత

- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
- పరీక్షల లీకేజీలపై 'కాక్రోచ్ జనతా పార్టీ' సమరభేరి
- ధర్నాచౌక్‌లో భారీ నిరసన





**హైదరాబాద్, జూన్ 14 :**

దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన 'కాక్రోచ్ జనతా పార్టీ' తాజాగా హైదరాబాద్ వేదికగా నిరసన గళం విప్పింది. దేశంలో వరుసగా జరుగుతున్న పరీక్షా పత్రాల లీకేజీలు, విద్యావ్యవస్థలో పెరిగిపోయిన అవకతవకలకు నిరసనగా ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద భారీ ప్రదర్శన నిర్వహించింది. ఈ పోరాటానికి ప్రముఖ పర్యావరణవేత్త, ఉద్యమ నేత సోనమ్ వాంగ్‌చుక్, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళితో పాటు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు, విద్యార్థులు తరలివచ్చి మద్దతు పలికారు. నీట్ లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా నిరసనకారులు గట్టిగా డిమాండ్ చేశారు.

**ఆయన్ను జైలుకు పంపాలి: విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి**

ఈ నిరసన సభలో విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ''దేశంలో అపారమైన సంపద ఉన్నప్పటికీ, అదంతా ఎక్కడికి పోతోంది? యువత ఎందుకు నిరుద్యోగంతో అల్లాడుతోంది? దేశ భవిష్యత్తు అయిన యువతను 'కాక్రోచ్'లుగా సంబోధించడం ఏంటి?'' అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో కేవలం ఆరు శాతం మంది యువతకు మాత్రమే నైపుణ్యాలు ఉన్నాయని వివిధ అధ్యయనాలు చెబుతున్నాయని.. మరి మిగిలిన మెజారిటీ యువతకు ఆ నైపుణ్యాలు ఎందుకు అందడం లేదని ఆయన ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో, భవిష్యత్తుతో ఆడుకున్న కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుంచి తొలగించి, జైలుకు పంపాలని ఆయన డిమాండ్ చేశారు.

# భారత్ ఒక 'ఆవిష్కరణల దేశం'

**నీస్ (ఫ్రాన్స్):**

భారతీయుల జీవన విధానంలో, వారి డీఎన్ఏలోనే సరికొత్త ఆలోచనలు మరియు ఆవిష్కరణలు (ఇన్నోవేషన్) దాగి ఉన్నాయని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సగర్వంగా ప్రకటించారు. ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా నీస్ నగరంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'భారత్ ఇన్నోవేట్స్' సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సుస్థిరమైన ఉమ్మడి భవిష్యత్తుతో పాటు, ప్రపంచ మానవాళి మేలును కాంక్షిస్తూనే భారత్ సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతోందని ప్రధాని స్పష్టం చేశారు. దేశానికి చెందిన యువ ఆవిష్కర్తలు సమస్త మానవాళి ఎదుర్కొంటున్న సమస్యలకు అత్యాధునిక పరిష్కారాలను కనుగొంటున్నారని కొనియాడారు. ఆగని 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్'.. సరికొత్త శిఖరాలకు ఏఐ



"ప్రస్తుత తరుణంలో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) రంగంలో భారత్‌కు అపారమైన, తిరుగులేని సామర్థ్యం ఉంది. దేశ ప్రగతి కోసం మేం చేపట్టిన 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్' ఎట్టిపరిస్థితుల్లోనూ ఆగదు.. అది నిరంతరం సాగుతూనే ఉంటుంది. ప్రస్తుతం భారతదేశంలో 2 లక్షలకు పైగా స్టార్టప్‌లు విజయవంతంగా నడుస్తున్నాయి. ఇవి కేవలం దేశీయ ప్రగతికే కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సైతం వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. నేడు మన దేశం కేవలం ఇతర దేశాల ఆవిష్కరణలను వాడుకునే స్థితి నుంచి.. ప్రపంచ ఆవిష్కరణల రంగానికే దిశానిర్దేశం చేసే స్థాయికి ఆవిర్భవించింది" అని ప్రధాని నరేంద్ర మోదీ ఘంటాపథంగా చెప్పారు. భారత్ ఒక 'ఆవిష్కరణల దేశం': ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ఈ సదస్సులో పాల్గొన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ మాట్లాడుతూ.. భారతదేశ ప్రతిష్ఠాత్మక 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని ముక్తకంఠంతో ప్రశంసించారు.

# కేంద్ర నిధులపై చర్చకు రావాలి

- సచివాలయం వద్ద తేల్చుకుందాం
- జీహెచ్ఎంసీ పరిధిలో కమలం గెలిస్తేనే అభివృద్ధి

**హైదరాబాద్, జూన్ 14 :**



గత పదేళ్ల బీఆర్ఎస్ దుష్టపాలనలో తెలంగాణ సమాజానికి జరిగిందేమీ లేదని, కేవలం ఒకే ఒక్క కుటుంబం మాత్రం విపరీతంగా బాగుపడిందని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంబర్‌పేట నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన భాజపా కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఇప్పుడు మూడు కార్పొరేషన్లుగా రూపాంతరం చెందిందని గుర్తుచేసిన ఆయన.. ఈ మూడు కార్పొరేషన్లలో భాజపా జెండా ఎగిరితేనే నగరానికి ఆశించిన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

**రైతులకు అండగా నిలిచింది కేంద్రమే!**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నుంచి పంటను సకాలంలో కొనుగోలు చేయకపోతే, భాజపా శ్రేణులు ఒత్తిడి తెచ్చి కొనుగోళ్లు జరిపించాయని రామచందర్‌రావు పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలో సగం కంటే ఎక్కువ వాటాను కేంద్ర ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి అండగా నిలిచిందని వివరించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అవగాహన లేదని, దీనిపై చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమైతే, తాను సచివాలయం ఎదుటకే వచ్చి పూర్తి గణాంకాలతో కేంద్ర నిధుల వివరాలను నిరూపిస్తానని స్పష్టం చేశారు.

**భాజపాను ఓడించేందుకు 'ముగ్గురు' ఒక్కటయ్యారు!**

రాష్ట్రంలో భాజపా ఎదుగుదలను తట్టుకోలేక అంతర్గతంగా పొత్తులు పెట్టుకున్నాయని ఆయన ఆరోపించారు. ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ముగ్గురూ కలిసికట్టుగా కుట్రలు పన్నుతూ భాజపాను ఎలాగైనా ఓడించాలని చూస్తున్నాయని, కానీ ప్రజలు వారి నక్కజిత్తులను నమ్మే పరిస్థితిలో లేరని రామచందర్‌రావు వ్యాఖ్యానించారు.

# సర్కార్ 'ఫస్టాఫ్ అట్టర్ ఫ్లాప్

- ఖైరతాబాద్‌కు త్వరలోనే ఉపఎన్నిక
- హామీలు అమలు చేయలేదు
- ఇళ్లను కూల్చడమే కాంగ్రెస్ సాధించిన ప్రగతి



**హైదరాబాద్, జూన్ 14 :**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన మొదటి భాగం (ఫస్టాఫ్) అట్టర్ ఫ్లాప్ అయిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) ఎద్దేవా చేశారు. ప్రజాపాలన పేరిట అధికారంలోకి వచ్చిన ఈ సర్కారు, నిరుపేదల పొట్టగొడుతూ వేలాది మంది ఇళ్లను నిర్ధాక్షిణ్యంగా కూల్చివేసిందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో శనివారం ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలో కేటీఆర్‌తో పాటు పార్టీ సీనియర్ నేతలు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, దాసోజు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి కేటీఆర్ ఉద్వేగభరితంగా మాట్లాడారు.

**కాంగ్రెస్ నైజమే వెన్నుపోటు!**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో సొంత నేతలకే రక్షణ లేదని, గతంలో మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడిచింది రేవంత్ రెడ్డేనని ఆయన ఆరోపించారు. పార్టీ ఫిరాయింపుల రాజకీయంపై మండిపడ్డ కేటీఆర్.. ఖైరతాబాద్ నియోజకవర్గానికి త్వరలోనే ఉపఎన్నిక రాబోతోందని జోస్యం చెప్పారు. కార్యకర్తలంతా ఇప్పటి నుంచే సమర శంఖం పూరించి, నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయడానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## 18 నుంచి 20 వరకు భారీ వర్షాలు

# తెలంగాణకు వరుణ గండం

- అప్రమత్తమైన వాతావరణ కేంద్రం
- 30-40 కి.మీ వేగంతో ఈదురుగాలులు
- రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు



**హైదరాబాద్, జూన్ 14 :**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రానున్న రోజుల్లో వాతావరణం చల్లబడనుంది. ఈనెల 18వ తేదీ నుంచి 20వ తేదీ మధ్య రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అలాగే, రాబోయే మూడు నాలుగు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల గమనం కాస్త నెమ్మదించినప్పటికీ.. రానున్న నాలుగైదు రోజుల్లో ఇవి తెలంగాణ అంతటా విస్తరించేందుకు అనుకూల వాతావరణం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. 30_40 కి.మీ వేగంతో ఈదురుగాలులు

రుతుపవనాల ప్రభావంతో ఇవాళ, రేపు, ఎల్లుండి (మూడు రోజుల పాటు) రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. గాలులతో పాటు మోస్తరు వానలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు, ముఖ్యంగా రైతాంగం అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం సూచించింది.

# ప్రమాదం కాదు హత్యే!

**న్యూఢిల్లీ, జూన్ 14 :**

దేశ రాజధాని ఢిల్లీలోని తుగ్లకాబాద్‌లో గత శుక్రవారం ఓ ఇంటి బేస్‌మెంట్‌లో చెలరేగిన ఘోర అగ్నిప్రమాదం ముగ్గురిని బలితీసుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ దారుణ ఉదంతంలో దర్యాప్తు జరుపుతున్న పోలీసులకు విస్తుపోయే నిజాలు వ్యహారమయ్యాయి. తొలుత దీనిని ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంగా భావించినప్పటికీ.. ఇది పక్కా ప్రణాళికతో చేసిన కుట్ర అని పోలీసులు తేల్చారు. పాతకక్షల నేపథ్యంలో బేస్‌మెంట్‌లో పార్క్ చేసి ఉన్న వాహనాలకు కావాలనే నిప్పు పెట్టడం వల్లే ఈ ఘోర ప్రమాదం సంభవించిందని అధికారులు వెల్లడించారు. ఘటనా స్థలంలో లభించిన సీసీటీవీ ఫుటేజీలను నిశితంగా పరిశీలించడంతో ఈ నరమేధం వెనుక ఉన్న అసలు రంగు బయటపడింది. ప్రమాదం జరగడానికి కొద్ది నిమిషాల ముందు ఓ యువతి ముఖానికి స్కార్ఫ్ కట్టుకొని సదరు భవనం లోపలికి వెళ్లడం.. ఆమె వెళ్లిన వెంటనే అక్కడ మంటలు చెలరేగడం, ఆ వెంటనే ఆమె అక్కడి నుంచి పరారు కావడం సీసీటీవీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డైంది.

**రూ. 500 కోసమే ఇంత దారుణానికి ఒడిగట్టిందా?**

ఈ ఆధారాల ద్వారా దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు.. వాహనాలకు నిప్పు పెట్టిన నిందితురాలిని గోవిందపురికి చెందిన 17 ఏళ్ల మైనర్ బాలికగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఆమెను విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. అదే భవనంలోని ఐదో అంతస్తులో నివసించే దీపక్ అనే వ్యక్తికి చెందిన స్కూటర్‌ను తగులబెట్టాలని, అందుకు ప్రతిఫలంగా కొంత డబ్బు ఇస్తానని 'సరిత' అనే మహిళ తనకు చెప్పినట్లు ఆ బాలిక అంగీకరించింది.

**అసలు సూత్రధారులు వీరే..!**

ఈ క్రూరమైన స్కెచ్ వెనుక అసలు సూత్రధారులు అదే ప్రాంతానికి చెందిన నిరంజన్, అతని సోదరుడు రాజ్‌కుమార్ అని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. బాధితుడైన దీపక్‌తో వీరికి గత కొంతకాలంగా వ్యక్తిగత, విభేదాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే దీపక్‌పై కక్ష సాధించేందుకు వారు ఈ దారుణానికి ఒడిగట్టారు. ఇందుకోసం వారు సరిత అనే మహిళను, ఆమె ద్వారా సదరు మైనర్ బాలికను లంచం ఆశ చూపి వాడుకున్నారు.

# ఇజ్రాయెల్ దాడిని తప్పుబట్టిన డొనాల్డ్ ట్రంప్

## ఆత్మరక్షణ హక్కు ఉంది.. కానీ దాడులు ఆపాలి!

**వాషింగ్టన్ :**

లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ సైన్యం జరిపిన వైమానిక దాడిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తప్పుబట్టారు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తగ్గి, శాంతి నెలకొనాలంటే ఇరుపక్షాలూ తక్షణమే స్వీయ నియంత్రణ పాటించాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. ఇరాన్‌తో అత్యంత కీలకమైన శాంతి ఒప్పంద చర్చలు సమీపిస్తున్న తరుణంలో బీరుట్‌పై ఈ తరహా దాడి జరిగి ఉండాల్సింది కాదంటూ తన సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు.



ఇరాన్ మద్దతు గల హెజ్‌బొల్లా సాయుధ గ్రూపునకు బలమైన పట్టున్న బీరుట్ దక్షిణ శివారు ప్రాంతంలోని ఒక భవనాన్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ ఈ వైమానిక దాడికి తెగబడింది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి ఈ కీలక ప్రకటన వెలువడటం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. "ఏ దేశానికైనా తనను తాను రక్షించుకునే సార్వభౌమ హక్కు ఉంటుంది, ఇజ్రాయెల్‌కు కూడా ఆ హక్కు ఉంది. అయితే, తాజాగా ప్రత్యర్థి (హెజ్‌బొల్లా) చేసిన దాడి చాలా చిన్నది. దాని వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. అలాంటప్పుడు ఇంత పెద్ద ఎత్తున స్పందించాల్సిన అవసరం లేదు" అని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ఇజ్రాయెల్ ఇకపై లెబనాన్ భూభాగంలో ఎక్కడా దాడులు చేయకూడదని ఆయన హితవు పలికారు. అదే సమయంలో హెజ్‌బొల్లా సహా ఇతర సాయుధ శక్తులు కూడా ఇజ్రాయెల్‌ను రెచ్చగొట్టేలా దాడులకు దిగకూడదని స్పష్టం చేశారు. ప్రాంతీయ శాంతికి అత్యంత చేరువవుతున్న వేళ, లభించిన ఈ సువర్ణావకాశాన్ని ఇరుపక్షాలూ నాశనం చేయవద్దని హెచ్చరించారు.





# వార్డుల అభివృద్ధే మున్సిపాలిటీ లక్ష్యం

**నూతన డ్రైనేజీ పనులకు శంకు స్థాపన చైర్మన్ వేముల.నాగలక్ష్మి**

**ధర్మపురి జూన్ 14 (వుదయం ప్రతినిధి):** ధర్మపురి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తమ ప్రధాన ధ్యేయ మని మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పలు అభి వృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసినట్లు తెలిపారు.ఆదివారం పట్టణంలోని 4వ వార్డులో నూత నంగా నిర్మించనున్న డ్రైనేజీ పనులకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై జిల్లా గ్రంధాలయం చైర్మన్ సం ఘనబట్ల.దినేష్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సంద ర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే మున్సిపాలిటీ ప్రథమ కర్తవ్యమ న్నారు. వార్డులో డ్రైనేజీ వ్యవ స్థను బలోపేతం చేయడం ద్వారా పారిశుద్ధ్య సమస్య లు శాశ్వతంగా తొలగిపోతాయని, ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుంద ని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి వార్డులో ప్రజల అవసరాలను, స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కా రానికి నిధులు కేటాయించి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ధర్మపురి పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజ లంతా మున్సిపల్ పాలకమండలికి, అధికారులకు సహకరించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొమిరెల్లి పవన్, చిపిరిశెట్టి రాజేష్, సంగి ఆనంద్, వొజ్జెల లక్ష్మణ్, కోఆప్షన్ సభ్యులు ఎస్.కె. షౌకత్,గరిగే అరుణ,వార్డు ప్రజలు,పాల్గొ న్నారు.



## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో

# మహాసభలను జయప్రదం చేయాలి

**పి. నరసింహ పిలుపు**

**నాగర్ కర్నూల్ జూన్ 14 (వుదయం బ్యూరో)** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 20, 21, 22 తేదీలలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్ర దం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి పి. నరసింహ పిలుపుని చ్చారు. జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం రాష్ట్ర మహాసభల కరప త్రాలను సంఘం నాయకులు విడుదల చేశారు.ఈ సందర్భంగా పి. నరసింహ మాట్లాడుతూ, రాష్ట్రంలో కనీస వేతనాల చట్టాన్ని గత 14సంవత్సరాల నుంచి సవరించకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలు కనీస వేతనాలకు నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో విబిజి రాంజీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం వల్ల ఉపాధి హామీ పథకాన్ని కూలీలకు దూరం చేసే కుట్ర కేంద్ర ప్రభుత్వం చేసిందని ఆరోపించారు.

రాష్ట్రవ్యాప్తంగా కూలీలు, పేద రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహా సభల్లో చర్చించి భవిష్యత్తు కార్యాచ రణ పథకాన్ని రూపొందిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈనెల 20న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ముఖ్యఅ తిథిగా హాజరవుతున్నారని, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో బాలస్వామి, నాగరాజు, ఇతర ప్రజాసంఘాల నాయకులు ఎం.శ్రీనివాసులు, ఆంజనే యులు, అంతటి కాశన్న, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ప్రగతి పరుగులకు 'గౌడ్' సారథ్యం!



*** గద్వాల్ ఇంచార్జ్ డిపో మేనేజర్‌గా దేవేందర్ గౌడ్ బాధ్యతల స్వీకారం**
*** స్వీట్లు పంచి, ఘనంగా స్వాగతించిన ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు**
*** సంస్థ అభ్యున్నతి, కార్మిక సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని ఆకాంక్ష**

**గద్వాల జూన్ 14 (వుదయం బ్యూరో)** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఆర్టీసి) గద్వాల్ డిపో ఇంచార్జ్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన దేవేందర్ గౌడ్‌కు కార్మిక వర్గం జేజేలు పలికింది. డిపో కార్యాలయంలో ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ) ముఖ్య నాయకులు ఆయనను మర్యా దపూర్వ కంగా కలిసి, పుష్పగుచ్ఛాల తో ఘనంగా సత్కరించారు. నూతన మేనేజర్ రాకతో డిపోలో సరికొత్త ఉత్సాహం ఉరకలేసింది. నాయకులు, కార్మికులు ఒకరికొకరు స్వీట్లు తినిపిం చుకుంటూ పండుగ వాతావరణాన్ని తలపించారు.కార్మికుల సంక్షేమమే.. సంస్థకు శ్రీరామరక్ష!

ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధు లు నూతన ఐడీఎంకు శుభాకాంక్షలు తెలుపుతూ..దేవేందర్ గౌడ్ సమర్థవం తమైన నాయకత్వంలో గద్వాల్ డిపో సరికొత్త రికార్డులను సృష్టించాలని ఆకాంక్షించారు. లక్ష్యాల సాధనలో భాగస్వాములవుతాం : "సంస్థను లాభాల బాటలో నడిపించేందుకు, ప్ర యాణికులకు సురక్షితమైన, మెరుగైన సేవలు అందించేందుకు కొత్త మేనేజర్ కి ఎంప్లాయిస్ యూనియన్ ఎల్లప్పు డూ వెన్నుదన్నుగా ఉంటుంది. అదే సమయంలో కార్మికుల న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి, వారి సంక్షే మానికి ఆయన ప్రాధాన్యత ఇస్తారని ఆశిస్తున్నాం."- యూనియన్ శ్రేణులు

ప్రగతి చక్రం.. సంయుక్త సహకారం!

డిపో అభివృద్ధి అనేది యాజమాన్యం, కార్మికుల ఉమ్మడి బాధ్యత అని, సంస్థ ప్రగతి కోసం తీసుకునే ప్రతి సానుకూల నిర్ణయానికి తాము సంపూర్ణ సహకారం అందిస్తామని కార్మిక నేతలు స్పష్టం చేశారు. కార్మికుల స్వేదానికి, యాజమాన్య వ్యూహాలు తోడైతే గద్వాల్ డిపో ఉమ్మడి జిల్లాలో నే అగ్రగామిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఘన స్వాగత కా ర్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ డిపో పదాధికారులు, నూతన మేనేజర్ రాకతో డిపోలో సరికొత్త ఉత్సాహం ఉరకలేసింది. నాయకులు, కార్మికులు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ పండుగ వాతావరణాన్ని తలపించా రు.కార్మికుల సంక్షేమమే.. సంస్థకు శ్రీరామరక్ష!

కార్మికులు ఒకరికొకరు స్వీట్లు తినిపిం చుకుంటూ పండుగ వాతావరణాన్ని తలపించారు.కార్మికుల సంక్షేమమే.. సంస్థకు శ్రీరామరక్ష!

కార్మిక సంఘాల ముఖ్య నేతలు, గ్యారేజ్, కండక్టర్, డ్రైవర్ విభాగాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు వ్యక్తిగతంగా ఇళ్ల స్థలాలు ఇస్తాం - సీఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, జూన్ 14 (ప్రత్యేక ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రా ధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి A. Revanth Reddy స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టులు ఎదురుచూ స్తున్న ఇళ్ల స్థలాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. జర్నలిస్టులకు సొసైటీల ద్వారా కాకుండా వ్యక్తిగతంగా ఇళ్ల స్థలాలు కేటాయించే విధానాన్ని అమలు చేయ నున్నట్లు వెల్లడించారు.న్యూఢిల్లీలో జర్నలిస్టులతో జరిగిన ఆత్మీయ సమావే శంలో సీఎం మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించిందన్నారు. ఇళ్ల స్థలాల కేటాయింపుకు సంబంధించి అన్ని అంశాలను పరిశీలించేందుకు ప్రత్యేక కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిన ట్లు చెప్పారు. జర్నలిస్టుల నుంచి వచ్చే సూచనలు, అభ్యర్థనలు, సమస్యలను పరిగణనలోకి తీసుకుని సబ్ కమిటీ సమగ్ర నివేదిక అందిస్తే వెంటనే కేబినె ట్‌లో ఆమోదించి అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబులతో కూడిన సబ్ కమిటీ జర్నలి స్టు సంఘాలతో సంప్రదింపులు జరు పుతుందని తెలిపారు. జర్నలిస్టులకు ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే నేరుగా కమిటీ సభ్యులకు తెలి యజేయాలని సూచించారు.సీఎం మా ట్లాడుతూ, గతంలో సొసైటీల పేరుతో భూముల కేటాయింపుల విషయంలో అనేక చట్టపరమైన సమస్యలు తలెత్తా



యని గుర్తు చేశారు. కొన్నిచోట్ల కోర్టు కేసులు, వివాదాలు, యాజమాన్య సమస్యల కారణంగా లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితులు మళ్లీ పున రావృతం కాకుండా ఉండేందుకే వ్యక్తిగ తంగా ప్లాట్లు కేటాయించే విధానాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు."ఒక సొసైటీపై కేసు వేయడం సులభం. కానీ వేలాది మంది వ్యక్తిగత లబ్ధిదారులపై విడివిడిగా కేసులు వేయడం సాధ్యం కాదు. అందుకే భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా జర్న లిస్టుల హక్కులను రక్షించే విధంగా ఈ నిర్ణయం తీసుకుంటున్నాం" అని సీఎం వివరించారు.జర్నలిస్టులు ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభంగా వ్యవహ రిస్తారని సీఎం కొనియాడారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురా వడం, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లో కి తీసుకెళ్లడం,

సామాజిక బాధ్యతతో వార్తలను అందించడం వంటి అంశాల్లో జర్న లిస్టుల సేవలు అమూల్యమని పే ర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టుల కుటుంబాలకు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో చిన్న పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా, గ్రామీణ విలేకరు లు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. జిల్లా, మండల స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. కేవలం నగర ప్రాంతాలకే కాకుండా గ్రామీణ ప్రాంతాల జర్నలిస్టులు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజ నాలు పొందేలా చర్యలు తీసుకుంటా మని చెప్పారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపుతో పాటు ఆరోగ్య భద్రత, ప్రమాద బీమా, పెన్షన్, పిల్లల ఉన్నత విద్య, అత్యవసర వైద్య సహాయం, జర్న లిస్టు సంక్షేమ నిధి బలోపేతం వంటి అంశాలను కూడా ప్రభుత్వం పరిశీ లిస్తోందని సీఎం వెల్లడించారు. వృత్తి నిర్వహణలో ప్రమాదాలకు గురైన జర్న లిస్టులకు తక్షణ సహాయం అందించే వి ధానాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.ఇళ్ల స్థలాల కేటాయింపు లో పూర్తి పారదర్శకత పాటిస్తామని సీఎం స్పష్టం చేశారు. అర్హులైన జర్నలి స్టుల జాబితాను సిద్ధం చేసి స్పష్టమైన మార్గదర్శకాల ప్రకారం కేటాయింపు లు చేపడతామని తెలిపారు. రాజకీయ, వ్యక్తిగత లేదా ఇతర ప్రభావాలకు తావులేకుండా న్యాయబద్ధంగా లబ్ధిదా రుల ఎంపిక జరుగుతుందని చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ముఖ్యంగా వ్యక్తిగతంగా ఇళ్ల స్థలాలు కేటాయించే విధానం భవిష్యత్తులో చట్టపరమైన వి వాదాలకు అవకాశం లేకుండా చేస్తుం దని పలువురు అభిప్రాయపడ్డారు.

రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది జర్న లిస్టులు ఎన్నో సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చేసిన ప్రకటన జర్నలిస్టు వర్గాల్లో కొత్త ఆశలు నింపింది. ప్రభుత్వం త్వరలోనే విధివి ధానాలు ఖరారు చేసి అధికారిక ప్రక టన వెలువరించే అవకాశం ఉందని తెలుస్తోంది.జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేసిన సీఎం రేవంత్ రెడ్డి, వారి సంక్షేమం కోసం అవసరమైన ప్రతి నిర్ణయం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

జర్నలిస్టుల భవిష్యత్తు భద్రత, కుటుంబాల సంక్షేమం మరియు వృత్తి గౌరవాన్ని కాపాడే దిశగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు.

# అక్రమ ఇసుక రవాణా అడ్డుకున్న గ్రామస్తులపై దాడి..

**పోలీసుల బైక్‌ను ఢీకొట్టిన ఇసుక లారీ**
**సోంపల్లి ఇసుక ర్యాంపు వద్ద ఉద్రిక్తత..**
**కానిస్టేబుల్, హోంగార్డు తీవ్ర గాయాలు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 14(వుదయం ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని సోంపల్లి ఇసుక ర్యాంపు వద్ద ఆదివారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న గ్రామస్తులపై ఇసుక నిర్వాహకు లు దాడికి పాల్పడగా, అనంతరం శాంతిభద్రతలను కాపాడేందుకు వెళ్లిన పోలీస్ సిబ్బందిని ఇసుక లారీ ఢీకొట్టిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ప్ర మాదంలో ఒక కానిస్టేబుల్, ఒక హోంగార్డు తీవ్రంగా గాయపడ్డారు.

స్థానికుల కథనం ప్రకారం, సోంపల్లి ఇసుక ర్యాంపు నుంచి నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోందని ఆరోపిస్తూ గ్రామస్తులు ఆదివారం ఇసుక లారీలను అడ్డుకున్నారు. ఈ క్రమంలో గ్రామస్తులకు, ఇసుక నిర్వాహకులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఇసుక నిర్వాహకులు గ్రామస్తులపై భౌతిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో బాధితులు న్యాయం కోసం బూర్గంపాడు పోలీసులను ఆశ్రయించారు.

సమాచారం అందుకున్న బూర్గంపాడు పోలీస్ స్టేషన్‌కు చెందిన బ్లూకోల్ట్స్ సిబ్బంది కానిస్టేబుల్ మంగీలాల్, హోంగార్డు శ్రీనివాసరావు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను శాంతింపజేశారు. అనంతరం పరిస్థితిని అదుపులోకి తెచ్చి లారీలను అక్కడి నుంచి పంపించారు.

అయితే, వారు తిరిగి పోలీస్ స్టేషన్‌కు బయలుదేరిన సమయంలో దోమల వాగు సమీపంలో వెనుక నుంచి వచ్చిన ఏపీ16 టీజె 3569 నంబర్ గల ఇసుక లారీ డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడుపుతూ పోలీసుల బైక్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కానిస్టేబుల్ మంగీలాల్, హోంగార్డు శ్రీనివాసరావు తీవ్రంగా గాయపడగా, వారు ప్రయాణిస్తున్న హీరో గ్లామర్ మోటార్ సైకిల్ ముందుభాగం పూర్తిగా ధ్వం సమైంది. అలాగే విధి నిర్వహణలో భాగంగా వారి వద్ద ఉన్న రెండు ప్రభుత్వ ట్యాబ్‌లు కూడా నుజ్జును జ్జయ్యాయి.

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, తోటి సిబ్బంది



స్పందించి గాయపడిన ఇద్దరు పోలీస్ సిబ్బందిని భద్రా చలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

ఈ ఘటనపై బూర్గంపాడు సబ్‌ఇన్‌స్పెక్టర్ మేడ ప్రసాద్ స్పందిస్తూ, ప్రభుత్వ ఉద్యోగుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించి, ప్రాణాంతకంగా లారీని నడిపిన డ్రైవర్‌తో పాటు సంబంధిత ఇసుక నిర్వాహకులపై చట్టపరమైన కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని, బాధ్యు లపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఖరీఫ్‌కు రైతులు సన్నద్ధం కావాలి

## - వాతావరణానికి అనుగుణంగా పంటల సాగు చేపట్టండి

**: వ్యవసాయ శాఖ అధికారి బాబురావు**

**భద్రాచలం, జూన్ 14 (వుదయం ప్రతినిధి)** ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో ఖరీఫ్ పంటల సాగు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారి బాబురావు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు పూర్తిగా విస్తరించిన నేపథ్యంలో రానున్న రోజుల్లో సాధారణం నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ పరిస్థితులు వర్షాధార పంటల సాగుకు అనుకూలంగా ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయ పనులు చేపట్టాలని సూచించారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని రైతులు స్థానిక వాతావరణ పరిస్థితులు, నేల స్వభావం, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, జొన్న, కంది, పెసర, మినుము, ఆముదం వంటి పంటల సాగుకు అనుకూల సమయం ప్రారంభమైందని తెలిపారు. రైతులు ధృవీకరించబడిన, నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి



వినియోగించాలని సూచించారు. విత్తనాల ఎంపికలో నిర్లక్ష్యం చేయరాదని, అధిక దిగుబడులు సాధించాలంటే ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాలను మాత్రమే ఉపయోగించాలని పేర్కొన్నారు. విత్తనాలను విత్తే ముందు శాస్త్రీయ పద్ధతిలో విత్తన శుద్ధి చేయడం ద్వారా ప్రారంభ దశలో వచ్చే శిలీంధ్ర, బ్యాక్టీరియా సంబంధిత వ్యాధులను నివారించవచ్చని వివరించారు. ముఖ్యంగా వేరుశనగ, సోయాబీన్, కంది, పెసర, మినుము, జొన్న వంటి పంటల విషయంలో విత్తన శుద్ధి తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా ముందుగానే కాలువలు ఏర్పాటు చేసుకోవాలని, అధిక తేమ కారణంగా పంటలకు నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలు వేయాలని, అధిక వర్షపాతం సమయంలో విత్తనాలు వేయడం వల్ల మొలక శాతం తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రాంతాల్లో తక్కువ కాల వ్యవధిలో దిగుబడి ఇచ్చే పంట రకాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.

వరి సాగు చేసే రైతులు నాణ్యమైన విత్త నాలను ఎంపిక చేసుకుని నారుమళ్లను సిద్ధం చేయాలని తెలిపారు. తెలంగాణ సోనా (RNR15048) వంటి అధిక దిగుబడి, నాణ్యమైన ధాన్యం ఇచ్చే రకాలను సాగు చేయడం ద్వారా రైతులకు మంచి ఆదాయం లభించే అవ కాశాలు ఉన్నాయని చెప్పారు. రైతులు నారుమళ్లలో కలుపు నియంత్రణ, పోషక నిర్వహణ చర్యలను సకాలంలో చేపట్టాలని సూచించారు.అదేవిధంగా వర్షపు నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. చెరువులు, కుంటలు, కాలువలు, నీటి నిల్వ వనరు లను ముందుగానే శుభ్రపరచి వర్షపు నీటిని నిల్వ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి సం రక్షణ ద్వారా భవిష్యత్తులో సాగునీటి కొరతను అధిగమించవచ్చని వివరిం చారు.

రైతులు వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమ నించాలని, ముఖ్యంగా ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో పొలాల్లో పనులు చేయకుండా జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడకూడదని, పశువులను కూడా అలాంటి ప్రాంతాల్లో ఉంచరాదని హె చ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో సమీప సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికా రులు అందించే సాంకేతిక సలహాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పంటల ఎంపిక నుంచి కోత వరకు ప్రతి దశలో శాస్త్రీయ విధానాలను అనుసరిం చాలని బాబురావు పేర్కొన్నారు. వాతా వరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవ సాయ చర్యలు చేపట్టడం ద్వారా పంట దిగుబడులు పెరగడంతో పాటు రైతుల ఆదాయం కూడా మెరుగుపడుతుందని తెలిపారు.రైతులు ఎలాంటి సందేహాలు ఉన్నా సమీప వ్యవసాయ అధికారుల ను సంప్రదించాలని, ప్రభుత్వం అంది స్తున్న పథకాలు, సబ్సిడీలు, సాంకేతిక సేవలను వినియోగించుకుని ఖరీఫ్ సీజన్‌ను విజయవంతం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి బాబురావు విజ్ఞప్తి చేశారు.

# నిబంధనలు పాటించని విత్తన వ్యాపారులపై చర్యలు

**చర్ల జూన్ 14. 06.2026 (వుదయం ప్రతినిధి)** నిభందనలు పాటించని విత్తన వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని ఆత్మ కమిటీ చైర్మన్ హెచ్చరించారు . ఆయన మాట్లాడుతూ చర్ల మండల పరిధిలోని వ్యాపారులు రైతులకు నా ణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు .

హెచ్‌డీ పత్తి విత్తనాలు లేదా ఇతర నిషేధిత విత్తనాలను విక్రయించిన వ్యాపారులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. మిర్చి విత్తనాలు సహా అన్ని రకాల విత్తనాలను రైతులకు విక్రయించే సమయంలో సంబంధిత కంపెనీ పేరు, లాట్ నంబర్, ధర తదితర వివరాలను స్పష్టంగా నమోదు చేసి ప్రతి రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని ఈ సందర్భంగా సూచించారు.అధిక ధరలకు విత్త నాలు విక్రయించిన , సరైన వివరాలు లేకుండా రైతులకు విత్తనాలు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆత్మ కమిటీ చైర్మన్ తెలిపారు . వ్యాపా రులు రైతుల అవసరాలను తెలుసుకొని, వారి భూమి నీటి ఆధారితమా, వర్షాధారితమా అనే వి షయాలను అడిగి తగిన విత్తనాలను సూచించి వి క్రయించాలని ఈ సందర్భంగా కోరారు.నిబంధ నలను ఉల్లంఘించిన వ్యాపారులపై సంబంధిత శాఖ అధికారుల ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని విత్తన వ్యాపారులు బాధ్యతాయుతంగా వ్యవహరించా లని, ఈ విషయంలో వ్యాపార సంఘాలు పూర్తి సహకారం అందించాలని ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల గోపాల బుచ్చిబాబు విజ్ఞప్తి చేశారు



# మీడియా పాయింట్ ప్రధాన కార్యదర్శి గరిగె శ్రీనివాస్‌కు సన్మానం

**హసన్‌పర్తి, జూన్ 14 (వుదయం ప్రతినిధి):** ఇటీవల జరిగిన హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండల మీడియా పాయింట్ ఎన్నికల్లో ప్రధాన కార్యద ర్శిగా ఎన్నికైన గరిగె శ్రీనివాస్‌ను 66వ డివిజన్ హసన్‌పర్తి గణేష్‌నగర్‌కు చెందిన శ్రీరామ (అయోధ్య) మిత్ర మండలి సభ్యులు ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా మిత్ర మండలి సభ్యులు గరిగె శ్రీనివాస్‌కు శాలువా కప్పి అభినందనలు తెలియజేస్తూ, ఆయన పదవీ కాలంలో మీడియా రంగానికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ (అయోధ్య) మిత్ర మండలి అధ్యక్షుడు దాది మధుసూదన్, కోశాధికారి బెనికి సురేష్, సభ్యులు శనిగరపు కామేశ్వర్ రెడ్డి, దాది రాజు, గరిగె రాజు, గరిగె రాజ్‌కుమార్, తోట రాకేష్, కోటి, వీరన్న, కోటేశ్వర్లు, సురేందర్, లక్ష్మీనారాయణ తదితరు




## సూర్యాపేట జిల్లా పెరిక కుల సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి – కార్పొరేషన్ చైర్మన్ డి.వి. వెంకటేశ్వర్లు**

**సూర్యాపేట, జూన్ 14: వుదయం ప్రతినిధి** సూర్యాపేట జిల్లా పెరిక కుల సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం ఆదివారం సూర్యాపేటలోని రాకేష్ బి.ఎడ్ కళా శాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర పెరిక కుల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ దొంగరి వెంక టేశ్వర్లు మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కృషి, పట్టుదలతో చదువుకుంటే జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరోహిం చగలరని అన్నారు. విద్యే సమాజ అభివృద్ధికి మూలాధారమని, నేటి వి ద్యార్థులే రేపటి భారతదేశ భవిష్యత్తని పేర్కొన్నారు. పెరిక కుల కార్పొరేషన్ విధివిధానాలు పూర్తికాగానే ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు చేయూత అందిస్తామని తెలిపారు.సూర్యాపేట జిల్లా పెరిక కుల సంఘం ముఖ్య సల హాదారు డా. మిన్నా శివరామకృష్ణ మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలో విద్యార్థులు ప్రతిభ చాటాలంటే క్రమశి క్షణ, అంకితభావం అవసరమని, తల్లి దండ్రులు పిల్లల విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షులు బందు శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారానే సమాజ ప్రగతి సాధ్యమవుతుందని, భవిష్యత్తులోనూ ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు.

ఈ సందర్భంగా పదవ తరగతి, ఇంట ర్మీడియట్, సీబీఎస్ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు నగదు పురస్కారాలు, మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేసి శాలు వాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థుల విజయంలో కీలక పాత్ర పోషించిన తల్లిదండ్రులను కూడా అభి నందించి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కా ర్యదర్శి పాయిలి వెంకటనారాయణ, సీనియర్ నాయకులు గుండా కృష్ణ, కోశాధికారి యర్రంశెట్టి సైదయ్య, ప్రచార కార్యదర్శి కీత సుధాకర్, భవన నిర్మాణ కమిటీ సభ్యులు తిపి రిశెట్టి రాజు, పట్టణ గౌరవాధ్యక్షుడు బందు వీరయ్య, మాజీ ఉపాధ్యక్షులు తొగరు మల్లికార్జున్, బొలిశెట్టి మధు, ఉపాధ్యక్షులు దొంగరి శ్రీనివాస్, బెక్కం వెంకటేశ్వర్లు, నెమ్మని నాగేశ్వరావు, జిల్లా నాయకులు సంధ్యాల వెంకటనా రాయణ, సంధ్యాల వినోద్, నెమ్మని వెం కటేశ్వర్లు, ఎర్రంశెట్టి ఉపేందర్, పట్టణ కోశాధికారి సోమిశెట్టి లింగయ్య, బాసాని వెంకన్న, రామినేని వర ప్రసాద్, పాయిలి వెంకటేశ్వర్లు, గన్నా ప్రతాప్, చందా మల్లికార్జున్, నిగిడాలా వీరబాబు, అవిరె ఉపేందర్, పోకల వెం కటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి కుల బంధువులు, తల్లి దండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.




# వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**: పాలడుగు భాస్కర్**

**హైదరాబాద్ (వుదయం ప్రతినిధి):** తెలంగాణ వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రా క్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాల ని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్య క్షులు ఫసియోద్దీన్ అధ్యక్షతన రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాలడుగు భాస్కర్ మాట్లా డుతూ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 28 నెలలు అవుతున్నా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నె రవేర్చకపోవడం అన్యాయమన్నారు.

01072023 నుండి రావలసిన 2వ పీఆర్సీని 51 శాతం ఫిట్‌మెంట్‌తో వెంటనే ప్రకటించి అమలు చేయాలి.

పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలి.

రిటైర్డ్, సర్వీసులో ఉన్న ఉద్యోగులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే క్లియర్ చేయాలి.

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, ఎన్నికల హామీ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని (OPS) అమలు చేయాలి.

రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బె నిఫిట్స్ అందకపోవడం వల్ల ఆర్థిక బాధలు తట్టుకోలేక విశ్రాంత ప్రధానో పాధ్యాయుడు కొండేటి సోమిరెడ్డి గుం డెపోటుతో మరణించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. యాదానాయక్ ప్రసంగించారు. అలాగే రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ కవిత, సుధాకర్, నవీన్ కుమార్, విజయ వర్ధనరాజు, పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.



# గ్రేటర్ హైదరాబాద్



## 256వ ఉర్స్-ఎ-షరీఫ్ హజ్రత్ బర్హ్వానా బాద్షా (రహ్.) దర్గా మహోత్సవం ప్రత్యేక పూజలు



**మహబూబ్‌నగర్ జూన్ 14 (ఉదయం):** మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ DCC అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ హజ్రత్ బర్హ్వానా బాద్షా (రహ్.) దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, "ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పవిత్ర ఉర్స్ మహోత్సవం విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తూ, సర్వమత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఇటువంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. నిర్వాహకులకు మరియు భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ జనరల్ సెక్రటరీ అబ్రార్ హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు రహీమ్. ఇమ్రాన్. ఆమర్. నసీర్. ఘౌస్, షహబాజ్, రబ్బానీ, సోఫియాన్, ఒమర్, ఘఫ్ఫార్, ఫహీమ్, వసీమ్, ముజమ్మిల్ తదితరులు పాల్గొన్నారు.

## మా ప్రభుత్వంపై కేటీఆర్ చేస్తున్నవి అసత్య ప్రచారాలు

### ప్రభుత్వవిప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**హైదరాబాద్ జూన్ 14 (ఉదయం):** గాంధీ భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ గారు కాంగ్రెస్ ప్రభుత్వంపై అనేక అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని వేముల వీరేశం మండిపడ్డారు.

పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పేరుతో అనేక దోపిడీలు, అక్రమాలు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీశారని ఆరోపించారు. "మీ పది సంవత్సరాల పాలన పైకి బంగారు తెలంగాణ అని పేరు చెప్పి, లోపల అంతా దొల్లగా మార్చి రాష్ట్ర ఖజాను విధ్వంసం చేశారు" అని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది

నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తూ ఇందిరమ్మ రాజ్యంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తోందన్నారు. ఇప్పటికే 67 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగ యువతకు న్యాయం చేసిందని తెలిపారు. మీ హయాంలో అనేక చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని, భూకబ్జాలు విపరీతంగా జరిగాయని గుర్తుచేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికలు మొదలుకొని ఇటీవలి మున్సిపల్ ఎన్నికల వరకు ప్రజలు BRS పార్టీకి గుండు సున్నా ఇస్తూ తిరస్కరిస్తున్నారని, అయినా వారికి బుద్ధి రావడం లేదని అన్నారు. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో శనివారం, ఆదివారం రోజుల్లో ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ప్రజలకు అందుబాటులో ఉండేవారు కాదని గుర్తుచేశారు. "అలాంటి ఆయన మాకు నీతులు చెబుతున్నారు" అని ఎద్దేవా చేశారు. "సొంత పార్టీ నాయకులనే కాకుండా తెలంగాణ ఉద్యమకారులను సైతం మోసం చేసిన చరిత్ర మీది కాదా?" అని ఈ సందర్భంగా కేటీఆర్‌ను ప్రశ్నించారు.

## కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తాం

### ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



**దుండిగల్, జూన్ 14, (ఉదయం ప్రతినిధి ):** సిఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధి బాచుపల్లి 18వ డివిజన్ నందనవనం కాలనీ ఫార్చున్ గేట్స్, ఫోర్ పిల్లర్ హోమ్స్ కాలనీవాసులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి నందన వనం కాలనీ ఫార్చ్యూన్ గేట్స్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టినందుకు సంక్షేమ సంఘం సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, రోజు రోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో మౌలిక వసతులు కల్పించడమే తన మొదటి ప్రాధాన్యతనని, రానున్న రోజుల్లో నందనవనం కాలనీ ఫార్చ్యూన్ గేట్స్ కాలనీ లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఫోర్ పిల్లర్స్ హోమ్స్ (పంచవటి కాలనీ) లో త్రాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, నాయకులు ప్రదీప్ కుమార్ తాళ్లూరి, కాలనీ వాసులు సునీల్, మోహన్, జగదీష్, ఫణీంద్ర, సురేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగోలు రోడ్డు.. అక్షరాల 'చెరువు'!

### పాఠశాల ముందే సిసి 'గోడ'.. ప్రాంగణంలో నిలిచిన వాన నీరు నడక సాగని విద్యార్థులు, ఉపాధ్యాయులు.. నరకప్రాయంగా విద్యాలయం గద్వాల్ జిల్లా గంగన్‌పల్లి బడిలో దయనీయ స్థితి




**కేటీ దొడ్డి జూన్ 14 (ఉదయం బ్యూరో) :** ఒకవైపు వేసవి సెలవులు ముగిసి బడులు పునఃప్రారంభమవుతున్న వేళ, విద్యార్థులను ఆహ్వానించాల్సిన అక్షరాలయాలు అధికారిక నిర్లక్ష్యానికి నిలువుటద్దాలుగా మారుతున్నాయి. 'బడి బాగుండాలి.. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి' అంటూ ఉన్నతాధికారులు కాగితాలపై గుప్పించే నినాదాలు క్షేత్రస్థాయిలో నీటిమూటలుగానే మిగులుతున్నాయి. గద్వాల్ జిల్లా కేటీ దొడ్డి మండలం గంగన్‌పల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అధికారుల ప్రణాళికా రాహిత్యానికి, అవగాహన లోపానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. శనివారం కురిసిన తొలి వానకే పాఠశాల ప్రాంగణం మొత్తం జలమయమై, ఒక చెరువును తలపిస్తూ విద్యాభ్యాసానికి శాపంగా మారింది.

ఇంజనీరింగ్ లోపమా? అధికారుల అంధత్వమా?

ఇటీవల పాఠశాల ముందర నిర్మించిన సిసి రోడ్డు నిర్మాణంలో కనీస ఇంజనీరింగ్ ప్రమాణాలు పాటించకపోవడం గమనార్హం. భవిష్యత్తు అవసరాలను, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా, అత్యంత ఎత్తుగా ఈ రోడ్డును నిర్మించారు. ఫలితంగా, విద్యాలయం ప్రాంగణం పూర్తిగా లోతట్టు ప్రాంతంగా మారిపోయింది. శనివారం కురిసిన వర్షానికి రోడ్డు మీది నీరంతా ప్రవాహంలా వచ్చి పాఠశాల ఆవరణలోనే నిలిచిపోయింది. కనీస మురుగునీటి పారుదల (డ్రైనేజీ) సౌకర్యం కల్పించకుండా, కేవలం నిధుల విదిలింపు కోసమే ఈ రోడ్డు నిర్మించారంటూ గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మోకాళ్ళ లోతు నీటిలో 'అక్షర ప్రయాణం'

ఈ దుస్థితి కారణంగా గురువులు, విద్యార్థులు కలుషిత నీటిలోనే నడుచుకుంటూ వెళ్లాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడింది. విద్యా సంవత్సరం మొదటి రోజే పిల్లలు పుస్తకాల సంచులతో, మురికి నీటిలో తడుస్తూ బడిలోకి అడుగుపెట్టాల్సి రావడం స్థానికులను తీవ్రంగా కలచివేస్తోంది.

ఆందోళనలో తల్లిదండ్రులు:

పాఠశాల ఆవరణలో నిలిచిన నీరు నిల్వ ఉండి మురుగుగా మారుతోంది. దీనివల్ల దోమల బెడద తీవ్రమై, చిన్నారులు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాల బారిన పడే ప్రమాదం పొంచి ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి, యుద్ధప్రాతిపదికన పాఠశాల ఆవరణలోని నీటిని తొలగించి, శాశ్వత డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని గంగన్‌పల్లి గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అర్జికె కాలనీ సమస్యలపై హన్మంత్ రెడ్డి పాదయాత్ర



**మేడ్చల్, జూన్ 14 (ఉదయం ప్రతినిధి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యలను, చిరు వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారి సమస్యల పరిష్కారానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ సెక్రటరీ గణేష్, డీసీసీ స్పోక్స్‌పర్సన్ భారత్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చంద్రయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, కృష్ణ గౌడ్, రషీద్, పిల్లి ఆంజనేయులు, బుచ్చిరెడ్డి, లక్ష్మణ్ చంద్రశేఖర్, శ్రీనివాస్, యువరాజ్, మహిళా నాయకురాలు కౌసల్య, చంద్రకళ, అనిత రెడ్డి, మాధవి రెడ్డి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.


IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE,CITY CIVIL COURT AT HYDERABAD

O.S.NO. 1549 OF 2026

BETWEEN :
Paspunuri Sai Laxmi ...Plaintiff

AND

1. The Tahsildar, Ameerpet Mandal, Hyderabad District.
2. All Concerned ....DEFENDANTS

To
ALL CONCERNED

Please take notice that, the above named plaintiff has filed a suit for declaration, to declare as legal heirs of Late Paspunuri Ananth Rao against the defendants. This above suit is posted on 11.08.2026 for your appearance. You are therefore informed to be present before the above mentioned court on 11.08.2026 at 10.30 a.m. either in person or through an advocate. Failing which the matter will be decided against you as per law

//BY ORDER OF THE HONOURABLE COURT//

Sd/-
GANESH BANDI
Highcourt Advocate
Central Court Apartment, Flat No.204, B Block, Raj Bhavan Road, Somajiguda, Hyderabad-82 Mobile No: 9603155144, 7013976178,8331990099
Email: Ganeshb.advocate@gmail.com
Counsel for the Plaintiffs


## పేట మండలంలో కాంగ్రెస్ ను పటిష్టం చేస్తా

### నూతన మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి



**నారాయణపేట జూన్14 (ఉదయం ప్రతినిధి):** నారాయణపేట మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేస్తానని నూతన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోట్ల రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు.తనపై నమ్మకం ఉంచి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గా నియమించిన పార్టీ పెద్దల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీని అందరి సహకారంతో బలోపేతం చేస్తానని అన్నారు.తనను అధ్యక్షుడిగా నియమించేందుకు సహకరించిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, సీనియర్ నాయకులు కే.శివకుమార్ రెడ్డి,డి సి సి అధ్యక్షుడు కే.ప్రశాంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీకి కట్టుబడి పార్టీని పటిష్టం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానని అన్నారు.తనను నియమించిన పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.






## మెడికో పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం



**హైదరాబాద్, జూన్ 14 (ఉదయం) :** బండ్లగూడలో మెడికో పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సత్యనారాయణ చారి గారి ఆధ్వర్యంలో జరిగింది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్య విద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, ఆహార సౌకర్యాలు కొరవడ్డాయని, హాస్టళ్లలో కనీస శానిటేషన్ లేదని అనేక సమస్యల తో విద్యార్థులు సతమత అవుతున్నారని వక్తలు అభిప్రాయపడ్డారు. పలు కాలేజీలలో సిలబస్ పూర్తికాకుండానే పరీక్షలు నిర్వహిస్తున్నాయని వారు తెలిపారు. వీటిపై చర్యలు తీసుకోవాలని, అసోసియేషన్ ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలను కలవాలని అధ్యక్షులు పేర్కొన్నారు.

B కేటగిరీలో 4.5 సంవత్సరాలకు మాత్రమే ఫీజు తీసుకోవాలని ప్రభుత్వం, FRC స్పష్టం చేసినప్పటికీ కొన్ని కాలేజీలు 5 సంవత్సరాల ఫీజు తప్పనిసరిగా కట్టాలని మొండిగా వేధిస్తున్నాయని అధ్యక్షులు సత్యనారాయణ చారి ఆరోపించారు. "ప్రభుత్వ జీవోలను లెక్కచేయని కరీంనగర్ లోని చల్మెడ కాలేజీపై ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకోవాలి. అట్టి కాలేజీలను హైకోర్టు గాని, సుప్రీంకోర్టు గాని వెళ్లి అయినా మెడలు వంచి 4.5 సంవత్సరాలకే ఫీజులు తీసుకునేలా ఒప్పిస్తామని అయన అన్నారు . ఎలా ఒప్పుకొని యెడల NMC కి ఫిర్యాదు చేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. చల్మెడ కాలేజీ మొండి వైఖరికి నిరసనగా అతి త్వరలో పేరెంట్స్ అందరూ కలిసి కరీంనగర్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేయాలని అసోసియేషన్ నిర్ణయించింది.

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న NEET ఎగ్జామ్‌లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, ఎగ్జామ్ టైంలో విద్యార్థులకు సమయం వృధా కాకుండా సంతకాలు, వేలిముద్రలు సైతం ఎగ్జామ్ టైంకు ముందుగానే తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రమేష్ పొడిశెట్టి, సంయుక్త కార్యదర్శి వెంకట్రావు, ఉపాధ్యక్షురాలు సుజాత, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతినగర్ పార్క్ ల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

### ఆకుల సతీష్



**బాచుపల్లి, జూన్ 14, (ఉదయం ప్రతినిధి** నిజాంపేట్ సర్కిల్ లోని ప్రగతి స్కూల్ పక్కనే స్వామి వివేకానంద పార్క్ లో ఆక్రమణలు తొలగించి, స్విమ్మింగ్ పూల్ మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలని, మూడెకరాల పార్క్ అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేసి ప్రజా వినియోగంలోకి తేవాలని సతీష్ బృందం స్వచ్ఛభారత్ చేస్తూ నిరసన తెలిపారు. ప్రగతి నగర్ సర్వే నంబర్లు 178, 179లో దాదాపు మూడు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న స్వామి వివేకానంద పార్క్‌ను తక్షణమే అభివృద్ధి చేసి ప్రజా వినియోగంలోకి తీసుకురావాలని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.

పార్కుకు కాంపౌండ్ వాల్ నిర్మించి ఎన్నో సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. పార్కులో ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని, గ్రామపంచాయతీ నిధులతో నిర్మించిన స్విమ్మింగ్ పూల్ పనులు 90 శాతం పూర్తయినా మిగిలిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పలుమార్లు అధికారులను కోరినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పార్కులో గతంలో రూ.6 లక్షల వ్యయంతో నిర్మించిన వాకింగ్ ట్రాక్‌ను శ్రమదానంతో శుభ్రం చేసినట్లు తెలిపారు. మూడు ఎకరాల ఈ పార్కులో సహజసిద్ధమైన కొండలు, పెద్ద పెద్ద వృక్షాలు ఉండటం వల్ల ఇది ప్రగతి నగర్ ప్రజలకు అత్యంత విలువైన పర్యావరణ సంపదగా నిలుస్తుందని పేర్కొన్నారు. పార్కు అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి, స్విమ్మింగ్ పూల్‌ను పూర్తి చేసి ప్రజా వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకోకపోతే స్థానిక ప్రజలతో కలిసి భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చందు, పి.వి. శ్రీనివాస్, ఎల్ల స్వామి, మురళీకృష్ణ, కృష్ణ , కిషోర్, వెంకటరావు, రాజిరెడ్డి, రమణ, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

### – 120 మందికి ఉచిత ల్యాబ్ పరీక్షలు – ప్రజల నుంచి విశేష స్పందన



**నాగర్ కర్నూల్ జూన్ 14 (ఉదయం ప్రతినిధి) :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయాలనే సంకల్పంతో సంతబజార్‌లోని వివేక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పట్టణం బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం 6 గంటల నుంచే ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వైద్య సేవలు పొందారు. వృద్ధులు, మహిళలు, మధుమేహం, రక్తపోటుతో బాధపడేవారు ఈ అవకాశాన్ని ఎక్కువగా సద్వినియోగం చేసుకున్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు రోగులను పరీక్షించి ఆరోగ్య పరిస్థితి విశ్లేషించి తగిన సూచనలు, జీవనశైలి మార్పులపై అవగాహన కల్పించారు. శిబిరంలో 120 మందికి ఉచిత ల్యాబ్ పరీక్షలతో పాటు రక్తపోటు, మధుమేహం, సాధారణ ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఆరోగ్య సమస్యలు గుర్తించిన వారికి తదుపరి చికిత్స, మందుల వినియోగం, ఆహార నియమాలపై ప్రత్యేక సూచనలు అందించారు. ఇతర ప్రత్యేక ల్యాబ్ పరీక్షలపై 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం ప్రకటించింది. శిబిరానికి లభించిన ఆదరణను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాలు, కాలనీలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని నిర్వాహకులు సందడి రవీందర్ రెడ్డి తెలిపారు. ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని పాల్గొన్న ప్రజలు అభిప్రాయపడ్డారు. శిబిరం విజయవంతానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు, వైద్యులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తలు మరియు హాజరైన ప్రజలందరికీ వివేక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.



“కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి ‘సహాయకారి’గా వ్యవహరించడాన్ని రాహుల్ గాంధీ మానుకోవాలి. పినరయి విజయన్‌తో తనకు రాజకీయ విభేదాలున్నాయని, అందుకే తాను ఆయనను “కౌగిలించుకోలేనని” (మద్దతు తెలపలేనని) రాహుల్ చెప్పటం హాస్యాస్పదం. ఇటీవల జరిగిన కేరళం అసెంబ్లీ ఎన్నికల సమయంలో సపీఐ(ఎం), బీజేపీ మధ్య రహస్య ఒప్పందం ఉందంటూ రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేశారు. ఇది సరికాదు...”

- ఎంఏ బేబీ, సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి

## వేమన పద్యం

**అల్పుడెపుడు పల్కు నాడంబరము గాను**
**సజ్జనుండు బల్కు చల్లగాను**
**కంచు మ్రోగినట్లు కనకంబు మ్రోగునా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**



## సంపాదకీయం

# మణిపూర్ సంక్షోభం

జాత్యాహంకార ఘర్షణలతో మూడేండ్ల నుంచి మండుతున్న మణిపూర్‌లో మంటలు చల్లారడం లేదు. ఇటీవల ఒక్కసారిగా మళ్లీ అశాంతి చెలరేగింది. ఇటీవల గుర్తుతెలియని దుండగుల దాడుల్లో ముగ్గురు కుకీలు ప్రాణాలు కోల్పోయారు. ఇది ముమ్మాటికీ మైతీలు చేసిన హత్యలేనని కుకీలు ఆరోపించారు. రెండు తెగల మధ్య ప్రారంభమైన వైరం దేశ రాజకీయాలనే ప్రభావితం చేసింది. ఇక్కడ మరో ఆందోళనకరమైన అంశం, ఇద్దరు మహిళ కుకీలను వివస్త్రలు చేసి నడిపించిన ఘటన. ఇది సభ్య సమాజాన్నే తలదించుకునేలా చేసింది. అప్పట్లో దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు కూడా వ్యక్తమయ్యాయి. అయినప్పటికీ కేంద్ర, రాష్ట్ర పాలకులు గుణపాఠం నేర్చుకున్నట్లు కనిపించడం లేదు. ఎందుకంటే, నేటికీ అలాంటి అమానవీయ ఘటనలు చోటుచేసుకోవడం రాష్ట్రంలో చట్టపరమైన రక్షణ వ్యవస్థ ఎంతగా దెబ్బతిందో తెలియజేస్తోంది. ఇది బీజేపీ పాలనా వైఫల్యానికి నిదర్శనం. మణిపూర్ సంక్షోభాన్ని కేవలం తాజా ఘటనలతో అర్థం చేసుకోలేము. దాని వెనుక దశాబ్దాల చరిత్ర ఉంది.లోయ ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఉండే మైతీలు, కొండ ప్రాంతాల్లో నివసించే కుకీజో నాగ తెగల మధ్య భూ హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, అటవీ వనరులు, పరిపాలనా అధికారాల విషయంలో చాలాకాలంగా విభేదాలు ఉన్నాయి. అయితే 2023లో మైతీలకు షెడ్యూల్ ట్రైబ్ హోదా కల్పించాలని వచ్చిన డిమాండ్ నేపథ్యంలో మొదలైన వివాదం క్రమంగా జాతి ఘర్షణగా మారి రక్తపాతానికి దారితీసింది. సున్నితంగా పరిష్కరించాల్సిన సమస్యను ప్రభుత్వం భద్రతా సమస్యగా చూపింది. కానీ, దీనివెనుక కేంద్ర సర్కార్ కుట్ర దాగుంది. కుకీలున్న కొండ ప్రాంతాల్లో నిలువైన ఖనిజ నిక్షేపాలను బడా పెట్టుబడిదారులైన అదానీ, అంబానీలను కట్టబెట్టే ప్రయత్నంలో రెండు తెగల మధ్య చిచ్చు రాజేసింది. కుకీలను అక్కడి నుంచి తరిమేయాలని పథకం వేసింది. ఫలితంగా ఇప్పుడు రాష్ట్రమే రెండు భాగాలు చీలిపోయి, రావణకాష్టంలా మండుతోంది.

ఈ ఘర్షణలో ఇప్పటివరకు రెండు వందల యాభైకి పైగా ప్రాణాలు కోల్పోయారు. పదివేల ఇళ్లు తగులబడ్డాయి. దాదాపు అరవై వేల మంది నిరాశ్రయులయ్యారు. సాధారణ ప్రజల జీవితాలు అస్తవ్యస్తమయ్యాయి. అనేక కుటుంబాలు ఇప్పటికీ సహాయక శిబిరాల్లోనే జీవిస్తున్నాయి. అక్కడ హింస చెలరేగిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విశ్వాసాన్ని కోల్పోయింది. ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ మెయితీ వర్గానికి అనుకూల వైఖరి తీసుకోవడం సమస్యను జటిలం చేసింది. కుకీల విశ్వాసాన్ని కోల్పోవడంతో ఆయన పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. అనంతరం కొద్దికాలం రాష్ట్రపతి పాలన కొనసాగింది. ముఖ్యమంత్రిని మార్చడం, రాష్ట్రపతి పాలన విధించడం వల్ల సమస్య పరిష్కారం కాలేదు. నేటికీ హత్యలు, దాడులు, నిరసనలు కొనసాగుతుండటం సంక్షోభం పరిపాలనా స్థాయిని దాటి, రాజకీయ, సామాజిక స్థాయికి చేరుకుంది.

ఇదంతా చూసినప్పుడు బీజేపీ తరచూ ప్రచారం చేసే “డబుల్ ఇంజన్” సర్కార్ మణిపూర్‌లో పూర్తిగా బోల్తా పడింది.కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఒకే పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి, శాంతి, సమన్వయం మెరుగ్గా ఉంటా యని చెప్పిన బీజేపీ, మణిపూర్ ప్రజలకు కనీస భద్రతను కూడా కల్పించలేక పోయింది. రాష్ట్రం నెలల తరబడి అగ్నిగుండంలా మారినా ప్రధాని ఆ సమయంలో విదేశాల్లో పర్యటించడం, ప్రత్యక్ష జోక్యం లేకపోవడం పట్ల ప్రతిపక్షాల నుంచి తీవ్రమైన నిరసన గళం వినిపించింది. పార్లమెంట్‌లో చర్చకు పట్టుబట్టింది. అయినప్పటికీ బాధిత ప్రాంతాలను సందర్శించడంలో కేంద్ర నాయకత్వం పూర్తిగా విఫలమైందని నేటికీ రాజకీయ విశ్లేషకుల విమర్శ. ఈ సంక్షోభంలో అత్యంత ఆందోళనకరమైన అంశం జాతి, మత, ప్రాంతీయ గుర్తింపులను రాజకీయంగా వినియోగించే ధోరణి. ప్రజల మధ్య ఉన్న భిన్నత్వాన్ని గౌరవించి ఐక్యతను పెంపొందించాల్సిన పాలకులు దాన్ని విస్మరించడం. మణిపూర్‌లో క్రైస్తవాన్ని ఆధారంగా చేసుకుని బతుకుతున్న ఆదివాసీ కుకీలపై అన్యమత ప్రచారంతో రెచ్చగొట్టడం పాలకుల విభజన రాజకీయాన్ని బహిర్గతం చేసింది.ఒక వర్గం భయాలను మరో వర్గంపైకి మళ్లించడం, సామాజిక విభేదాలను రాజకీయ లాభాల కోసం ఉపయోగించుకోవడం తాత్కాలికంగా ఓట్లు తెచ్చిపెట్టవచ్చు. కానీ చివరకు సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తుంది.

## రచనలు పంపండి



వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# పవన శక్తి రంగంలో భారత్ ఘనత



ప్రపంచ పవన శక్తి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏట 15 జూన్ రోజున “ప్రపంచ పవన దినం” లేదా “వరల్డ్/గ్లోబల్ విండ్ డే” నిర్వహిస్తూ యువత, పౌర సమాజానికి పర్యావరణ హితమైన పవన శక్తి ప్రాధాన్యాలను, దాని ప్రయోజనాలను వివరించుట జరుగుతుంది. సంప్రదాయేతర తరగని పునరుత్పత్తి చేయగల శక్తి వనరుల్లో సౌరశక్తి తర్వాత 2వ ప్రధానమైన వనరుగా పవన శక్తికి గుర్తింపు ఉన్నది. ప్రపంచ పవన దినోత్సవం2026 ఇతివృత్తంగా “పవన శక్తి : ఆశయం నుంచి వేగవంతమైన ప్రగతి ఆచరణ వైపు” అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడానికి కృషి చేయడం జరుగుతోంది. శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గిస్తూ, పర్యావరణహిత శక్తిని ఉత్పత్తి చేయడానికి దేశవ్యాప్తంగా సహజంగా వీస్తున్న పవనాల్లో దాగిన అపార శక్తిని విద్యుచ్ఛక్తిగా మార్చడానికి టర్బైన్‌లను వినియోగిస్తారు. ఈ టర్బైన్లు గవీస్తున్న గాలిలో దాగిన గతిశక్తిని యాంత్రిక శక్తిగా మార్చడం, తర్వాత విద్యుచ్ఛక్తిగా మార్చడం జరుగుతోంది. ఆన్‌షోర్, ఆఫ్‌షోర్ పవన శక్తులను ఒడిసిపట్టి, ఆరోగ్యకర పనరుత్పత్తి శక్తిని ఉత్పత్తినచేయడం నేటి కనీస అవసరంగా మారుతోంది. పవనశక్తిలో ప్రథమ స్థానం తమిళనాడు: ప్రపంచ దేశాల్లో చైనా, యూఎస్, జర్మనీ, భారత్ లాంటి దేశాలు పవన శక్తి వినియోగంలో ముందున్నాయి. యూరోప్‌లో వినియోగిస్తున్న మొత్తం శక్తిలో 20 శాతం పవన శక్తి ఉండడం హర్షదాయకం. తీరప్రాంతాలు, గాలి వీచే మైదాన ప్రాంతాలు అధికంగా ఉన్న భారత్ నాలుగవ అతి పెద్ద పవన శక్తి ఉత్పత్తి చేస్తున్న భారతంలో గుజరాత్, తమిళ నాడు, కర్నాటక, రాజస్థాన్ రాష్ట్రాలు పవన శక్తి పరిశ్రమలో ముందు ఉన్నాయి. తెలంగాణలో దాదాపు 130 మెగావాట్లకు పైగా పవనశక్తి ఉత్పత్తి కావడం, రానున్న రోజుల్లో మరింత పెంచే ప్రయత్నాలు చేయడం జరుగుతోంది. దేశ పవన శక్తిలో 40 శాతం వరకు తమిళ నాడు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నది. 2025 తొలి త్రైమాసికంలో 50,000 మెగావాట్ల పవనశక్తి ఉత్పత్తికి నిర్మాణాలు జరిగాయి. కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడానికి ప్రత్యామ్నాయంగా పునరుత్పత్తి పవన శక్తిని ఒడిసిపట్టడం మన తక్షణ కర్తవ్యం అని భావించాలి. ప్రపంచ పవన దినం లక్ష్యాలు:

ప్రపంచ పవన దినోత్సవ వేదికగా పవన శక్తి పట్ల అవగాహన, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక ప్రగతికి దోహదపడడం, పవనాల నుంచి చవకైన విద్యుచ్ఛక్తిని తయారు చేయడం, పవన శక్తి వినియోగం పట్ల ప్రభుత్వ పాలసీలు రచించడం/అమలు చేయడం జరుగుతుంది. నేడు ప్రపంచవ్యాప్తంగా పవనశక్తి రంగంలో 3.7 లక్షల ఉద్యోగులు పని చేస్తుండగా, 2030 నాటికి వీరి సంఖ్య 6 లక్షలకు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. పవనశక్తి ఉత్పత్తిని క్రమంగా పెంచడానికి పలు దేశాలు కార్యాచరణను సిద్ధం చేయడం, అధిక ప్రాధాన్యం ఇవ్వడం కొనసాగుతున్నది. గృహాల్లో వెలుగులు నింపడం, పరిశ్రమల్లో యంత్రాలు కదలడానికి పవనశక్తిని వినియోగిస్తున్నాం. గుట్టలు, కొండలు, పర్వతాలు, సముద్రాలు, తీరప్రాంతాల్లో పవనశక్తిని ఒడిసిపట్టవచ్చని గమనించాలి.

పవనశక్తి ప్రాధాన్యాన్ని గుర్తించి, ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తూ, సుస్థిరాభివృద్ధికి ఊతం ఇవ్వాలి. నేడు ప్రపంచాన్ని కుదిపేస్తున్న వాతావరణ ప్రతికూల మార్పులను కట్టడి చేయడానికి తరగని శక్తి వనరులను ఆశ్రయించాల్సిందే. పవనశక్తి ఉత్పత్తికి అనుకూలంగా ఉన్న భారతం రానున్న రోజుల్లో పవనశక్తి ఉత్పత్తిని పెంచుతూ ప్రపంచ పవనశక్తి దేశంగా పేరు తెచ్చుకోవాలి, పర్యావరణాన్ని పరిరక్షిణచుకోవాలి. భవిష్యత్తు శక్తి భద్రతలో పవనశక్తి పాత్ర విశిష్టమైనదని తెలుసుకోవాలి. మెయింటెనెన్స్ ఖర్చులు అతి తక్కువగా ఉన్న పవనశక్తి రంగం రానున్న రేజుల్లో మన దేశంలో మరింత పుంజుకోవాలని కోరుకుందాం.



మధుసూదన్ రెడ్డి
9949700037

# వృద్ధుల పట్ల అధికమవుతున్న అనాదరణ

బాల్య, కౌమార్య, యవ్వన, వృద్ధాప్యాలు జీవితంలో ఏ ప్రాణికయినా తప్పని సరిగా సంభవించే జీవన రేఖలు. ‘ఎండుటాకును చూసి పచ్చటాకు నవ్వింది’ అని తెలుగులో ఒక సామెత. పండిపోయి చెట్టు నుంచి రాలే ఎండు టాకును చూసి చెట్టు రెమ్మలకు వేలాడే పచ్చటాకు నవ్విందట. అది గమనించిన ఎండుటాకు పచ్చటాకును చూసి, రేపు నీకు కూడా నా గతే కదే.. అని పకపక మంటూ రాలి పోయిందట. మనిషి జీవిత చక్రంలో వచ్చే మార్పులు బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం. అయితే మనిషిగా పుట్టిన ప్రతివ్యక్తీ తుదిశ్వాస ఉన్నంత వరకు, ప్రతి దశలోనూ ఎంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటాడు.



వృద్ధాప్యము లేదా ముసలి తనము మానవ జన్మలో చివరి దశ. దీనిని నిర్వచించడానికి వయోపరిమితి లేనప్పటికి, మనిషి శరీరము రోగనిరోధక శక్తిని క్రమక్రమంగా కోల్పోయి చివరకు మరణించే స్థితికి చేరే దశను వృద్ధాప్యంగా చెప్పవచ్చు. నేడు పిల్లలుగా, యువజనులుగా, నడి వయస్కులుగా పాత్రలు పోషిస్తున్న అందరూ జీవితం కొనసాగితే వృద్ధుల బృందంలోకి అడుగు పెట్టే పరిస్థితి రాక తప్పదు. యవ్వన దశలో వారు సమాజానికి అవసరమైన సమస్త ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొని రేపటి తరాల ఉజ్వల భవిష్యత్తుకు తమ వంతు కృషి చేసి ఉంటారు. పనులు మాని, లక్ష్యాలు పూర్తి చేసుకుని ఉత్పత్తికి దూరమై విశ్రాంతి తీసుకుంటూ జీవన చరమ దశను ముగిద్దామని దీర్ఘ సెలవులో ఉంటున్న జాతి నిర్మాతలే వృద్ధులు. తన కుమారులకు, కుమార్తెలకు, మనుమళ్ళకు, ముని మనుమలకు సలహాలు ఇచ్చే వయస్సు కూడా ఇదే.ఐక్య రాజ్య సమితి అంచనా ప్రకారం ప్రపంచంలో ప్రతి 10 మందిలో ఒకరు ఇప్పుడు 60 ఏళ్ల వయసును కలిగి ఉన్నారు. 2050 నాటికి ప్రపంచం లోని ప్రతి అయిదు మందిలో ఒకరు 60 ఏళ్లు ఆ పైబడి వయసు కలిగి ఉంటారట. 2150వ సంవత్సరానికి ప్రపంచంలో ప్రతి ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు ముదుసలిగా ఉంటారట. సీనియర్ సిటిజన్లుగా పేరు పడిన ఈ వయోవృద్ధుల అవసరాలు తీర్చే కృషిలో వ్యక్తులూ, సమాజమూ పునరంకితం అయేందుకు గాను ప్రపంచం వ్యాప్తంగా కృషి జరుగుతున్నది. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కూడా వృద్ధుల సంక్షేమానికి కొన్ని జాతీయ ప్రణాళికను, కొన్ని మార్గదర్శకాలను ప్రకటించింది. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గత 2007లో వృద్ధుల కోసం పోషణ, సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే, ఈ చట్టాలు అమలుకు పూర్తిగా అమలుకు నోచుకోవడం లేదన్నది తెలిసిన సత్యమే. వృద్ధుల సమస్యల పరిష్కారానికి సమాజంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి. వేధింపులు, ఆరోగ్య సమస్యల నుంచి వృద్ధులను దూరంగా ఉంచేలా కుటుంబ సభ్యులంతా చొరవ చూపాలి. జీవితంలో వృద్ధాప్యం అనేది చివరి దశ కావడంతో వారిలో శారీరక మార్పులను ఆపడం ఎవరితరం కాదు. వృద్ధాప్యం అన్నది శరీరానికే కానీ మనసుకు కాదని ప్రతి వారూ తెలుసు కోవాలి. ప్రస్తుతం అరవయ్యేళ్ల వయసు దాటిన వారు దేశంలో 15 కోట్ల మేరకు ఉంటారని అంచనా. వీరిలో సుమారు కోటిన్నర మందికి పైగా ఒంటరి జీవితం సాగిస్తున్నారు. ఆధునిక వైద్య సదుపాయాలు, ఔషధాలు అందుబాటులోకి రావడంతో ఆయుర్ధాయం పెరుగుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య అదే స్థాయిలో అధిక మవుతోంది. ప్రపంచంలో ఎక్కువ మంది వృద్ధులు ఉన్న దేశంగా చైనా మొదటి స్థానంలో ఉంది. ఇక్కడ 60 ఏళ్లకు పైబడినవారు 16.7 కోట్ల మంది, 80 ఏళ్లకు పైబడిన వారు పది లక్షల మంది ఉన్నారు. 80 ఏళ్లకు పైబడిన వారి ‘సూపర్ సీనియర్ సిటిజన్స్’ అంటారు. జపాన్‌లో నూటికి 30 శాతం మంది 60 ఏళ్లు పైబడిన వారు ఉన్నారు. 2050 నాటికి 64 దేశాలు 30 శాతం వృద్ధులతో నిండి పోతాయట! అంటే వృద్ధుల జనాభా 120 కోట్లకు చేరుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 80 శాతం వృద్ధులుంటారని ఐక్యరాజ్య సమితి చెబుతోంది. 2050 నాటికి మన దేశంలో వృద్ధుల జనాభా 30 కోట్లపైనే ఉండే అవకాశముంది. మన దేశంలో ప్రతి ఐదుగురు వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేధింపులకు గురి అవుతున్నారు. ‘హెల్పేజ్ ఇండియా’ అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధుల సంరక్షణ వారి పిల్లల కనీస బాధ్యత. వయసుడిగిన దశలో తమ వారసుల నుంచి వారు కోరుకునేది ప్రేమ పూర్వక పలకరింపు, ఆదరణ, అభిమానాలే తప్ప ఆడంబరాలు, విలాసాలు కాదు. వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలే కాదు, ఆర్థిక, సామాజిక సమస్యలు వారిని చుట్టు ముడుతాయి. ఇలాంటి సమయంలో వారికి అండగా నిలవాల్సి ఉండాలి. 60 ఏళ్లు పైబడిన అనుభవజ్ఞుల శక్తిని, అనుభవ సారాన్ని ఉపయోగం చేసుకుంటే తప్పకుండా ఏ దేశమైనా పురోగమిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు.పేద, మధ్యతరగతి కుటుంబాల వారే కాదు, సంపన్న కుటుంబాల లోనూ వృద్ధులైన తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేర్పించి తమ పని పూర్తయిందనుకుంటున్నారు. రేపు తమదీ ఇదే బతుకు అయ్యే అవకాశం ఉన్నదని వారు మరచి పోతున్నారు. సంతానం ఉన్న వారు, లేనివారు అనే తేడా లేకుండా పిల్లలు కళ్లముందున్నప్పటికీ కొందరు వృద్ధులు అనాథలుగా మారుతున్నారు. ఆవేదనతో మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. సంపాదన అనే వ్యామోహంలో పడి కొందరు యువకులు తల్లిదండ్రుల ప్రేమను పోగొట్టు కుంటున్నారు. మరికొంత మంది బంధాలను దూరం చేసు కుంటున్నారు.



రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ జర్నలిస్ట్

# తప్పెవరిది? ఒప్పెవరిది?



ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం తప్పులు చేస్తే ప్రశ్నించడం జర్నలిస్టుల బాధ్యత. కానీ ప్రశ్నించిన వారినే నేరస్తులుగా చిత్రీకరించడం, ఏండ్ల తరబడి జైళ్లలో ఉంచడం, కోర్టుల చుట్టూ తిప్పడం నేటి పాలనావ్యవస్థ దుర్మార్గ స్వరూపం. పెట్టిన కేసులు, చేసిన ఆరోపణలు నిరూపించకపోతే? మరి ఆ నేరం ఎవరిది? విదేశీ నిధుల ద్వారా చైనా అనుకూల ప్రచారం చేశారంటూ న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థపై ఈ.డి.నమోదు చేసిన కేసును బుధవారం ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ''ఈ కేసును కొనసాగించడమంటే చట్టాలను దుర్వినియోగం చేయడమేనంటూ'' వ్యాఖ్యానించింది. పైగా కేసు విచారణలో ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు చట్టపరమైన విధానాలను పాటించలేదని, అరెస్టు ప్రక్రియలోనే తీవ్ర లోపాలున్నాయని గుర్తించింది. చట్టం నిర్దేశించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తూ చర్యలు తీసుకున్నం దున అరెస్టు చెల్లదని తేల్చిచెప్పింది. ఈ తీర్పు కేవలం ఒక వ్యక్తికి జరిగిన న్యాయంగా చూడటంకంటే, పతన మవుతున్న ప్రజాస్వామ్య విలువలకు లభించిన ఊరటగా చూడాలి. అంతేకాదు, నేరం నిరూపించలేని కేంద్రానికి ఇదో చెంపపెట్టుగానే భావించాలి. ఇంతకు ప్రబీర్ పురకాయస్థ చేసిన నేరమేంటి? న్యూస్‌క్లిక్ అనే వెబ్ పోర్టల్ ద్వారా ప్రజాజర్నలిజంతో అనేక సమస్యల్ని వెలుగులోకి తెచ్చాడు. 202021లో వ్యవసాయ నల్లచట్టాలను తీసుకొచ్చిన కేంద్రంపై ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు చేపట్టిన మహోద్యమానికి మద్దతుగా అనేక కథనాలు రాశాడు. ప్రభుత్వ విధానాల్ని, కార్పొరేట్ శక్తుల పన్నాగాల్ని సమాజం ముందుంచాడు. నిరుద్యోగం, ప్రజారోగ్యం, విద్యా రంగం, ఆర్థిక అసమానతల వంటి లోపాల్ని ఎండగట్టాడు. ప్రధాన మీడియాను మోడి యాగా మార్చుకున్న కేంద్రం ఈ కథనాల్ని జీర్ణించుకోలేకపోయింది. వారి కనుసన్నల్లోని ఈడిని పురమాయించింది. 2023లో అమెరికా పత్రిక ప్రచు రించిన ఆధారాలు లేని ఒక కథనాన్ని నెపంగా తీసుకుని చైనా నిధులతో వెబ్‌సైట్ నిర్వహిస్తున్నారని న్యూస్‌క్లిక్ కార్యాలయంపై దాడులు చేసింది, అనేక పైళ్లను స్వాధీనం చేసుకుంది. ప్రబీర్‌తో పాటు, మరో ఉద్యోగి అమిత్ చక్రవర్తిపై ఉపా కేసు ప్రయోగించింది. ఈ కేసు 2024లోనే చట్ట విరుద్ధ మని సుప్రీంకోర్టు ప్రకటించింది. ఇప్పుడు ఢిల్లీ హైకోర్టు ఆ కేసునే కొట్టిపారేసింది. అయితే, ఇక్కడ ఒక ప్రధానమైన ప్రశ్న? చివరకు కేసు నిలబడకపోతే, ఆ వ్యక్తి గడిపిన జైలు జీవితం, కోల్పోయిన స్వేచ్ఛ, మానసిక వేదనకు బాధ్యత ఎవరిది? విచారణ పేరుతో సాగిన వేధింపుల పర్వం స్వతహాగా ఒక శిక్ష కిందకే వస్తుంది. న్యాయస్థానం చివరకు విముక్తి ఇచ్చినా, కోల్పోయిన కాలాన్ని తిరిగి ఇవ్వలేదు కదా. ప్రబీర్ పుర్కాయస్థ విషయమే చూడండి. 2023 అక్టోబర్‌లో ఆయన్ను ఈడి అరెస్టు చేసింది. మూడేండ్ల పాటు విచారణ, ఏడు నెలలు జైల్లో నిర్భంధించింది. కేసు రుజువుకాక ముందే వ్యక్తిని సామాజికంగా, మానసికంగా, ఆర్థికంగా దెబ్బతీసింది. ప్రబీర్ పుర్కాయస్థ ఈ సమస్య ఒక్కరిదే కాదు, దేశవ్యాప్తంగా వందలాది మంది సామాజిక కార్యకర్తలు, మేధావులు, జర్నలిస్టులు, విద్యార్థి నాయకులు ఏండ్లుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. ప్రొఫెసర్ జి.ఎన్. సాయి బాబా కేసు అందుకు విషాదకర ఉదాహరణ. మావోయిస్టులకు సహకరిస్తు న్నాడనే నెపంతో ఉపా చట్టం కింద కేసు నమోదు చేసిన మహారాష్ట్ర పోలీసులు దాన్ని నిరూపించలేక పోయారు. తొంభై శాతం శారీరక వైకల్యంతో వీల్‌చైర్‌కే పరిమితమైన వ్యక్తి దాదాపు తొమ్మిదేండ్ల పాటు జైలుగోడల మధ్యే గడిపాడు. బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ నిర్దోషిగా ప్రకటించినప్పటికీ విడుదలైన కొద్దిరోజులకే ఆయన చనిపోయాడు. కవి వరవరరావుదీ అదే పరిస్థితి. వృద్ధాప్యంతో బాధపడుతూ భీమా కోరేగావ్ కేసులో జైలు జీవితం గడిపాడు. చివరకు బెయిల్ మంజూరైనా ముంబాయి వదిలి వెళ్లకూడదని కోర్టు ఆంక్షలు విధించింది. ఢిల్లీ అల్లర్ల కేసులో ఉమర్ ఖలీద్ ఏండ్లకొద్దీ జైల్లోనే ఉండాల్సిన పరిస్థితి. సిద్ధిఖీ కప్పన్, మహ్మద్ జుబైర్ వంటి జర్నలిస్టులు, ఇంకా ఎందరో మానవ హక్కుల, సామాజిక కార్యకర్తలు నేటికీ కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

మీడియా సంస్థలు అధికారానికి ప్రశంసలు మాత్రమే చేయాలని, అసౌకర్యకర ప్రశ్నలు అడగకూడదని ఆశిస్తే అది ప్రజా స్వామ్యం అనిపించుకోదు.

ఈ పరిణామాలన్నింటిలో కనిపించే నమూనా ఒక్కటే. ముందుగా తీవ్రమైన ఆరోపణలు, తర్వాత కఠిన చట్టాల ప్రయోగం, ఆపై దీర్ఘకాల నిర్బంధం. కానీ విచారణ ముగిసేసరికి ఆరోపణలు నిలబడక పోవడం లేదా న్యాయస్థానాలు తీవ్ర వ్యాఖ్యలు చేయడం. ఇది ప్రజాస్వామ్యానికి ముంచుకొస్తున్న ప్రమాదకర ధోరణి. దీన్ని నిలదీయాలి.

# చరిత్రకు శాస్త్రీయ రూపమిచ్చిన నీలకంఠ శాస్త్రి

కె.ఎ. నీలకంఠ శాస్త్రి, పూర్తి పేరు కేత్తూరు అక్కన్న నీలకంఠ శాస్త్రి. భారతీయ చరిత్ర పరిశోధనలో అత్యంత గౌరవనీయమైన పేరు. 1892 మే 12న తమిళనాడులోని కులీత్తలై పట్టణంలో జన్మించిన ఆయన, సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో బాల్యానికే సంస్కృతం, తమిళం, ఇంగ్లీషు వంటి భాషలపై అవగాహనను అలవర్చుకున్నారు. మద్రాసు క్రిస్టియన్ కాలేజీలో విద్యాభ్యాసం చేసి, చరిత్ర విజ్ఞానంలో అసాధారణ ప్రతిభను ప్రదర్శించారు.నీలకంఠ శాస్త్రి జీవితం మొత్తం చరిత్రకు అంకితమైనది. 1913లో మద్రాసు హిందూ కాలేజీలో ఉపన్యాసకుడిగా తన బోధనా ప్రయాణం ప్రారంభించి, బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, అన్నామలై విశ్వవిద్యాలయం, తిరుచ్చి హిందూ కళాశాల, మైసూరు విశ్వవిద్యాలయం వంటి విశిష్ట విద్యాసంస్థల్లో చరిత్ర బోధనకు సమర్పితుడిగా పనిచేశారు. ఆయన విద్యార్థులకు చరిత్ర పట్ల గాఢమైన ఆసక్తిని, శాస్త్రీయ దృక్పథాన్ని నూరిపోశారు. ఆయన బోధన శైలిలోతైన విజ్ఞానాన్ని సరళంగా వ్యక్తీకరించే విశిష్టతను కలిగినది.

నీలకంఠ శాస్త్రి రచనల ప్రధాన లక్ష్యం భారత చరిత్రను పాశ్చాత్యుల ఆధిపత్య భావనల నుండి విముక్తం చేసి, స్వదేశీ సాంస్కృతిక, ధార్మిక, రాజకీయ సందర్భాలను ఆధారంగా చేసుకొని ఆవిష్కరించడం. ఆయన రాసిన " అనే గ్రంథం దక్షిణ భారత చరిత్రపై సమగ్ర, శాస్త్రీయ అవగాహనను అందించడంలో చారిత్రక మైలురాయిగా నిలిచింది. చోళ, చాళుక్య, పల్లవ, విజయనగర సామ్రాజ్యాల పాలన, సాంస్కృతిక ప్రభావం, విదేశీ సంబంధాలు, సామాజిక అభివృద్ధి వంటి అంశాలను ఆధారాలతో సహా విశ్లేషించిన తీరు అభినందనీయమైనది.

"The Colas", "Studies in Chola History" వంటి ఆయన ఇతర గ్రంథాలూ భారతీయ చరిత్రకారులకు మార్గదర్శిగా నిలిచాయి. చరిత్రను సంఘటనల శ్రేణిగా కాకుండా, ఆర్థిక, సాంస్కృతిక, సాహిత్య, ధార్మిక విభిన్న కోణాలనుండి సమగ్రంగా విశ్లేషించటంలో ఆయన చూపిన విశ్లేషణాత్మకత ఆయన రచనల ప్రత్యేకత.దక్షిణ భారత చరిత్రను ఖచ్చితంగా, ఆధారపూర్వకంగా పునర్నిర్మించడంలో ఆయన పురాణాలు, శిలాశాసనాలు, శాసనాలు, సాహిత్య ఆధారాలను సమర్థంగా ఉపయోగించారు. నీలకంఠ శాస్త్రి రచనలు చరిత్రకు ప్రామాణిక ఆధారాలైన శాసనాలు, శిలాశాసనాలు, సాహిత్య రచనలు, పురావస్తు ఆధారాలను పటిష్ఠంగా ఉపయోగించుకుని రూపొందించబడ్డాయి. ఆయన రచనలు విద్యావేత్తలకే కాక సామాన్య పాఠకులకు కూడా అర్థమయ్యే విధంగా రచించబడ్డాయి. ఆయన పరిశోధన దృష్టికోణం లోతుగా ఉండి, ప్రాచీన భారత రాజ్యాల పాలనా విధానాలపైనా, సామాజిక వ్యవస్థలపైనా స్పష్టమైన అవగాహన నిచ్చింది. చోళుల నౌకాదళ వ్యూహాలు, విదేశీ సంబంధాలు, కర్ణాటక ప్రాంతాలపై విజయనగరుల ప్రభావం వంటి అంశాలు ఆయన రచనలలో విశ్లేషణాత్మకంగా ప్రతిఫలించాయి. నీలకంఠ శాస్త్రి రచనల శైలీ ఎంతో పరిశీలనాత్మకమైనది. అతిశయోక్తుల నుండి దూరంగా ఉండే ఆయన రాస్తున్నప్పుడు నిష్పక్షపాతతకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారు. భాషలో సరళత, సమాచారంలో ప్రామాణికత, విశ్లేషణలో లోతు ఆయన రచనల ప్రధాన లక్షణాలు. భారత చరిత్రను ప్రపంచానికి శాస్త్రీయంగా పరిచయం చేయడంలో ఆయన పాత్ర అపారమైనది. నీలకంఠ శాస్త్రి రచనా శైలిలో స్పష్టత, విపులత, శాస్త్రీయ విశ్లేషణ ఉండటం ఆయన ప్రత్యేకత. చరిత్రను ఆయా సమాజాల మానవీయ ప్రవృత్తుల ప్రతిబింబంగా చూస్తూ, శిలాశాసనాల నుంచి సాహిత్య సమితుల వరకు విస్తృతంగా ఆధారాలను సమీకరించారు. ఈ దృష్టితోనే ఆయనను దక్షిణ భారత చరిత్ర పరిశోధనకు “పితామహుడు”గా అభివర్ణించటం సముచితమే.కొంతమంది విమర్శకులు ఆయన రచనలలో పాలకుల పట్ల గౌరవ దృక్పథం ఎక్కువగా ఉందని, సంస్కృతీ పరమైన విలువలకు అధిక ప్రాధాన్యం ఉన్నదని అభిప్రాయపడినా, ఆయన ఆధారసమృద్ధి, శాస్త్రీయపరత, చారిత్రక దృష్టి అనేక పండితుల ప్రశంసలను పొందాయి. ఆయన రచనలు నేటికీ పరిశోధకులకు, విద్యార్థులకు, చరిత్ర అభిమానులకు ఆధార గ్రంథాలుగా నిలుస్తున్నాయి .195లో భారత ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ అవార్డును ప్రదానం చేయడం, ఆయన ప్రతిభకు ప్రభుత్వ స్థాయిలో గౌరవాన్నిచ్చిన సంఘటన. ఆయన మద్రాసు విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్, వివిధ దేశీయ, అంతర్జాతీయ చరిత్ర సదస్సుల్లో ప్రాతినిధ్యం వహించడం, చరిత్ర శాఖలలో సలహాదారుగా పనిచేయడం ఆయన ప్రాభవాన్ని సూచించే ఉదాహరణలు.1975 జూన్ 15న ఆయన పరమపదించారు. అయితే ఆయన రచనలు భారత చరిత్రారచనలో శాశ్వత దీపశిఖలుగా మిగిలిపోయాయి. చరిత్రను శాస్త్రీయంగా అర్థం చేసుకోవాలంటే, నీలకంఠ శాస్త్రి రచనలు మార్గదర్శకంగా ఉపయోగపడతాయి. భారతీయ చరిత్రకు శాస్త్రీయ రూపమిచ్చిన మహానుభావుడిగా, దక్షిణ భారత చరిత్రను జాతీయ చరిత్రాంశంగా నిలబెట్టిన మేధావిగా ఆయన స్మరణీయుడిగా నిలిచిపోయారు. చరిత్ర అంటే కేవలం గడచిన యుగాల కథలు మాత్రమే కాదు - అది భవిష్యత్ నిర్మాణానికి ఉపాధి, విజ్ఞానం, మార్గదర్శనం. నీలకంఠ శాస్త్రి జీవితం, రచనలు ఈ వాక్యానికి నిదర్శనంగా నిలిచాయి. ఆయనను చరిత్రాపరంగా స్మరించుకోవడం అంటే, శాస్త్రీయతకు, పరిశోధనకు, సాంస్కృతిక చైతన్యానికి గౌరవం చెల్లించడమే.



## శివ పూజకు శ్రేష్ఠమైన రోజు..

నేడు సోమావతి అమావాస్య అమావాస్య కలిసి వచ్చే దినాన్ని సోమవతి అమావాస్య అంటారు. ఈ అమావాస్యను మౌని అమావాస్య, శని అమావాస్య అని కూడా పిలుస్తారు. రావిచెట్టులో ఎల్లప్పుడు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు కొలువుదీరి ఉంటారు. శివుడికి సోమవారం ప్రీతి, సోమవతి అమావాస్య శివ పూజకు ఉద్దిష్టమైన దినం. సోముడు అంటే చంద్రుడు అన్న అర్థం ఉంది. చంద్రుని ధరిస్తాడు కనుక శివుని సోమేశ్వరుడు అని పిలుస్తారు. ఈ రోజున రావిచెట్టుకు శక్తి కొలది పూజించాలి. అమవాస్య అంటే కారు చీకటి మరుసటి రోజునుండి శుక్లపక్షం ప్రారంభం అంటే మన ప్రయాణం పౌర్ణమి అంటే వెలుగు వైపు ప్రయాణం చేస్తుంది. అందుకే అమావాస్య రోజు దైవభక్తితో సత్కార్యాలు చేస్తూ భగవత్ ఉపాసకులు కావాలని సూచిస్తుంది.దీనికి సంబంధించి పలు కథలు ప్రచారంలో ఉన్నాయి. వాటిల్లో ప్రధానంగా దక్షయజ్ఞం కథ. తన అల్లుడైన శివుని అవమానించేందుకే దక్షుడు ఈ యజ్ఞాన్ని తలపెట్టాడు. అక్కడ తనకి చోటు లేదని శివుడు వారిస్తున్నా వినకుండా శివుని భార్య సతీదేవి ఆ యజ్ఞానికి వెళ్లింది. సతీదేవి తన కుమార్తె అన్న ఆలోచన కూడా లేకుండా దక్షుడు ఆమెని కూడా అవమానించాడు. ఆ అవమానాన్ని తట్టుకోలేని సతీదేవి తనని తాను దహించి వేసుకుంది. సతీదేవి మరణం గురించి విన్న శివుడు ఆగ్రహోదగ్రుడయ్యాడు. తన వెంట్రుకతో వీరభద్రుని సృష్టించాడు. ప్రమథగణాలతో పాటుగా ఆ వీరభద్రుడు దక్షుని మీదకు దాడి చేశాడు. అక్కడ యజ్ఞానికి వచ్చిన వారందరినీ చావచితక బాదాడు. శివగణాల చేతిలో చావుదెబ్బలు తిన్నవారిలో చంద్రుడు కూడా ఉన్నాడు. చంద్రుడు సాక్షాత్తు శివునికి తోడల్లుడు. అయినా శివుని అవమానించే కార్యక్రమంలో పాల్గొన్నందుకు తగినశాస్తిని అనుభవించాడు.



# జాతీయం-అంతర్జాతీయం



# బీహార్‌లో కానిస్టేబుల్ పరీక్ష

## పోటెత్తిన అభ్యర్థులు

**కిక్కిరిసిన రైల్వే స్టేషన్లు-బోగీలు సరిపోక ఇబ్బందులు**



**పాట్నా, జూన్ 14: (ఏ.ఎం.ఎస్):**
బీ హార్ రాష్ట్ర వ్యాప్తంగా కానిస్టేబుల్ నియమాక రాతపరీక్ష నేపథ్యంలో అభ్యర్థులు రైల్వే స్టేషన్లకు పొటెత్తారు. ఆదివారం పాట్నా రైల్వే జంక్షన్‌తో పాటు రాష్ట్రంలోని అనేక రైల్వే స్టేషన్లు పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులతో కిక్కిరిసిపోయ్యాయి. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునేందుకు సుదూర ప్రాంతాలనుంచి ఒక్క రోజు ముందుగానే రైల్వే స్టేషన్‌లకు చేరుకున్నారు. అయితే ఎన్డేయే ప్రభుత్వ పాలన నిర్ల క్ష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అభ్యర్థులు. రద్దీకి తగ్గట్లుగా సరిపడ రైలు లేకపోవడంతో బోగీలన్ని కిక్కిరిసిపోయ్యాయి. బోగీల మెట్ల వద్ద, డోర్లు పట్టుకొని వేలాడుతూ ప్రమాదకర స్థితిలో తప్పనిసరి పరిస్థితుల్లో అభ్యర్థులు ప్రయాణిసాగి స్తున్నారు. మరికొన్ని ట్రైన్లు సకాలంలో రాకపోవడంతో పలువురు అభ్యర్థులు పరీక్ష రాయలేకపోయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరహా పరిస్థితుల నేపథ్యలో పలువురు అభ్యర్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రైళ్లు తక్కువగా ఉండటం వల్ల గందరగోళం నెలకొందని . "14 లక్షల మంది విద్యార్థులు ఉంటే, పాటలీపుత్ర నుంచి కేవలం రెండు రైళ్లు మాత్రమే ఉన్నాయి. ఆ రెండు రైల్లో ఎంతమంది విద్యా ర్థులు ప్రయాణించగలరు? నేను నా మొదటి షిఫ్ట్ పరీక్షను కోల్పోయాను. ఇప్పుడు పాటలీపుత్ర నుంచి తిరిగి వస్తున్నానని రవి కుమార్ అనే అభ్యర్థి వాపోయాడు.

రవీంద్ర కుమార్ అనే మరో విద్యార్థి, విపరీతమైన రద్దీ కారణంగా తాను పరీక్షకు హాజరుకాలేకపోయానని. "నేను పరీక్షకు హాజరుకాలేకపోయాను. నా పరీక్షా కేంద్రం సమస్తిపూర్‌లో ఉంది, నేను పాటలీపుత్రం నుండి ప్రయాణించాను. ఉదయం 9:35 గంటలకు బయలుదేరాల్సిన రైలు అప్పటికి ఇంకా కదలలేదు" అని రవీంద్ర కుమార్ అనే మరో అభ్యర్థి ఆవేదన వ్యక్తం చేశారు. '2047 నాటికి భారత్ 'వికసిత్ భారత్'గా మారుతుందని ప్రధాని మోదీ అంటున్నారు. ఒకసారి దీన్ని చూడండి, భారత్ 'వికసిత్ భారత్'గా ఎలా మారుతుంది? ప్రయాణికుల రైళ్లలో ప్రజలు కూర్చోవడానికి కనీసం చోటు కూడా లేనంత రద్దీ ఉంటోంది. ఎలాంటి రైళ్లను నడుపుతున్నారు?" అని ఆయన ప్రశ్నించారు. పరీక్షల కోసం ప్రత్యేక రైళ్లను నడపాలని ప్రధాని మోడీకి' కుమార్ అనే అభ్యర్థి సూచించారు.



## కూలిన వైమానిక దళ విమానం

### అసోంలో ఐదుగురు సిబ్బంది దుర్మరణం ప్రమాదంపై విచారణ సంఘం ఏర్పాటు

**గౌహతి, జూన్ 14:**
భారత వైమానిక దళం (ఐఏఎఫ్)కి చెందిన ఏఎన్32 విమానం అసోంలోని జోర్హాట్ జిల్లాలో ల్యాండ్ చేస్తున్న సమయంలో కూలిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు వైమానికదళ సిబ్బంది మృతి చెందారు. ఈ విషయాన్ని భారత వైమానిక దళం ప్రకటించింది. విధి నిర్వహణలో ఉన్న స్క్వాడ్రన్ లీడర్ ప్రశాంత్ సింగ్, ఫ్లైట్ లెఫ్టినెంట్ శుభమ్ కుమార్, సార్జెంట్ జితేంద్ర శర్మ, అగ్నివీర్ వాయు ఖేమరామ్ కుమావత్, అగ్నివీర్ వాయు దానిశ్ ఆలం తమ ప్రాణాలను అర్పించారని ఐఏఎఫ్ సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో పేర్కొంది.

ఈ ప్రమాదంలోని మృతులకు సంతాపం తెలిపింది. ప్రమాదం జరగడానికి గల కారణాన్ని నిర్ధారించేందుకు విచారణ సంఘాన్ని ఏర్పాటు చేసినట్టు ఐఏఎఫ్ పేర్కొంది.

ఈ ఘటన జరిగిన వెంటనే ఐఏఎఫ్ సీనియర్ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు . మొత్తం వైమానిక దళ కేంద్రాన్ని మూసివేశారు. లోపలికి ఎవరిని అనుమతించడం లేదని ఐఏఎఫ్ అధికార ప్రతినిధి వెల్లడించారు.

## కేంద్రంపై ప్రకాశ్ రాజ్ పోరాటం

- కర్నాటకలో కాక్రోచ్ పార్టీ ఆందోళనలో పాల్గొన్న నటుడు
- నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై ఆందోళన




**బెంగళూరు ,జూన్ ,11 (ఏ.ఎం.ఎస్)**
కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కర్ణాటక రాజధాని బెంగళూరులో నిరసన కార్య క్రమం తలపెట్టింది. నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్ వ్యవహారంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలనే డిమాండ్‌తో సీజేపీ ఉద్యమం చేస్తోంది. బెంగళూరు జరగనున్న నిరసనలో నటుడు ప్రకాశ్ రాజ్ పాల్గొన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకూ ఈ ఉద్యమం ఆగదంటూ సీజేపీ నేతలు హెచ్చరించారు. ఢిల్లీలో నిర్వహించిన కాక్రోచ్ జనతా పార్టీ తొలి నిరసనకు ప్రకాశ్ రాజ్ హాజరుకావాల్సి ఉంది. కానీ, కొన్ని కారణాలతో ఆయన రాలేకపోయారు. దాంతో బెంగళూరులో తలపెట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపీపై ఎక్కువగా విమర్శలు చేసే ప్రకాశ్ రాజ్ ఈ నిరసనలో పాల్గొననుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ ద్వారా ప్రకాశ్ రాజ్, కాక్రోచ్ జనతా పార్టీ నేతలు కేంద్రంపై దుమ్మెత్తి పోశారు. ప్రకాశ్ రాజ్ తన పోస్ట్‌లో స్పందిస్తూ శాంతియుత నిరసనకు మద్దతు ఇచ్చేందుకు బెంగళూరుకు వచ్చానని, ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నించేందుకు అందరూ తమతో కలిసి రావాలంటూ పిలుపునిచ్చారు.

## దీదీకి దెబ్బ మీద దెబ్బ

**లీగల్ నోటీసులు పంపిన బైద్యనాథ్**



**కలకత్తా,జూన్ ,11 (ఏ.ఎం.ఎస్)**
అసెంబ్లీ ఎన్నికల తర్వాత టీఎంసీ అధినేత మమతా బెనర్జీకి దెబ్బ మీద దెబ్బ తగులుతుంది. గెలిచిన ఎమ్మెలతో పాటు ఎంపీలు కూడా తిరుగుబావుట ఎగిరేసిన విషయం తెలిసిందే. తాజాగా రెబల్ ఎంపీ కాకోలి ఘోష్ దస్తిదార్ కుమారుడు బైద్యనాథ్ ఘోష్ దస్తిదార్, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి, మహువా మొయిత్రా, కళ్యాణ్ బెనర్జీ, సౌగతా రాయ్, సోనాలి గుహలతో సహా పలువురు టీఎంసీ నాయకులకు లీగల్ నోటీసు పంపారు. "నా కోసం ఎమ్మెల్యే టికెట్ అడుగుతూ మా అమ్మ ఏడ్చారని మహువా మొయిత్రా అబద్ధం చెప్పారు. ఇవి పూర్తిగా అవాస్తవాలు. రాజకీయ విభేదాలను రాజకీయంగానే పరిష్కరించుకోవాలి తప్ప, వ్యక్తిగత విషయాలను లేదా కుటుంబ సభ్యులను అందులోకి లాగ కూడదు. చట్టపరమైన చర్యలు తీసుకునే హక్కును నేను కలిగి ఉన్నాను'అని బైద్య నాథ్ ఘోష్ దస్తిదార్ ఆదివారం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.

# భారత్‌కు శుభవార్త

- ఐరాస భద్రతా మండలిలో ఇండియాకు శాశ్వత స్థానం 'సహేతుకం' ఐఏఈఏ చీఫ్ సంచలన వ్యాఖ్యలు
- భారత వాదనలతో ఏకీభవించిన రాఫెల్






**న్యూయార్క్ వుదయం డెస్క్,**
ప్రపంచ వ్యాప్తంగా భౌగోళిక రాజకీయాలు వేగంగా మారుతున్న తరుణంలో.. అంతర్జాతీయ వేదికపై భారత్‌కు అరుదైన మైలేజ్ లభించింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం లభించాలనే డిమాండ్ అత్యంత సహేతుకమైనదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఈఏ) అధినేత రాఫెల్ మరియానో గ్రాస్సీ స్పష్టం చేశారు. ఐక్యరాజ్య సమితి తదుపరి సెక్రటరీ జనరల్ రేసులో అత్యంత కీలక అభ్యర్థిగా ఉన్న గ్రాస్సీ.. వియన్నాలో ఓ మీడియా ఛానెల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ అణు పర్యవేక్షణ సంస్థ అధినేతగా, సుదీర్ఘ అనుభవం ఉన్న అంతర్జాతీయ దౌత్యవేత్తగా ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు భద్రతా మండలి విస్తరణపై భారత్ చేస్తున్న సుదీర్ఘ పోరాటానికి బలమైన మద్దతుగా నిలిచాయి.

ఐక్యరాజ్యసమితి ప్రస్తుత నిర్మాణాన్ని మార్చాల్సిన అవసరాన్ని రాఫెల్ గ్రాస్సీ బలంగా సమర్థించారు. "భారత్ లాంటి దేశాలు ఈ రకమైన ఆకాంక్షను కలిగి ఉండటం కేవలం సహేతుకం మాత్రమే. ఎందుకంటే 1945 నాటి ప్రపంచం వేరు, ప్రస్తుత 2026 నాటి ప్రపంచం వేరు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఐక్యరాజ్యసమితి ప్రస్తుత నిర్మాణం పాతబడిపోయిందని, సమకాలీన వాస్తవాలకు అనుగుణంగా తక్షణ సంస్కరణలు అవసరమని భారత్ ఎప్పటి నుంచో చెప్తున్న వాదనతో ఆయన ఏకీభవించారు. అయితే ఒక దౌత్యవేత్తగా సమతుల్యతను పాటిస్తూ.. ఐరాస సెక్రటరీ జనరల్ పదవికి కొన్ని పరిమితులు ఉంటాయని.. ఎవరికి సభ్యత్వం ఇవ్వాలనేది సభ్య దేశాల మధ్య విస్తృతమైన ఒకకాభిప్రాయంపైనే ఆధారపడి ఉంటుందని గుర్తుచేశారు. కానీ అధికారిక సభ్యత్వంతో సంబంధం లేకుండానే నేడు ప్రపంచంలో భారత్ యొక్క ప్రభావం, ఆర్థిక, భౌగోళిక రాజకీయ బలం ఎవరూ తిరస్కరించలేని విధంగా పెరిగిందని ఆయన కొనియాడారు.

ప్రస్తుత యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్ రెండో విడత పదవీ కాలం 2026 డిసెంబర్ 31తో ముగియనుంది. ఐరాస సెక్రటరీ జనరల్ పదవికి కొన్ని పరిమితులు ఉంటాయని. దీంతో 2027 జనవరి నుంచి కొత్త చీఫ్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ రేసులో రాఫెల్ గ్రాస్సీ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అయితే ఈసారి ఐరాస చరిత్రలోనే మొదటి సారిగా ఒక మహిళా నేతకు ఈ అత్యున్నత పీఠాన్ని అప్పగించాలనే డిమాండ్ కూడా బలంగా ఉంది. చిలీ మాజీ అధ్యక్షురాలు మిచెల్ బాచెలెట్, సీనియర్ ఐరాస అధికారి రెబెకా గ్రిన్‌స్పాన్ వంటి మహిళా నేతలు ఈ రేసులో ఉన్నారు. అయినప్పటికీ.. అంతర్జాతీయ సంక్షోభాలను పరిష్కరించడంలో గ్రాస్సీకి ఉన్న అనుభవం ఆయన్ను రేసులో ముందంజలో ఉంచింది. 2019 నుంచి ఐఏఈఏ అధినేతగా ఉన్న ఆయన.. ఇరాన్ అణు సంక్షోభంలో దౌత్యమే ఏకైక మార్గమని నొక్కిచెప్పడంతో పాటు ఉక్రెయిన్ యుద్ధ సమయంలో జపోరిజ్జియా అణు కర్మాగారం వద్ద అణు భద్రతను పర్యవేక్షించడంలో కీలక మధ్యవర్తిగా వ్యవహరించి అందరి ప్రశంసలు అందుకున్నారు.

భారతదేశ అణు కార్యక్రమాలను, వ్యూహాత్మక వృద్ధిని రాఫెల్ గ్రాస్సీ ఎల్లప్పుడూ సమర్థిస్తూ వస్తున్నారు. భారతదేశ అణు ప్రయాణం ఎంతో నిర్మాణాత్మకంగా, స్పష్టమైన లాజికల్ విధానంతో సాగుతోందని ఆయన గతంలోనూ ప్రశంసించారు. భారతదేశ అణు ఇంధన విస్తరణ ప్రణాళికలను, విధాన సంస్కరణలను సమర్థిస్తూ, అణుశక్తి రంగంలో భారత్ ఒక అనివార్యమైన ప్రపంచ శక్తి అని ఆయన పేర్కొన్నారు. "ఐఏఈఏలో నేను చేసినట్లే.. భవిష్యత్తులోనూ ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి భారత్‌తో కలిసి అత్యంత సన్నిహితంగా పనిచేయడం చాలా అవసరం" అని ముగించారు.

# శాంతి ఒప్పందం కుదిరేనా..?

- అమెరికా.. ఇరాన్ మధ్య ఒప్పందం కుదిరేనా..?
- పరస్పరం ఇరుదేశాల భిన్నాభిప్రాయాలు ఏం జరుగుతుందోనని అన్ని దేశాల్లోనూ ఆందోళన



**టెహ్రాన్, జూన్ 14:**
ప్రపంచాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిన అమెరికా ఇరాన్ యుద్ధానికి ఎట్టకేలకు ఎండ్ కార్డ్ పడనుంది. కాల్పుల విరమణ తర్వాత మళ్లీ ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికా అపాచీ హెలికాప్టర్ కూల్చివేత తర్వాత ఇరాన్‌పై యూఎస్ ఆర్మీ వరుస మిస్సైళ్ల దాడి చేపట్టింది. దాంతో పరిస్థితి చేదాటిపోతుందని అందరూ అనుకున్నారు. ఆలోపే అమెరికా ఇరాన్ మధ్య యుద్ధానికి ముగింపు పలికే శాంతి ఒప్పందం ఆదివారం కుదరనుందని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

అమెరికా ఇరాన్ మధ్య యుద్ధానికి ముగింపు పలుకుతున్నట్లు నేరుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం విశేషం. శాంతి ఒప్పందం ఆదివారం కుదరనుందని చెప్పిన ట్రంప్.. ఒప్పందంపై సంతకాలు పూర్తయిన వెంటనే కీలకమైన హోర్ముజ్ జలసంధి తెరుచుకుంటుందని.. అన్ని దేశాలు వ్యాపారం చేసుకోవచ్చని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ట్రంప్ ఈ విషయాన్ని వెల్లడించారు. సంతకం చేయడానికి డీల్ షెడ్యూల్ అయింది. అది పూర్తయిన వెంటనే హోర్ముజ్ జలసంధి తెరుచుకుంటుంది...అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ డీల్‌కి మధ్యవర్తిగా పాకిస్థాన్ వ్యవహరించింది. ట్రంప్ ఈ ప్రకటన చేసే ముందుగానే పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అమెరికా ఇరాన్ ఒప్పందం త్వరలోనే కుదురుతుందని ప్రకటించారు. అమెరికా ఇరాన్ మధ్య యుద్ధానికి ముగింపు పలుకుతున్నట్లు నేరుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం విశేషం. శాంతి ఒప్పందం ఆదివారం కుదరనుందని చెప్పిన ట్రంప్.. అమెరికా ఇరాన్ మధ్య యుద్ధానికి ముగింపు పలుకుతున్నట్లు నేరుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం విశేషం. శాంతి ఒప్పందం ఆదివారం కుదరనుందని చెప్పిన ట్రంప్.. అమెరికా ఇరాన్ మధ్య యుద్ధానికి ముగింపు పలుకుతున్నట్లు నేరుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం విశేషం. శాంతి ఒప్పందం ఆదివారం కుదరనుందని చెప్పిన ట్రంప్..

కాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు విరుద్ధంగా ఇరాన్ స్పందించడం విశేషం. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ మాట్లాడుతూ ఆదివారం డీల్ కుదిరే అవకాశమే లేదని స్పష్టం చేశారు. ఇదే సమయంలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అర్ఘాచీ కూడా ఒప్పందం త్వరలోనే కుదరే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే, గతంలో కూడా ఇరుదేశాల మధ్య శాంతి ఒప్పందం దాదాపు పూర్తయిందని వార్తలు వచ్చినా.. ఆఖరి నిమిషంలో బెడిసి కొట్టాయి. అమెరికా శాంతి ఒప్పందంపై పట్టుబడుతున్నప్పటికీ.. ఇరాన్ మాత్రం కొన్ని కండీషన్స్‌కి ఒప్పుకోవడం లేదు. ప్రధానంగా హోర్ముజ్ జలసంధి చుట్టూ నెలకొన్న ఉద్రిక్తతే ఈ యుద్ధానికి ప్రధాన కారణంగా మారాయి. మరి ఈ ఆదివారం డీల్‌తో అయినా అమెరికా ఇరాన్ యుద్ధానికి బ్రేక్ పడే అవకాశం ఉందేమో చూడాలి.

### ఇరాన్ సుప్రీం లీడర్ అంత్యక్రియల

# షెడ్యూల్ ఖరారు



- జులై 4 నుంచి ప్రక్రియ ప్రారంభం
- 9న మృతదేహం ఖననం

**టెహ్రాన్, జూన్ 14:**
ఇరాన్ ను సుదీర్ఘ కాలంపాటు పరిపాలించిన మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల అధికారిక షెడ్యూల్ ఖరారైంది. వచ్చే నెల (జూలై) 4 నుంచి రాజధాని టెహ్రాన్ లో ఈ అంత్యక్రియల ప్రక్రియ ప్రారంభం కానుందని ఇరాన్ ప్రభుత్వ అధికారిక మీడియా ఆదివారం వెల్లడించింది. కమిటీ ప్రకటన ప్రకారం.. జూలై 4, 5 తేదీల్లో టెహ్రాన్‌లోని ప్రసిద్ధ ఇమామ్ ఖమేనీ ముసల్లా ప్రార్ధనా మందిరంలో ఖమేనీ పార్థివ దేహానికి వీడ్కోలు వేడుకలు నిర్వహిస్తారు. అనంతరం జూలై 6, 7 తేదీల్లో రాజధాని టెహ్రాన్, పవిత్ర నగరం కోమ్ లలోలో భారీ అంతిమ యాత్రలు సాగుతాయి. 9న దేశ ఈశాన్య ప్రాంతంలోని మషాద్ నగరంలో తుది వీడ్కోలు కార్యక్రమం ముగుస్తుంది. అదే రోజున షియా ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే ఎనిమిదో ఇమామ్ 'ఇమామ్ రెజా' పవిత్ర క్షేత్రంలో ఖమేనీ దేహాన్ని ఖననం చేయనున్నారు.

## హోసబలే వ్యాఖ్యలకు ఆర్ఎస్ఎస్ చీఫ్ మద్దతు

**మంచిని కాపాడాలంటూ హితవు**
**పాక్‌తో చర్చలకు ఎప్పుడూ సిద్ధమేనంటూ వ్యాఖ్య**



**నాగ్‌పూర్, జూన్ 14:**
పాకిస్థాన్‌తో చర్చల ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంచాలంటూ ఆర్ఎస్ఎస్ నాయకుడు దత్తాత్రేయ హోసబలే చేసిన వ్యాఖ్యలు ఇటీవల ఆసక్తికరంగా మారాయి. ఆ వ్యాఖ్యలను ఆర్ఆర్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కూడా సమర్థించారు. అయితే, ఆ వ్యాఖ్యలు పాకిస్థాన్ ప్రజలను ఉద్దేశించి చేసినవే అని ఆయన స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్‌కు స్వతంత్ర విదేశాంగ విధానమేమీ లేదని, పాకిస్థాన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. ఈ విషయంలో తాము హిట్లర్‌లా వ్యవహరించమంటూ చెప్పారు.మే నెలలో దత్తాత్రేయ హోసబలే ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ ఇంటర్వ్యూలో పాకిస్థాన్ ప్రోత్సహిస్తున్న ఉగ్రవాదాన్ని భారత్ ఎలా ఎదుర్కోవాలి అని ప్రశ్నించారు. దీనికి సమాధానంగా దేశ భద్రత, ఆత్మ గౌరవాన్ని కాపాడుతూనే పాకిస్థాన్‌తో సంభాషణల ద్వారాలు మూసివేయకూడదని ఆయన అన్నారు. చర్చలకు ఎప్పుడూ సిద్ధంగానే ఉండాలని చెప్పారు. హోసబలే వ్యాఖ్యలను సమర్థించిన మోహన్ భగవత్ పాకిస్థాన్‌లో కూడా భారత విభజన జరిగి ఉండకూడదు అని భావించే అనేక మంది ఉన్నారని చెప్పారు.

# అత్యంత ఘోరం



- వైద్యం అందక ఒమన్‌లో భారత నావికుడు మృతి
- తమిళనాడులో విషాదం

**ఒమన్, జూన్ 14:**
సకాలంలో వైద్యం అందకపోవడంతో ఒమన్ తీరంలో భారత నావికుడు మృతిచెందినట్లు ఫార్వర్డ్ సీమెన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. ఒమన్ తీరంలో ఉన్న 'ఎంటీ సెలెస్టియల్' నౌక సెకండ్ ఆఫీసర్ నిశాంత్ (35) ఇటీవల అనారోగ్యానికి గురైనట్లు తెలిపింది. ఉద్రిక్త పరిస్థితులు ఉండటంతో ఒమన్‌లోని పోర్ట్ దుక్మ్ వైపై కమ్యూనికేషన్లను నిలిపివేసిందని పేర్కొంది. దీంతో అత్యవసర వైద్య సాయం కోసం విజ్ఞప్తి చేసినా అధికారులు స్పందించలేదని తెలిపింది. ఫలితంగా వైద్యం అందక గురువారం నిశాంత్ మరణించినట్లు వెల్లడించింది. మృతుడు తమిళనాడుకు చెందిన వారు. మృతదేహాన్ని కూడా సరైన సంరక్షణ లేకుండా నౌకలోనే వదిలివేయడంతో.. కుళ్లిపోయే స్థితిలో ఉందని ఎఫ్ఎస్‌యూఐ ఆందోళన వ్యక్తం చేసింది. 'నావికులు నెలల తరబడి సముద్రంలో ప్రయాణం చేస్తూ.. ప్రపంచ వాణిజ్యాన్ని ముందుకు నడిపిస్తున్నారు. కానీ వారి గురించి ఎవరూ పట్టించుకోవట్లేదు. చివరికి వారి మృతదేహాలను సంరక్షించడంలో కూడా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇతర దేశాల సముద్ర జలాల్లో మరణించిన నావికుల మృతదేహాలను గౌరవంగా స్వదేశానికి తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తున్నాం' అని ఎఫ్ఎస్‌యూఐ ఆవేదన వ్యక్తం చేసింది. సాయం కోసం తాము చేసిన అభ్యర్థనలను నౌక యజమానులైన రొమానా షిప్ మేనేజ్‌మెంట్ కో లిమిటెడ్, వారి స్థానిక ఏజెంట్ పట్టించుకోవడం లేదని నౌక కెప్టెన్ ఆరోపించారు. అధికారులకు సమాచారం ఇచ్చినా.. పోర్ట్ కంట్రోల్‌ను పలుమార్లు సంప్రదించినా ఎటువంటి సాయం అందలేదన్నారు.

## ఒకే కుటుంబం.. ఇద్దరు ఆటగాళ్లు

**రెండు దేశాలకు ప్రాతినిధ్యం..**
**ఆ ఇద్దరూ తలపడితే...?**

**స్కాట్లాండ్, జూన్ 14:**
ఫుట్‌బాల్ ప్రపంచకప్ మ్యాచ్‌లను వీక్షించే స్కాట్లాండ్ ప్రజలకు ఏజట్టుకు మద్దతిస్తున్నామన్నది అసలు ప్రశ్నే కాదు.అయితే ఫుట్‌బాల్ అంటే చెవికోసుకునే జాక్, హీథర్ సౌట్టర్ దంపతులకు ఈ వారం అమెరికా వెళ్లడానికి మిగిలిన ఫుట్‌బాల్ అభిమానుల కంటే ప్రత్యేక కారణమే ఉంది. ఈ దంపతులు అబర్‌డీన్‌షైర్‌లోని లూథర్‌మ్యూర్‌కు చెందినవారు.వీరికి జాన్, హ్యారీ అనే ఇద్దరు పిల్లలున్నారు. వీరిలో జాన్ స్కాట్లాండ్ తరపున నీలిరంగు జెర్సీతో తొలిసారి ఫుట్‌బాల్ ప్రపంచకప్ సమరంలో అడుగుపెడుతున్నాడు. మరోపక్క హ్యారీ ఆస్ట్రేలియా తరపున బంగారు రంగు జెర్సీతో బరిలోకి దిగుతున్నాడు. ఇలా వేరు వేరు దేశాల తరపున మైదానంలోకి దిగుతున్న తమ బిడ్డలను చూసి ఆ తల్లిదండ్రులు గర్వపడుతున్నారు. వారిద్దరు ఆడుతుంటూ చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# పాలస్తీనా పట్ల ఇజ్రాయిల్ క్రూరత్వం

- ఉద్దేశపూర్వకంగా మానవ హక్కుల ఉల్లంఘన
- ఐక్యరాజ్యసమితి తాజా నివేదికలో వెల్లడి ఇజ్రాయిల్ ప్రభుత్వమే బాధ్యత వహించాలంటూ డిమాండ్



**గాజా, జూన్ 14:**
ఇజ్రాయిల్ దాష్టీకాల కారణంగా పాలస్తీనా పౌరులు ఉద్దేశపూర్వకంగా తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘ నలకు గురవుతున్నారని ఐక్యరాజ్యసమితికి చెందిన స్వతంత్ర అంతర్జాతీయ కమిషన్ (విచారణ) తన తాజా నివేదికలో తెలిపింది. తూర్పు జెరుసలేం, ఇజ్రాయిల్, ఆక్రమిత పాలస్తీనా భూభాగంపై ఈ కమిషన్ ఓ నివేదికను రూపొందించింది. పాలస్తీనా పౌరులు ఓ వైపు ఇజ్రాయిల్ సేనలు సెటిలర్లు జరుపుతున్న క్రూరమైన హింసకు, మరోవైపు హమాస్‌కు మధ్య నలిగిపోతున్నారని ఆ నివేదిక తెలియజేసింది. ఐరాస మానవ హక్కుల కౌన్సిల్‌కు సమర్పించిన ఈ నివేదిక ప్రకారం అసోసియేటెడ్ ప్రెస్ ఓ ప్రత్యే నివేదికలో ఉటంకించిన ఐరాస డేటా ప్రకారం...2023 జనవరి 2026 ఏప్రిల్ మధ్యకాలంలో వందకు పైగా వెస్ట్‌బ్యాంక్ గ్రామాలను పూర్తిగా లేదా పాక్షికంగా ఖాళీ చేయించారు. అదే సమయం లో ఇజ్రాయిల్ దళాలు ఆవాసాలు, కట్టడాలను కూల్చేయడంతో ఏడు వేల మందికి పైగా నిరాశ్రయులయ్యారు. ఓ తాజా నివేదిక ప్రకారం సెటిలర్ల దాడులలో ఇజ్రాయిల్ అధికారులు ప్రత్యక్షంగా భాగస్వాములయ్యారు.... తూర్పు జెరుసలేం సహా వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయిలీ సెటిలర్ల చర్యలకు ప్రాథమికంగా ఇజ్రాయిల్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది. అలాగే గాజాలో పాలస్తీనా మిలిటెంట్ల చర్యలకు హమాస్ అనుబంధ శక్తులు బాధ్యత వహించాలి.

'సెటిలర్ల చర్యలకు ఇజ్రాయిల్ విధానాలు మద్దతు ఇస్తున్నాయి. వాటికి ఉపకరిస్తున్నాయి. ఆ చర్యలకు వత్తాసు పలుకుతున్నాయి. వాటి ఫలితమే హింస. ఇజ్రాయిల్ నిరంతర దాడులు, గాజాలో పెద్ద ఎత్తున విధ్వంసం కారణంగా ఏర్పడిన శూన్యాన్ని హమాస్ అనుబంధ దళాలు తమకు అనుకూలంగా మార్చుకుంటు న్నాయి' అని కమిషన్ ఛైర్మన్ శ్రీనివాసన్ మురళీ ధర్ ఐరాస పత్రికా ప్రకటనలో తెలిపారు. పాలస్తీనా పౌరులను ఉద్దేశపూర్వకంగా బాధించడం ఆందోళన కలిగించే విషయమని మురళీ ధర్ చెప్పారు. కాగా పాలస్తీనా ప్రజలపై సెటిలర్ల దాడులు పెరుగుతూనే ఉన్నాయని నివేదిక వేలెత్తి చూపింది. గత సంవత్సరం కనీసం ఏడు గురు పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోగా 832 మంది గాయపడ్డారు. 2024తో పోలిస్తే హతు లు, క్షతగాత్రుల సంఖ్య 130 శాతం పెరిగింది. ఈ ఏడాది కూడా ఈ ధోరణి కొనసాగుతోంది. ప్రతి రోజూ దాడులు జరుగుతూనే ఉన్నాయి. అసోసియేటెడ్ ప్రెస్ ఓ ప్రత్యే నివేదికలో ఉటంకించిన ఐరాస డేటా ప్రకారం...2023 జనవరి 2026 ఏప్రిల్ మధ్యకాలంలో వందకు పైగా వెస్ట్‌బ్యాంక్ గ్రామాలను పూర్తిగా లేదా పాక్షికంగా ఖాళీ చేయించారు. అదే సమయంలో ఇజ్రాయిల్ దళాలు ఆవాసాలు, కట్టడాలను కూల్చేయడంతో ఏడు వేల మందికి పైగా నిరాశ్రయులయ్యారు. ఓ తాజా నివేదిక ప్రకారం సెటిలర్ల దాడులలో ఇజ్రాయిల్ అధికారులు ప్రత్యక్షంగా భాగస్వాములయ్యారు. ఇజ్రాయిల్ అధికారుల ఆర్థిక, సైనిక మద్దతు ద్వారా ఈ దాడులు కొనసాగు తున్నాయి. సెటిలర్లు హింసకు పాల్పడుతు న్నప్పటికీ అధికారులు వారిని శిక్షల నుంచి కాపాడుతున్నారు. పాలస్తీనా చిన్నారులు తమ రోజువారీ పనులలో నిమగ్నమై ఉన్నప్పుడు సెటిలర్లు వారిపై దాడులు చేస్తారు. అపహరించి వేధిస్తారు. పాలస్తీనీ యులపై లైంగిక హింసకు పాల్పడు తున్న ఉదంతాలు కూడా ఉన్నాయి. మహిళలు, బాలికలను భయపెట్టడం, వేధించడం నిత్యకృత్యమై పోయింది. వారిపై అనేక ఆంక్షలు విధిస్తున్నారు. పాలస్తీనీయులపై ఇజ్రాయిల్ సెటిలర్ల దాడులు సహించరానివని, వాటికి ముగింపు పలకాలని మురళీధర్ సూచించారు. అమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థ కూడా ఇజ్రాయిల్ చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పాలస్తీనాను స్వాధీనం చేసుకునే ఉద్దేశంతో ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్ నుంచి పాలస్తీనీయులను తరిమివేయాలని చూస్తోందని మండిపడింది. ప్రభుత్వ మద్దతుతో సెటిలర్లు పెట్రేగిపోతున్నారని తన 149 పేజీల నివేదికలో అమ్నెస్టీ విమర్శించింది.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు



## ప్రజావాణిని వినియోగించుకోవాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద.**

**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూన్ 14.**

జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. సత్య శారద తెలిపారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో పరిష్కారం కావాల్సిన సమస్యల కోసం జిల్లా స్థాయి ప్రజావాణి, రెవెన్యూ డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారం కోసం డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు, సమస్యలను సంబంధిత స్థాయిలో అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు హాజరై ప్రజల నుంచి వచ్చే వినతులను స్వీకరించి తగిన చర్యలు తీసుకుంటారని వెల్లడించారు.జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద విజ్ఞప్తి చేశారు.

## దర్బార్‌కు గైర్హా జరైతే చర్యలు తప్పవు

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాలు**

**భద్రాచలం, జూన్ 14 (వుదయం జిల్లా ప్రతినిధి) :**



భద్రాచలం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఆధ్వర్యంలో తేదీ 15 జూన్ 2026 సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పలు కీలక విషయాలను వెల్లడించారు.గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టే లక్ష్యంతో ప్రతి నెల నిర్వహించే గిరిజన దర్బార్‌కు సంబంధిత శాఖల యూనిట్ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో కార్యక్రమం ప్రారంభం కానుండగా, అధికారులు నిర్ణీత సమయానికి ముందుగానే హాజరై ప్రజల నుంచి వచ్చే వినతులను స్వీకరించేందుకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.గిరిజనులు తమ సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలను లిఖితపూర్వకంగా అందజేయాలని, ముఖ్యంగా భూమి సమస్యలు, అటవీ హక్కులు, ఉపాధి, విద్య, ఆరోగ్యం, గృహాలు, రహదారులు, తాగునీరు, విద్యుత్, పెన్షన్లు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ఫిర్యాదులు సమర్పించాలని సూచించారు. ఫిర్యాదులకు సంబంధించిన ఆధార పత్రాలను జతచేస్తే సమస్యల పరిష్కారం మరింత వేగవంతం అవుతుందని తెలిపారు.గిరిజన దర్బార్ ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, శాఖల మధ్య సమన్వయం ద్వారా తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రాజెక్టు అధికారి పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, వివిధ శాఖలకు సంబంధించిన పెండింగ్ అంశాలను కూడా ఈ సందర్భంగా పరిశీలించనున్నట్లు తెలిపారు.గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, వారి సమస్యలకు పారదర్శకంగా పరిష్కారం చూపించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.అన్ని శాఖల అధికారులు, ఫీల్డ్ స్థాయి సిబ్బంది పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరై ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని బి. రాహుల్ సూచించారు.

గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఐటీడీఏ నిరంతరం కృషి చేస్తోందని, ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని ప్రాధాన్యతతో పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి సీఐటీయూ

**నల్గొండ జూన్ 14 (వుదయం జిల్లా ప్రతినిధి) :**




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 65 వేల మంది మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, రూ.26 వేల కనీస వేతనం అమలు చేస్తూ రెండో పీఆర్సీ ప్రకటించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నల్గొండలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి సలీం మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దశలవారీ పోరాట కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు.జూన్ 15న రాష్ట్ర ముఖ్యమంత్రి పేరుతో సంతకాల సేకరణ, జూన్ 18, 19 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్యాలయాల వద్ద నిరాహార దీక్షలు, జూన్ 22న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు, జూన్ 29, 30 తేదీలలో ఎమ్మెల్యేలు, మంత్రుల ఇళ్ల ముందు నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు అతి తక్కువ వేతనాలతో జీవనం సాగిస్తున్నారని, రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలన్న డిమాండ్‌ను గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుతం కేవలం రూ.16,600 వేతనం చెల్లిస్తూ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. నల్గొండ, మిర్యాలగూడ, హాలియా, దేవరకొండ, చండూరు, నాగార్జున సాగర్, చిట్యాల, నకిరేకల్ మున్సిపాలిటీల పరిధిలో కార్మికుల స్థానిక సమస్యలు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. డ్రైవర్లకు ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలు అమలు చేయడం లేదని, పీహెచ్ వర్కర్లను డ్రైవర్లుగా పని చేయిస్తూ తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని విమర్శించారు.మున్సిపల్ కార్మికులకు అవసరమైన పనిముట్లు, రక్షణ సామగ్రి కూడా సరిపడా అందించడం లేదని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్త డిమాండ్లతో పాటు స్థానిక సమస్యల పరిష్కారం కోసం పోరాట కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. జూలై 12న హనుమకొండలో జరిగే రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో తదుపరి ఉద్యమ కార్యాచరణ, చలో హైదరాబాద్, సమ్మె తదితర అంశాలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అన్ని కార్యక్రమాలను మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

యూనియన్ జిల్లా అధ్యక్షుడు చింతకాయల సంతోష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పొల లక్ష్మయ్య, చిలుముల వెంకన్న, అన్నీపాక శ్రీను, బీమగాని నాగరాజు, పేర్ల సంజీవ, గండూరి వెంకటేశం, జానపల జ్యోతి, మేడి శోభ, ధీరావత్ మోహన్, కత్తుల సైదులు, ఇస్రం పాండు, ఏర్పుల శ్రవణ్, పులిగిల్ల సుధాకర్, కాటేపల్లి శ్రవణ్, గడ్డి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## గవర్నర్ చేతుల మీదుగా కలెక్టర్‌కు అవార్డు

**జిల్లాకు 8 రాష్ట్ర స్థాయి రెడ్ క్రాస్ అవార్డులు**

హనుమకొండ, జూన్ 14 (వుదయం జిల్లా ప్రతినిధి) :

ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ ప్రకటించిన రాష్ట్ర స్థాయి రక్తదాన అవార్డుల్లో హనుమకొండ జిల్లా విశేష ప్రతిభ కనబరిచింది. స్వచ్ఛంద రక్తదానం, శిబిరాల నిర్వహణ, అత్యధిక రక్త సేకరణలో చూపిన నిరంతర కృషికిగాను జిల్లాకు మొత్తం 8 రాష్ట్ర స్థాయి అవార్డులు దక్కాయి.హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు ఈ అవార్డులను అందుకున్నారు.అవార్డుల వివరాలు, రక్తకేంద్రాల విభాగం "అత్యధిక రక్త సేకరణ చేసిన రక్తకేంద్రం"గా హనుమకొండ రెడ్ క్రాస్ రక్తకేంద్రం రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. ఎస్.ఆర్. యూనివర్శిటీ (ప్రో వైస్ ఛాన్సలర్ డా. మహేష్), కిట్స్ వరంగల్ (ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి), వాగ్దేవి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ (చందుపట్ల వాణి, చందుపట్ల విశ్వంభర రెడ్డి).విశిష్ట సేవల విభాగం: వరంగల్ పోలీస్ కమిషనరేట్, డాఫొడిల్స్ స్కూల్ (డా. నరేందర్ రెడ్డి).వ్యక్తిగత విభాగం (అత్యధిక సార్లు రక్తదానం చేసినందుకు): జి. రామకృష్ణ, బి. శిరీష్ కుమార్.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, హనుమకొండ జిల్లా సమిష్టి కృషిని అభినందించారు. ప్రతి ఆరోగ్యవంతుడు క్రమం తప్పకుండా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలలు, కళాశాలల్లో జూనియర్, యూత్ రెడ్ క్రాస్ కార్యక్రమాలను బలోపేతం చేయాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విపత్తు నిర్వహణకు సిద్ధం కావాలని సూచించారు.జిల్లాకు 8 అవార్డులు రావడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పేర్కొన్నారు. ప్రస్తుతం ద్వితీయ స్థానంలో ఉన్న హనుమకొండ రక్తకేంద్రాన్ని రాబోయే రోజుల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని, హనుమకొండను రక్త కొరత లేని జిల్లాగా తీర్చిదిద్దుతామని ఆమె ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గవర్నర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, లా అండ్ ఆర్డర్ డీజీపీ మహేష్ మురళీధర్ భగవత్, రెడ్ క్రాస్ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ స్థాయి పోటీ పరీక్షల
# ఫౌండేషన్ కోర్సులు ప్రారంభం

**కేజీబీవీలు, పీఎం శ్రీ, మోడల్ పాఠశాలల్లో ఆన్‌లైన్ తరగతులు**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశం**

**జనగామ, జూన్ 14 (వుదయం ప్రతినిధి) :**



జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధం చేసేందుకు ప్రత్యేక ఫౌండేషన్ కోర్సులను ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కేజీబీవీలు, పీఎం శ్రీ, మోడల్ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 28 పాఠశాలల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు రేపటి (సోమవారం) నుంచి ఈ ప్రత్యక్ష ఆన్‌లైన్ తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. అన్‌అకాడమీ (Unacademy) నిపుణుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కోర్సు ద్వారా జేఈఈ (JEE), నీట్ (NEET), క్లాట్ (CLAT) వంటి జాతీయ ప్రవేశ పరీక్షలకు అవసరమైన బేసిక్ మ్యాథమెటిక్స్, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై అవగాహన కల్పిస్తామన్నారు. అన్ని పాఠశాలల్లో ప్రతిరోజూ నిర్ణీత సమయానికి ఆన్‌లైన్ తరగతులు తప్పనిసరిగా నిర్వహించాలి.ఇందుకోసం ప్రత్యేక కాలపట్టిక (టైమ్ టేబుల్), హాజరు మరియు పురోగతిని నమోదు చేయడానికి ప్రత్యేక రిజిస్టర్లను నిర్వహించాలి.

ప్రతి వారాంతంలో కార్యక్రమ పురోగతిపై సమీక్ష జరపాలి. ఈ ఫౌండేషన్ కోర్సుల ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో దేశంలోని ప్రతిష్ఠాత్మక ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు సాధించేందుకు మార్గం సుగమం అవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో విద్యా శాఖ ఏడీ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం, అన్‌అకాడమీ ప్రతినిధులు, పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులు ప్రభుత్వ ఆమోదం పొందిన విత్తనాలనే
# కొనుగోలు చేయాలి

**చిట్యాల జూన్ 14 (వుదయం ప్రతినిధి)**

రైతులు ప్రభుత్వ ఆమోదం పొందిన విత్తనాలనే కొనుగోలు చేయాలి అని విత్తనాలు మొలకెత్తని ఎడల దిగుబడి సరిగా రాని యెడల పూర్తి బాధ్యత కంపెనీలదే ఉంటుందని దానికి షాపు యజమానులది ఎలాంటి బాధ్యత ఉండదని నూతనంగా ఎన్నికైన చిట్యాల మండలం ఫర్టిలైజర్స్ షాపు అసోసియేషన్ అధ్యక్షుడు పువ్వాటి హరికృష్ణ తెలిపారు. ఆదివారం చిట్యాల మండల ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ విత్తన అసోసియేషన్ అధ్యక్షుడిగా మాట్లాడుతూ రైతులు చిట్యాల మండల వ్యాప్తంగా ఉన్న లైసెన్స్ ఫర్టిలైజర్ షాప్ యజమానుల నుండి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ప్రభుత్వ ఆమోదితం పొందిన విత్తనాల్ని కొనుగోలు చేయాలని నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి ఇబ్బందులు ఎదుర్కోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆమోదం పొందిన విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు అవి సరిగా దిగుబడి రానిపక్షంలో దాని పూర్తి బాధ్యత ఉత్పత్తి చేసిన కంపెనీలదే ఉంటుందని సరైన దిగుబడి రానప్పుడు మొలకలు సరిగా మొలకెత్తినప్పుడు షాపు యజమానుల కంపెనీ డీలర్లను పిలిపిస్తారు. దానికి సంబంధించిన నష్టం విత్తనం వల్ల జరిగినప్పుడు కంపెనీ ధ్రువీకరించి నష్టపరిహారం ఏదైనా ఉంటే కంపెనీ చెల్లిస్తుందని మండల వ్యాప్తంగా ఉన్న ఫర్టిలైజర్ షాపుల యజమానులకు ఎలాంటి సంబంధం ఉండదని విజ్ఞప్తి చేశారు. ఫర్టిలైట్ షాప్ యజమానులు కూడా నకిలీ విత్తనాలను రైతులకు అమ్మకుండా ప్రభుత్వ ఆమోదం పొందిన విత్తనాలను అమ్మాలని విజ్ఞప్తి చేశారు. సరియైన దిగుబడి రానప్పుడు, విత్తనాలు సరిగ్గా మొలకెత్తనప్పుడు లేదా నకిలీవని తేలినప్పుడు ఆ నష్టానికి విత్తనాలు ఉత్పత్తి చేసిన కంపెనీ విత్తనాలు విక్రయించిన డీలర్లే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నరూ అయితే, దీనిలో ఎవరి బాధ్యత ఎంత మీరు ఎవరిని నిలదీయాలో కింద వివరంగా తెలుసుకోవచ్చు. అధికారిక విత్తనాలు డీలర్లు ప్రభుత్వం అనుమతించిన కంపెనీల విత్తనాలను మాత్రమే విక్రయించాలి విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రైతులకు తప్పనిసరిగా బిల్లు లేదా రసీదు ఇవ్వాలి రైతులు తప్పనిసరిగా రసీదు అడివి తీసుకోవాలి. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు నియమ నిబంధనలు పాటించాలి విత్తనాల నాణ్యత తగ్గకుండా వాటిని సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయాలి.

ఉత్పత్తి చేసిన కంపెనీ బాధ్యత అని విత్తనాల మొలకెత్తే శాతం, జన్యుపరమైన స్వచ్ఛత వంటి వాటికి కంపెనీయే పూర్తి బాధ్యత వహిస్తుంది. నష్టపరిహారం చెల్లించడం:నకిలీ లేదా నాసిరకం విత్తనాల వల్ల రైతులకు పంట నష్టం జరిగితే, కంపెనీలు రైతులకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది.రైతులకు ఉన్న చట్టపరమైన హక్కులు:పరిహారం పొందే హక్కు: చట్టం ప్రకారం, రిజిస్టర్డ్ విత్తనాలు సరిగ్గా పనిచేయకపోతే రైతులు పరిహారం క్లెయిమ్ చేసుకోవచ్చు.వినియోగదారుల ఫోరమ్ డీలర్ ఇచ్చిన బిల్లు మరియు విత్తనాల ప్యాకెట్ ఆధారంగా, మోసపోయిన రైతులు "వినియోగదారుల రక్షణ చట్టం కింద పరిహారం కోసం కేసు వేయవచ్చు అని సేల్స్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేసే అధికారం రైతులకు ఉంటుందన్నారు.రైతులకు సరైన దిగుబడి రాకపోతే వెంటనే జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు లేదా మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలి అని రైతులకు వ్యవసాయం, విత్తనాలకు సంబంధించిన ఏవైనా సందేహాలు లేదా సలహాలు కావాలంటే రైతునేస్తం వ్యవసాయ అధికారులను సంప్రదించవచ్చు సలహాలు తీసుకోవచ్చు. అంతేగాని ఫర్టిలైజర్స్ ఫస్టిసైడ్స్ షాపుల యజమానులకు ఎలాంటి బాధ్యత ఉండదని విజ్ఞప్తి చేశారు రైతులు ఇది గమనించి తప్పనిసరిగా ప్రభుత్వ ఆమోదం పొందిన విత్తనాలను కొనుగోలు చేయాలని అది కూడా ప్రభుత్వం లైసెన్స్ ఉన్న షాపుల వద్దనే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతుల కోసం అనునిత్యం ఫర్టిలైజర్ షాప్ యజమానులు పనిచేస్తారని విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో
# హాజరు కావాలి : జిల్లా కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్15 (వుదయం ప్రతినిధి)

సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదే విధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## శ్రీ గురుకుల విద్యాలయం మహేశ్వరం పూర్వవిద్యార్థుల
# 40వ ఆత్మీయ సమ్మేళనం

**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూన్ 14.**

శ్రీ గురుకుల విద్యాలయం, మహేశ్వరం పూర్వవిద్యార్థుల 40వ ఆత్మీయ సమ్మేళనం హైదరాబాద్‌లోని శామీర్‌పేట్ ప్రాంతంలో ఉన్న ఈవీక రిట్రీట్‌లో అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. నాలుగు దశాబ్దాల క్రితం ఒకే విద్యాసంస్థలో చదువుకున్న సహచరులు మళ్లీ ఒకే వేదికపై కలుసుకోవడంతో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. తెలంగాణ పాత పది జిల్లాలకు చెందిన సుమారు 40 మంది పూర్వవిద్యార్థులు ఈ సమ్మేళనానికి హాజరై తమ విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

గురుకుల విద్యాలయంలో గడిపిన రోజులు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, స్నేహబంధాలు, విద్యా ప్రస్థానంలో ఎదురైన అనుభవాలను పరస్పరం పంచుకుంటూ భావోద్వేగ క్షణాలను ఆస్వాదించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వవిద్యార్థులు మాట్లాడుతూ, గురుకుల విద్యాలయం తమ వ్యక్తిత్వ వికాసానికి, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి బలమైన పునాది వేసిందని పేర్కొన్నారు. విద్యాసంస్థ అందించిన విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతాభావం తమ జీవిత ప్రయాణంలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. సమ్మేళనంలో భాగంగా పరిచయ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అనుభవాల పంచిక, జ్ఞాపికల అందజేత, భవిష్యత్తులో పూర్వవిద్యార్థుల మధ్య మరింత సన్నిహిత సంబంధాల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చలు నిర్వహించారు. అలాగే సమాజ సేవా కార్యక్రమాల్లో పూర్వవిద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం పూర్వవిద్యార్థుల మధ్య ఉన్న స్నేహబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, కొత్త తరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా సాగింది. కార్యక్రమం అనంతరం అందరూ కలిసి జ్ఞాపకార్థంగా ఫొటోలు దిగుతూ, ప్రతి సంవత్సరం ఇలాంటి సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం పూర్వవిద్యార్థులందరికీ మరపురాని అనుభూతిని అందించి, గురుకుల కుటుంబ బంధాన్ని మరోసారి సజీవంగా నిలిపిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలడుగుల పూర్ణచందర్, బిక్కుమల్ల రమేష్, చల్లా రాము, డాక్టర్ జె గంగాసాగర్, చోలేటి నరేష్, వజినపల్లి శ్రీనివాస్, చదరాల శ్రీనివాస్, రేమిడి శ్రీనివాస్, గాంధీ, జితేందర్ రెడ్డి, గంట సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ పెట్టుకుంటే ప్రాణాలు
# కోల్పోయేవాడు కాదు: ఎస్ఐ మహేందర్ రెడ్డి



**తొర్రూర్ జూన్ 14 (వుదయం ప్రతినిధి);**

హెల్మెట్ ధరించి ఉంటే యువకుడు ప్రాణాలు కోల్పోయేవాడు కాదని తొర్రూర్ ఎస్ఐ మహేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తూర్ గ్రామానికి చెందిన జడల నవీన్ (34) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తూర్ గ్రామానికి చెందిన జడల నవీన్ తన మోటార్ సైకిల్ (TS26B0830) పై సొంత పనిమీద తొర్రూర్ వచ్చి, పని ముగించుకుని తిరిగి గ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో అన్నారం రోడ్డులోని కెనాల్ సమీపంలో ఎదురుగా వస్తున్న హెచ్‌పీసీఎల్ పెట్రోల్ ట్యాంకర్ (TG29T8333) అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ మోటార్ సైకిల్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో నవీన్ రోడ్డుపై పడిపోయి తలకు, కుడికాలుకు మరియు శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలు కావడంతో ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. మృతుడి భార్య జడల స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్యాంకర్ డ్రైవర్ బొడ్డు నరేష్ (టేకుమట్ల, సూర్యాపేట జిల్లా) పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ మహేందర్ రెడ్డి తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వేగ నియంత్రణ పాటించాలని ఎస్ఐ సూచించారు.

## జగదీష్ రెడ్డితో బెలిదే శ్రీనివాసులు భేటీ



**సూర్యాపేట, జూన్:14 వుదయం ప్రతినిధి**

సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ కొత్త అధ్యక్షులుగా ఎన్నికైన బెలిదే శ్రీనివాసులు ఆదివారం మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం, ఆర్యవైశ్య మహాసభ నాయకులతో కలిసి శ్రీనివాసులు జగదీష్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి, ఆర్యవైశ్య సంఘం తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తమ సంపూర్ణ సహకారం ఉంటుందని, సమాజ సంక్షేమ కార్యక్రమాల్లో కలిసి పనిచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.జగదీష్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్యవైశ్య సంఘం విజయవంతంగా ఎన్నికలు నిర్వహించుకొని కొత్త కమిటీని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని, సంఘం ఆధ్వర్యంలో విద్య, వైద్య, సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు ఉప్పల ఆనంద్, బండారు రాజా, చల్లా లక్ష్మీకాంత్, బొమ్మిడి అశోక్, బిక్కుమళ్ల కృష్ణ, మిట్టపల్లి రమేష్, ఉప్పల శ్రవణ్, పసుపర్తి కృష్ణమూర్తి, బొల్లం సురేష్, కందిబండ ఉమామహేశ్వర రావు, సోమ ప్రవీణ్,

సోమ వెంకటేశ్వర్లు, దోగుపర్తి ప్రవీణ్, బెలిదె అంజయ్య, గోపారపు రాజు, కుంచపర్తి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## పరకాల వంద పడకల ఆసుపత్రి ముందు ఖాళీ స్థలం కబ్జా?

**ఆస్పత్రి ప్రారంభానికి ముందే వెలిసిన దుకాణాలు.**

**మౌనం వహిస్తున్న అధికారులు.**

**పరకాల జూన్ 14 (వుదయం ప్రతినిధి):**




పరకాల పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్మించిన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఇంకా అధికారికంగా ప్రారంభం కాకముందే వివాదాల్లో చిక్కుకుంటోంది. ఆసుపత్రి ప్రధాన ప్రవేశ ద్వారం ఎదుట ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలంలో అక్రమ నిర్మాణాలు వెలిసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రజా అవసరాల దృష్ట్యా ఆసుపత్రి పరిసర ప్రాంతాలను విశాలంగా ఉంచాల్సి ఉండగా, కొందరు వ్యక్తులు ఖాళీ స్థలాన్ని ఆక్రమించి దుకాణాల నిర్మాణాలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఆసుపత్రి ప్రారంభోత్సవం జరగకముందే ఆ ప్రాంతంలో దుకాణాల ప్రారంభోత్సవాలు జరుగుతుండడం పలు అనుమానాలకు తావిస్తోంది.

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ బాధ్యత కలిగిన సంబంధిత శాఖల అధికారులు ఈ వ్యవహారంపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు దారితీస్తోంది. కబ్జా ఆరోపణలు వెలువడుతున్నప్పటికీ అధికారులు మౌనం వహించడం వెనుక కారణాలేమిటన్న ప్రశ్నలు స్థానిక ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.ఆసుపత్రికి వచ్చే రోగులు, అంబులెన్స్‌ల రాకపోకలకు భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రెవెన్యూ, మున్సిపల్ మరియు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టి, ప్రభుత్వ స్థలాలపై జరిగిన ఆక్రమణలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజల ఆరోగ్యానికి కేంద్రబిందువుగా నిలవాల్సిన వంద పడకల ఆసుపత్రి ప్రారంభానికి ముందే ఇటువంటి వివాదాలు చోటుచేసుకోవడం విచారకరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**భూపాలపల్లి జూన్ 14 (వుదయం విలేకరి)**



రక్తదానం మరొకరికి ప్రాణదానం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం ఐటీ మాస్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రక్తదానం అత్యున్నతమైన మానవతా సేవ అని అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రమాద బాధితులు,శస్త్రచికిత్సలు చేయించుకునే రోగులు,గర్భిణీలు మరియు ఇతర రోగులకు రక్తం ఎంతో అవసరమవుతుందని పేర్కొన్నారు.ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రక్తదానం వల్ల దాత ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదని,నిర్దిష్ట వ్యవధిలో రక్తదానం చేయడం ద్వారా సమాజానికి అమూల్యమైన సేవ చేసిన వారవుతారని తెలిపారు.యువత సామాజిక బాధ్యతతో రక్తదాన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని మానవత్వాన్ని చాటాలని సూచించారు.భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీని ఏర్పాటు చేశామని ఆరు నెలల్లో పూర్తవుతుందని తెలిపారు.అనంతరం రక్తం దానం చేసిన దాతలకు సర్టిఫికెట్లు అందజేశారు

.రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులు వేముల శంకర్ ను ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,స్థానిక ప్రజాప్రతినిధులు,ఐటీ మాస్టర్ సభ్యులు,యువకులు,రక్తదాతలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన పాడి గేదెలు

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే**

**భూపాలపల్లి (మొగుళ్లపల్లి ) జూన్ 14(వుదయం విలేకరి)**

భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన ఆరుగురి రైతుల ఏడు పాడి గేదెలు విద్యుత్ షాక్ తో మృతి చెందినవి. విషయాన్ని తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదివారం సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించినారు.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వలన పాడి గేదెలు మృతి చెందినవని విద్యుత్ స్తంభాలా లైన్లు భూమికి దగ్గరలో ఉండటం వలన ఈ సంఘటన జరిగిందని విద్యుత్ స్తంభాల మధ్య మిడిల్ పోల్స్ వేయాలని విద్యుత్ అధికారులకు సూచించడం జరిగింది. జరిగినటువంటి సంఘటన చాలా బాధాకరమని ఇది పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు సూచించారు.జరిగిన సంఘటనని నార్తర్న పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సిఎండి కు తెలియజేశానని ఎమ్మెల్యే తెలిపారు.నష్టపోయిన రైతులకు ప్రభుత్వం (విద్యుత్ సంస్థ) నుండి నష్టపరిహారం అందిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## వర్షాకాలం.. ముందస్తు చర్యలపై 'వెబెక్స్' సమీక్ష

మహబూబ్ నగర్ జూన్14
(వుదయం ప్రతినిధి)




జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదివారం వెబెక్స్ ద్వారాసమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆర్.డి.ఓ, డి.ఆర్.డి.ఓ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, మిషన్ భగీరథ శాఖల ఎస్ ఈ ,డి ఈ, ఈ ఈ ,ఏ ఈలు, ఎం.పి.డి ఓ.లు, తహశీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. సమావేశంలో మండల స్థాయిలో తహసిల్దార్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ఆఫీసర్ అధికారిగా వ్యవహరిస్తారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు జారీ చేశారు. మండల స్థాయిలో గల లైన్ డిపార్ట్మెంట్ అధికారులు మండల స్థాయి డిజాస్టర్ అధికారి సోమవారం మండల స్థాయిలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకొని, గత సంవత్సరములో ఏమైనా సమస్యలు ఏర్పడినవి వాటిని ఏ విధంగా పరిష్కారం చేసుకున్నాం, ఈ సంవత్సరము సమస్యలు వస్తే ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలి అనేవి చర్చించుకుని, ఏ సమస్యలు వచ్చినా పరిష్కారం చేయాలని సూచించారు. మండల స్థాయి అధికారులు గ్రామస్థాయి అధికారులు వర్షాకాలంలో ప్రజలకు తగు జాగ్రత్తలు విషయంలో వారి యొక్క కాంటాక్ట్ నెంబర్ లో ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి రెండు రోజులకు ఒకసారి గ్రామస్థాయిలో టామ్ టామ్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని,తహశీల్దార్ ఎం.పి. డి.ఓ.లు గ్రామాల్లో గజ ఈతగాళ్లు ఎంతమంది ఉన్నారు వారి పేర్లు వారి ఫోన్ నెంబర్ల తో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా ఏదైనా అనుకోకుండా సంఘటనలు జరిగితే తక్షణమే వారి సహాయం తీసుకొని ప్రాణ నష్టం జరగకుండా చూసుకునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో రోడ్డుమీద వర్షపు నీరు ప్రవహించే ప్రదేశం, కాజ్వే మీద వెళ్లే ప్రదేశం గుర్తించుకొని ప్రజలకు తగు జాగ్రత్తలు కల్పించాలని అన్నారు గ్రామాల్లో గల విద్యుత్ స్తంభాలు వైర్లు ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులు గ్రామాల్లో పర్యటించి పరిష్కారి పరిష్కారం చేసే విధంగా తహశీల్దార్ లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ,రేపటినుండి పాఠశాలలు ప్రారంభం కానున్నందున, పరిసరాలను ఎం.పి. డి.ఓ.లు పారిశుద్ధ కార్మికుల తో శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు . వర్షాకాలం దృష్ట్యా మండల స్థాయిలో ఎంపీడీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని, గ్రామ స్థాయి నుండి ఏమైనా సమాచారం వస్తే వాటిని మండల స్థాయి, డివిజన్ స్థాయి అధికారులకు త్వరగా సమాచారం అందించేందుకు వీలుంటుందని, సమస్య త్వరగా పరిష్కరించే అవకాశం ఉంటుందని అన్నారు. మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ,నిర్లక్ష్యం వహించే అధికారులకు శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.




## ఆర్టీసీ బస్సులు ఆపాలని ప్రయాణికులు ఆగ్రహం

మెదక్ జిల్లా జూన్14
(వుదయం ప్రతినిధి
)నిజాంపేట మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సులు పాత బస్టాండ్ సమీపంలో ఆపకపోవడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పాత బస్టాండ్ కొత్త బస్టాండ్ వద్ద బస్సులు ఆపేయవని 765 డీజి రోడ్డు పనులు పూర్తయినందున ఎక్స్ ప్రెస్,ఆర్డినరీ బస్సులు ఆపడం లేదని ప్రయాణికులు ఆదివారం బస్ డ్రైవర్ తో గొడవకు దిగారు. గతంలో రెండు స్టాపులు ఉండేవని రెండు స్టాపులు వద్ద బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు

## తడిసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి!

- రైతులు అధైర్యపడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది జిల్లాకలెక్టర్

నాగర్ కర్నూల్ జూన్ 14
(వుదయం బ్యూరో )



ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాలకు వరి కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ఎక్కువ కాలం నిల్వ ఉంచకుండా వెంటనే బాయిలర్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లా లోని అచ్చంపేట నియోజకవర్గం పెద్దాపూర్, లక్ష్మాపూర్ గ్రామాల్లో ఐకేపీ, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆదివారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ధాన్యం నిల్వలు, తేమ శాతం, తూకం, హమాలీల ఏర్పాటు, రవాణా సదుపాయాలు, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు.వర్షాల కారణంగా ధాన్యం నాణ్యత దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే అదనపు టార్పాలిన్లు, కవర్లు ఏర్పాటు చేయాలని సివిల్ సప్లైస్, ఐకేపీ, మెప్మా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించి, రైతులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.రైతులతో సమావేశమైన కలెక్టర్ వారి ఆందోళనలు విన్నారు. "ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదు" అని ధైర్యం చెప్పారు. కొనుగోలు ప్రక్రియలో జాప్యాలు, అవకతవకలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.యూరియా కొరత ఉండదు - ఆన్‌లైన్‌లో సరఫరా ఈ వర్షాకాల సీజన్‌కు యూరియా కొరత రాకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ హామీ ఇచ్చారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఆన్‌లైన్ విధానంలోనే యూరియా పంపిణీ జరిగేలా వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోందని, అవసరమైన నిల్వలను ముందుగానే సమకూర్చుతామని తెలిపారు.విత్తనాలు, ఎరువులు, సాగు సలహాలు రైతులకు గ్రామ స్థాయిలో అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పునరుద్ఘాటించారు.ఈ పర్యటనలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నరసింహా రావు, ఉప్పునంతల తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ, మార్కెటింగ్, సివిల్ సప్లైస్, ఐకేపీ, మెప్మా అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పాంచజన్యంతో దూసుకుపోతున్న టిఆర్ఎస్

రాష్ట్ర పరిశీలకుడు శ్రీనివాసరావు
నారాయణపేట టౌన్
జూన్14(వుదయం ప్రతినిధి)
ఇటీవలే కల్వకుంట్ల కవిత నాయకత్వంలో ఏర్పడిన టి ఆర్ ఎస్ పార్టీ పాంచజన్య సూత్రంతో దూసుకుపోతున్నదని ఆపార్టీ పరిశీలకుడు పుల్లూరు శ్రీనివాసరావు,జిల్లా అధ్యక్షుడు గావినోళ్ల శ్రీనివాస్ అన్నారు.ఆదివారం నారాయణపేట జిల్లా, దామర్‌గిద్ద మండలం, కాందేన్పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్, రాష్ట్ర పార్టీ పరిశీలకులు పుల్లూరు శ్రీనివాస్ రావు, దామర్‌గిద్ద మండల అధ్యక్షులు నర్సింహా రెడ్డి, ఆశన్‌పల్లి నారాయణ రెడ్డి, ఆశన్‌పల్లి రమేష్, కాందేన్పల్లి మాజీ ఎంపీటీసీ జి. శ్రీనివాస్ గౌడ్, నరహరి, మెట్టు నర్సింహా, గవినోళ్ల జనార్ధన్, వెంకట్రాములు గౌడ్ మాట్లాడుతూ పాంచజన్యం కార్యక్రమం ద్వారా తెలంగా ణ రాష్ట్రంలో ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు సంక్షే మం, నిరుద్యోగ సమస్యల పరిష్కారం, యువతకు ఉపాధి అవకాశాలు, సామా జిక న్యాయం, మహిళా అభి వృద్ధి వంటి అంశాలతో పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు అభివృ ద్ధి చెందాలన్నదే పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు కల్వకుంట్ల కవిత నాయకత్వానికి అండగా నిలవాలని, ఆమెను ముఖ్య మంత్రిగా చేసే వరకు పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.
అలాగే నారాయణపేట జిల్లా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చేందుకు చర్యలు చేపడ తామని నాయకులు తెలి పారు.వర్షం కారణంగా ఈరో జు కాందేన్పల్లి గ్రామంలో నిర్వహించాల్సిన పార్టీజెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగింద ని తెలిపారు. త్వరలోనే కొత్త తేదీని ప్రకటించి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని నాయకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,నాయకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వనపర్తిలో ధాన్యం సేకరణ పూర్తి

వనపర్తి ,జూన్ 14
(వుదయం ప్రతినిధి)



జిల్లాలో ముగింపు దశకు చేరుకున్న ప్రొక్యూర్మెంట్ ప్రక్రియ రాష్ట్రవ్యాప్త ధాన్య సేకరణలో 12వ స్థానంలో వనపర్తి మొదటిసారిగా 42 గోడౌన్లలో నిల్వ సౌకర్యం; డిఫాల్ట్ మిల్లర్లపై లీగల్ యాక్షన్ నాణ్యతా ప్రమాణాల (FAQ) మేరకే తరుగు కటింగ్.. తప్పుడు ఆరోపణలను నమ్మొద్దు వనపర్తి జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ విజయవంతంగా ముగింపు దశకు చేరుకుందని, ఎదురైన అన్ని రకాల సవాళ్లను అధిగమిస్తూ రికార్డు స్థాయిలో కొనుగోళ్లు పూర్తి చేశామని వనపర్తి జిల్లా సివిల్ సప్లైస్ అధికారి కాశి విశ్వనాథ్ స్పష్టం చేశారు. ఆదివారం ఐ డి ఓ సి లోని జిల్లా పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన ధాన్యం కొనుగోళ్ల పురోగతి మరియు ఎదురైన సమస్యలపై పూర్తి వివరాలను వెల్లడించారు. జిల్లాలో ఈ రబీ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ దాదాపు ముగింపు దశకు చేరుకుందని, ఇప్పటివరకు మొత్తం 2 లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా పౌరసరఫరాల అధికారి (డీఎస్ఓ) కాశి విశ్వనాథ్ తెలిపారు. రాబోయే రెండు మూడు రోజుల్లో, అంటే సోమవారం నాటికి ఈ కొనుగోలు ప్రక్రియను వంద శాతం సకాలంలో పూర్తి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్య సేకరణలో వనపర్తి జిల్లా ప్రస్తుతం 12వ స్థానంలో ఉందన్నారు. యాదాద్రి, సిద్దిపేట, జనగాం వంటి జిల్లాలు ఇంకా భారీగా సేకరించాల్సి ఉండగా.. వనపర్తి జిల్లాలోనే అత్యంత వేగంగా ప్రక్రియ ముగుస్తోందని వివరించారు.

**42 గోడౌన్ల ఏర్పాటు**

ఈసారి జిల్లాలో ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళ్లామని, హిస్టరీలో మొదటిసారిగా 42 గోడౌన్లను నిల్వ కేంద్రాలుగా వినియోగించుకున్నామని డీఎస్ఓ తెలిపారు. ఎవరైతే డిఫాల్ట్ మిల్లర్లు ఉన్నారో, వారిని నిల్వ పాయింట్లుగా మార్చి.. పౌరసరఫరాల సంస్థ (CSC) సిబ్బందిని నియమించి, స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ (SWC) ద్వారా పర్యవేక్షించామన్నారు. జి **లేట్ హార్వెస్టింగ్ మరియు రవాణా సవాళ్లు:**

గత ఏడాదితో పోలిస్తే ఈసారి 20 రోజులు 'లేట్ హార్వెస్టింగ్' (పంట ఆలస్యంగా రావడం) జరిగిందని తెలిపారు. గతంలో మే 5 నుంచే పంట రాగా, ఈసారి మే 24న మొదటి బండి లోడ్ అయిందన్నారు. వ్యవసాయ శాఖ (DAO) నివేదికల ఆధారంగానే కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేశామని, ఏప్రిల్ నెలలోనే అధికారులకు శిక్షణ పూర్తి చేశామని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం 8:30 నుండి 10 గంటల వరకు వెబెక్స్ ద్వారా తహసిల్దార్లు, ఏపీఎం లు, సీఈఓ లు, మిల్లర్లు, కాంట్రాక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ క్షేత్రస్థాయి సమస్యలను ఎప్పటికప్పుడు రెక్టిఫై చేశామని చెప్పారు. అన్ లోడింగ్ పాయింట్ల వద్ద సమస్యలు తలెత్తకుండా అదనపు వాహనాలను రంగంలోకి దించి రవాణాను వేగవంతం చేశామన్నారు. ఒకే వెహికల్ నెంబర్‌పై రెండు మూడు చోట్ల టెండర్లు వేశారనే ఆరోపణలపై DTOతో పూర్తి విచారణ జరిపించామని స్పష్టం చేశారు.

**గన్నీ బ్యాగుల కొరతపై స్పష్టత**

గన్నీ బ్యాగుల కొరతపై వస్తున్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. మార్క్‌ఫెడ్ (Markfed) ఆధ్వర్యంలో జరిగిన మక్కల (మొక్కజొన్న) కొనుగోళ్ల కోసం లారీలు, గన్నీ బ్యాగులు డైవర్ట్ కావడం వల్లే కొంత గందరగోళం జరిగిందని, దానికి సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. మార్కెట్ శాఖ మరియు మార్క్‌ఫెడ్ డీఎం మొక్కల కొనుగోలు ప్రక్రియ చూసుకున్నారని డిఎస్ఓ తెలియజేశారు

**తరుగు మరియు రైతుల అపోహలు**

సాధారణంగా 100 కిలోల ధాన్యానికి 68 కిలోల బియ్యం రికవరీ ఇవ్వాల్సి ఉంటుందని, తాలు పర్సంటేజ్ ఎక్కువగా ఉన్నప్పుడే మిల్లర్లు తరుగు డిమాండ్ చేస్తారని వివరించారు. అయినప్పటికీ, సెంటర్ ఇన్చార్జిలు, మీడియా మిత్రులు మరియు రైతుల నుంచి ఫిర్యాదులు రాగానే ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను క్షేత్రస్థాయికి పంపి, మిల్లర్లతో మాట్లాడి సమస్యలను పరిష్కరించామని, బలవంతంగానైనా ధాన్యం దించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. చివరగా, 2023 యాక్షన్ ప్యాడీకి సంబంధించిన కొందరు మిల్లర్లు కోర్టు మెట్లు ఎక్కినందున కోర్టు పరిధిలో కలవు , వాటిని డీఎం csc పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.బసవేశ్వర రైస్ మిల్‌కు సంబంధించి, ధాన్యం సేకరణ ప్రక్రియ చివరి దశలో ఉండగా, సంబంధిత మిల్లు యాజమాన్యం ధాన్యం సేకరణకు అంగీకరించిన నేపథ్యంలో,
రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వ నిబంధనల మేరకు దాన్యం దిగుమతి చేయడం జరిగిందని తెలిపారు.



## నేడే బడి గంట.. సర్వం సిద్ధం!

- తొలిరోజే వెంటాడుతున్న అమావాస్య భయం
- సెంటిమెంట్ల నడుమ సందిగ్ధంలో తల్లిదండ్రులు.. బుధవారం నుంచే పంపేలా ప్లాన్?

గద్వాల జూన్ 14 (వుదయం బ్యూరో)
బడి ఈడు పిల్లలు నేటి నుంచి మళ్లీ పాఠశాలల బాట పట్టనున్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా పొడిగించిన వేసవి సెలవులు ముగియడంతో సోమవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. విద్యాశాఖ ఇప్పటికే కొత్త విద్యా సంవత్సరానికి అవసరమైన సర్వసన్నద్ధత పూర్తి చేసింది. అయితే, విద్యాసంస్థలు తెరిచే తొలిరోజే 'అమావాస్య' కావడం ఇప్పుడు తల్లిదండ్రులను కలవరపెడుతోంది. జ్యోతిష్య నమ్మకాల ప్రకారం అమావాస్య రోజున చదువులు ప్రారంభించడం మంచిది కాదన్న భావనతో కొందరు వెనకడుగు వేస్తున్నారు. సోమవారం అమావాస్య, మంగళవారం సెంటిమెంట్ల కారణంగా.. నేరుగా బుధవారం నుంచే పిల్లలను స్కూళ్లకు పంపాలని చాలామంది తల్లిదండ్రులు డిసైడ్ అయ్యారు. కాగా, ఎండలు ఇంకా మండుతుండటంతో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా స్కూళ్లలో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలని అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## రక్తదాతలకు ఘన సన్మానం!



సంగారెడ్డి వుదయం.
ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా సదాశివపేట వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులు,56 సార్లు రక్తదానం చేసి సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న శివశ్రీ బత్తుల అనిల్ కుమార్ ను ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా సమాజ అధ్యక్షులు గంధిగా రాజు మాట్లాడుతూ, "రక్తదానం - మహాదానం" అని పేర్కొన్నారు. మన ఒక్క రక్తదానం ద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని, రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా సేవలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.
కార్యనిర్వాహక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాశ్ మాట్లాడుతూ, ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాతలందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. మరింత మంది రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలని ఆకాంక్షించారు. "మీ రక్తపు చుక్క - ఎవరికో జీవన దీపం" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ వీరు మహేందర్ , కశెట్టి రమేష్ , షాబాద్ వీరన్న , తాటికొండ నాగనాథ్ పాండురంగారెడ్డి బోనగిరి రమేష్ తదితరులు పాల్గొని శివశ్రీ బత్తుల అనిల్ కుమార్ గారిని ఘనంగా సన్మానించారు.

## కోహీర్ మండల అధ్యక్షులు గ సువర్ణ గారు ఎన్నిక

కోహీర్ జూన్ 14
(వుదయం ప్రతినిధి )



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కోహిర్ మండల/టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుల నియామక ప్రతిపాదనలు ఆమోదింప్ప జేశారు .. కోహీర్ మండల అధ్యక్షులుగా చింతల్ గట్టు గ్రామానికి చెందిన టి సువర్ణ ఎన్నుకోబడ్డారు.కోహీర్ టౌన్ ప్రెసిడెంట్ గా ఎండి ముజఫర్ హుస్సేన్ ఎన్నుకోబడ్డారు. కాంగ్రెస్ పార్టీ సభ్యులు కోహీర్ మండలం అధ్యక్షులు ఎన్నుకోబడిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తారు. కాంగ్రెస్ పార్టీ నూతనంగా ఎన్నికైన కోహీర్ మండల సువర్ణ అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మకం ఉంచి పదవులు కట్టబెట్టినందు కృతజ్ఞతలు తెలియజేసారు మాపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ప్రజలకు ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి సంక్షేమ పథకాలు అందిస్తామని తమపై నమ్మకం ఉంచి పార్టీ అధ్యక్షులుగా టౌన్ అధ్యక్షులుగా నియమించినందుకు ఎమ్మెల్సీమహేష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కొత్త పథకానికి శ్రీకారం చుట్టిన తెలంగాణ ప్రభుత్వం

- వికారాబాద్ జిల్లాలతో
- పాటు మరో నాలుగు జిల్లాల అమలు
- నేటి నుంచి పథకం ప్రారంభం
- 1.44 లక్షల మందికి లబ్ధి

వికారాబాద్ జూన్ 14
వుదయం బ్యూరో)



జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఉచిత బ్రేక్‌ఫాస్ట్ అందించే ప్రతిష్ఠాత్మక పథకానికి జూన్ 15న ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. తొలి విడతగా 1,302 విద్యాసంస్థల్లో 1,44,610 మంది విద్యార్థులకు వారంలో ఆరు రోజులు పౌష్టికాహారం అందజేస్తారు. కొత్త విద్యా సంవత్సరంలో ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల మంది విద్యార్థులకు విస్తరించనున్నారు. ఇందుకోసం రూ.720 కోట్లు కేటాయించగా.. రూ.299.90 కోట్లతో 39 కేంద్రీకృత కిచెన్లను నిర్మిస్తున్నారు. దీంతో పాటు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే 1.70 లక్షల మంది ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా విస్తరిస్తున్నారు.బ్రేక్‌ఫాస్ట్ పథకానికి శ్రీకారం చుట్టనున్న తెలంగాణ ప్రభుత్వం
దోసె, ఇడ్లీ, పూరీలతో రోజుకో మెనూరూ.720 కోట్ల బడ్జెట్‌తో 22 లక్షల మంది విద్యార్థులకు పౌష్టికాహారంవిద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి భరోసానిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ఉచిత బ్రేక్‌ఫాస్ట్ పథకానికి ఈ నెల 15న శ్రీకారం చుట్టనుంది. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను విద్యాశాఖ ఇప్పటికే పూర్తి చేసింది. తొలి విడత కింద రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1302 విద్యాసంస్థలను ఎంపిక చేశారు. ఇందులో 1,269 ప్రభుత్వ పాఠశాలలు, 33 జూనియర్ కాలేజీలు ఉన్నాయి. ప్రారంభంలో ఈ పాఠశాలల్లోని 1,44,610 మంది విద్యార్థులకు వారంలో ఆదివారం మినహా మిగిలిన ఆరు రోజులు రుచికరమైన, పౌష్టిక విలువలతో కూడిన అల్పాహారాన్ని అందించనున్నారు.ఈ అల్పాహార పథకాన్ని శాస్త్రీయంగా, పరిశుభ్రమైన వాతావరణంలో అమలు చేయడానికి ప్రభుత్వం సెంట్రలైజ్డ్ కిచెన్ల విధానాన్ని ఎంచుకుంది. కొత్త విద్యా సంవత్సరంలోగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు ఈ పథకాన్ని విడతల వారీగా విస్తరించనున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 39 చోట్ల మోడ్రన్ కిచెన్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.299.90 కోట్ల వ్యయంతో అంచనాలు సిద్ధం చేసింది. ఇందులో ఇప్పటికే ఉన్న 7 కిచెన్లను అత్యాధునికంగా అప్‌గ్రేడ్ చేస్తూ మిగిలిన 32 కిచెన్లను కొత్తగా నిర్మించనున్నారు. ఈ నిర్మాణ వ్యయంలో ప్రభుత్వం తన వాటాగా 70 శాతం నిధులను భరిస్తుండగా.. మిగిలిన 30 శాతం మొత్తాన్ని భాగస్వామ్య స్వచ్ఛంద సంస్థలు సమకూరుస్తాయి. ఇందులో అల్పాహారానికి రూ.540 కోట్లు, విద్యార్థులకు పాలు అందించేందుకు రూ.180 కోట్లు కేటాయించారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూ.56 కోట్లు కేటాయించడం గమనార్హం. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారంలో మూడు రోజులు పాలు రాగి జావ అందించనున్నారు. ఇందులో ప్రీప్రైమరీ నుంచి 5వ తరగతి వరకు 75 మి.లీ., ఆపై తరగతుల వారికి 100 మి.లీ. చొప్పున పంపిణీ చేస్తారు. మొదటి విడతలో ఈ పథక నిర్వహణ బాధ్యతలను హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ట్రస్ట్, మన్నా ట్రస్ట్‌లకు అప్పగించారు. హరే కృష్ణ మూమెంట్ సంస్థ వికారాబాద్, నారాయణపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లోని 1,162 పాఠశాలలతో పాటు 21 జూనియర్ కళాశాలల్లో ఈ పథకాన్ని అమలు చేస్తుంది. మన్నా ట్రస్ట్ సంస్థ హైదరాబాద్, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాల్లోని 107 పాఠశాలలు, 12 కళాశాలల్లో బాధ్యతలు నిర్వహిస్తుంది. దీంతో పాటు ఇప్పటివరకు కేవలం పాఠశాలలకే పరిమితమైన మధ్యాహ్న భోజన పథకాన్ని ఇకపై ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు కూడా విస్తరించాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సోమవారం నుంచే 33 కళాశాలల్లో ఇది ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 430 ప్రభుత్వ కళాశాలల్లోని 1.70 లక్షల మంది విద్యార్థులకు త్వరలోనే ఈ మధ్యాహ్న భోజనం వర్తింపజేయనున్నారు.ఇప్పటికే పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిన అధికారిక మెనూ ప్రకారం.. సోమవారం రోజు దోసెచట్నీ/సాంబారు, మంగళవారం మిల్లెట్ ఇడ్లీసాంబారు, బుధవారం పూరీమిక్స్‌డ్ వెజిటబుల్ కుర్మా, గురువారం బోండాచట్నీ, శుక్రవారం ఇడ్లీసాంబారు, శనివారం ఉప్మాచట్నీ/సాంబారు అందించనున్నారు. వయసును బట్టి ఉప్మాను 150 గ్రాముల నుండి 200 గ్రాముల పరిమాణంలో వడ్డించనున్నారు.

## అలరించిన వీరబ్రహ్మేంద్ర భజనలు

భక్తి భజన పోటీల్లో పాల్గొని ప్రశంసలు అందుకున్న వీరబ్రహ్మేంద్ర భజన బృందం



వెల్దండ జూన్ 14 (వు దయం)
కడప జిల్లా బనగానిపల్లిలో వెలసిన శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మటంలో నిర్వహించిన భక్తి భజన పోటీల్లో వెల్దండ మండలం నుండి పాల్గొన్న వీరబ్రహ్మేంద్ర భజన మండలి సభ్యులు పలు కీర్తనలు ఆలపించారు ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ప్రశంసించి అభినందించారు భజన బృందం సభ్యులు రామాచారి, బాలయ్య, నాగయ్య, బాలస్వామి, కృష్ణయ్య,, మిర్యాల పద్మ, కమల, బాలమ్మ, సాయి ప్రణీత వాద్య బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మనస్థాపంతో వృద్ధుడి ఆత్మహత్య..

మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి
నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి, వయస్సు 72 సంవత్సరాలు తన పాత ఇంటిలో దూలానికి దోతి సహాయంతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి వద్ద లభించిన సూసైడ్ నోట్‌లో తాను మద్య పానానికి బానిసై కుటుంబాన్ని సంతోషంగా ఉంచలేక మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తన మరణానికి ఎవరూ బాధ్యులు కారని వ్రాసుకున్నాడు.
మృతుడి భార్య బాలమణి ఫిర్యాదు మేరకు నిజాంపేట యస్ ఐ రాజేష్ కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వైద్య శిబిరాలు అభినందనీయం



ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గూడెం మహిపాల్ రెడ్డి
పటాన్చెరు (వుదయం):
పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ముత్తంగి పరిధిలోని బతుకమ్మ ఘాట్ వద్ద లావణ్య పద్మావతి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరాల ద్వారా ప్రజలకు ఆరోగ్య పరీక్షలు, వైద్యుల సలహాలు, అవసరమైన మందులు ఉచితంగా అందడం వల్ల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, భవిష్యత్తులో కూడా మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, మేరాజ్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి, సందీప్, సురేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# నరకకూపంగా కొత్త రూముల కాలనీ

- మురుగు నీటిలోనే కాపురం. అడుగు తీసి అడుగు వేయలేని వైనం! అయిజ మండలం వెంకటాపూర్ గ్రామస్థుల జలయాతన!
- చినుకు పడితే జలదిగ్బంధం.. రోగాల బారిన పడుతున్న చిన్నారులు, వృద్ధులు! 'ఓట్లప్పుడు వస్తారు.. సమస్యలొస్తే మొహం చాటేస్తారు'.. అధికారులపై కాలనీవాసుల నిప్పులు!



**అయిజ, జూన్ 14 (వుదయం కరస్పాండెంట్)**
అధికారిక రికార్డుల్లో అదో గ్రామం.. కానీ క్షేత్రస్థాయిలో చూస్తే అదో నరకద్వారం! పాలకులు మారుతున్నారు, ఏళ్లు గడుస్తున్నాయి.. కానీ ఆ కాలనీ తలరాత మాత్రం మారడం లేదు. 'స్వచ్ఛ భారత్', 'పల్లె ప్రగతి' అంటూ పాలకులు వేదికలపై చెప్పే కాగితపు కాకమ్మ కబుర్లకు, ఇక్కడి దారుణ పరిస్థితులకు అస్సలు పొంతనే లేదు. చిన్నపాటి వర్షం పడితే చాలు.. ఆ కాలనీ మొత్తం మురుగు సరస్సుగా మారుతోంది. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం వెంకటాపూర్ గ్రామ పరిధిలోని కొత్త రూముల కాలనీ ప్రజలు అనుభవిస్తున్న జలయాతనపై 'ప్రత్యేక కథనం'.

**ఇళ్లు ఉన్నాయా? చెరువులు ఉన్నాయా?**
కొత్త రూముల కాలనీలో అడుగుపెడితే రోడ్లు ఎక్కడున్నాయో, మురుగు కాలువలు ఎక్కడున్నాయో వెతుక్కోవాల్సిన దుస్థితి నెలకొంది. అసలు డ్రైనేజీ అనే వ్యవస్థే లేకపోవడంతో, వర్షపు నీరంతా మురుగుతో కలిసి ఇళ్ల మధ్యలోనే నిలిచిపోతోంది. నీరు బయటకు వెళ్లే దారి లేక కాలనీ మొత్తం జల దిగ్బంధంలో చిక్కుకుంది. మోకాళ్లోతు మురుగు నీటిలోనే స్థానికులు నిత్యం నరకప్రాయంగా జీవనం సాగిస్తున్నారు. అత్యవసరంగా బయటకు వెళ్లాలన్నా, చిన్నపిల్లలు బడికి వెళ్లాలన్నా ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తోందని స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు.

**అధికారుల 'నిమ్మకు నీరెత్తినట్లు' వైఖరి!**
సమస్యపై స్థానిక పంచాయతీ అధికారులకు, మండల అధికారులకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా లాభం లేకుండా పోయింది. అధికారులు ఏనాడూ ఈ కాలనీ వైపు కన్నెత్తి కూడా చూడలేదని కాలనీవాసులు మండిపడుతున్నారు. "ఓట్ల కోసం చేతులు జోడించి వచ్చే నాయకులు.. గెలిచాక మా బతుకులను మురుగు నీటిలో ముంచేస్తున్నారు" అంటూ స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**రోగాల కుంపటి.. ప్రాణాంతక ముప్పు!**
రోజుల తరబడి మురుగు నీరు నిల్వ ఉండటంతో కాలనీ మొత్తం దుర్వాసనతో ఊపిరాడకుండా చేస్తోంది. దోమలు, ఈగలు విపరీతంగా పెరిగిపోయి 'కొత్త రూముల కాలనీ కాస్తా 'రోగాల కుంపటి'గా మారింది. ఇప్పటికే కాలనీలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి లక్షణాలతో పలువురు చిన్నారులు, వృద్ధులు మంచాన పడ్డారు. ఏదైనా ప్రాణనష్టం జరగకముందే అధికారులు మేల్కొంటారా? లేక ఇంకా కుంభకర్ణ నిద్రలోనే ఉంటారా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**కలెక్టర్ .. తక్షణమే స్పందించండి!**
ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి, యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. తాత్కాలికంగా నీటిని తోడేసి, కాలనీలో శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి తమ ప్రాణాలను కాపాడాలని వెంకటాపూర్ కొత్త రూముల కాలనీ నివాసులు వేడుకుంటున్నారు.

# ఉమామహేశ్వరుడి సన్నిధిలో కలెక్టర్

## శ్రీ ఉమామహేశ్వర స్వామివారిని దర్శించుకున్న కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు**

**నాగర్ కర్నూల్ జూన్ 14 (వుదయం బ్యూరో)**
జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా లోని అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఉమామహేశ్వర దేవస్థానాన్ని ఆదివారం దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న కలెక్టర్‌కు దేవస్థాన అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం కలెక్టర్ కుటుంబ సమేతంగా స్వామివారు, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక అర్చనలు, అభిషేక పూజల్లో పాల్గొన్నారు.వేద మంత్రోచ్చారణల మధ్య జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం



అభివృద్ధి చెందాలని, జిల్లా అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా అర్చకులు కలెక్టర్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు ఇచ్చారు. శాలువాతో సత్కరించి నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన ఈ క్షేత్రం 'దక్షిణ కాశీ'గా ప్రసిద్ధి చెందిందని, ఏటా వేలాది మంది భక్తులు దర్శించుకుంటారని వివరించారు. దర్శనం అనంతరం కలెక్టర్ ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలను పరిశీలించి భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు."ప్రకృతి అందాలు, ఆధ్యాత్మిక ప్రశాంత, చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచిన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం సందర్శన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది" అని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వట్టిపల్లిలో మూడు పువ్వులు.. ఆరు కాయలుగా మద్యం దందా!

- ఎటు చూసినా విచ్చలవిడిగా బెల్ట్ షాపులు
- నిబంధనలకు నీళ్లు.. మామూళ్ల మత్తులో ఎక్సైజ్, పోలీస్ అధికారులు?
- మహిళలకు తీవ్ర ఇబ్బందులు.. ఆర్థిక సంక్షోభంలో కుటుంబాలు





**వట్టిపల్లి, జూను14 (వుదయం ప్రతినిధి):**
వట్టిపల్లి మండలంలో మద్యం మాఫియా గందరగోళం, చిందరవందరగా మారింది. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ మద్యం దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. మండలంలోని ప్రతి గ్రామంలో మూడు, నాలుగు, ఐదు బెల్ట్ షాపులు వెలిశాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎటు చూసినా బెల్ట్ షాపులే దర్శనమిస్తున్నా, ఎక్సైజ్ మరియు పోలీస్ అధికారులు మాత్రం కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. అధికారులు 'మామూళ్ల' మత్తులో మునిగి తేలుతూ అక్రమ దందాను ప్రోత్సహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రాత్రింబగళ్లు జోరుగా విక్రయాలు..వైన్ షాపుల వేళలతో సంబంధం లేకుండా, రాత్రింబగళ్లు తేడా లేకుండా ఈ బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలోనే ఈ షాపులు ఏర్పాటు చేయడంతో, అక్కడ నిరంతరం మందుబాబులు గుంపులు గుంపులుగా తిష్టవేస్తున్నారు. ఫలితంగా ఆ దారి గుండా వెళ్లాలంటే మహిళలు, కాలేజీ విద్యార్థినులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. వేధింపులు ఎక్కువవడంతో మహిళలు బయటకు రావడానికే జంకుతున్నారు.

ధరల దోపిడీ.. కునారిల్లుతున్న కుటుంబాలు ఈ అక్రమ దందాలో దోపిడీ పర్వం కూడా పరాకాష్టకు చేరింది. అసలే తీవ్ర ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న సామాన్య కుటుంబాలు, ఈ మద్యానికి బానిసలై మరింత కుంగిపోతున్నాయి. వైన్ షాపుల యజమానులు నిబంధనలకు విరుద్ధంగా ప్రతి బాటిల్‌పై రూ. 5 నుండి రూ. 10 అదనంగా వసూలు చేస్తుండగా, బెల్ట్ షాపుల నిర్వాహకులు ఏకంగా రూ. 30 నుండి రూ. 50 వరకు దండుకుంటున్నారు. ఈ విధంగా పేదల రక్తాన్ని తాగుతూ మద్యం మాఫియా కోట్లకు పడగలెత్తుతోంది.

మహిళల ఆగ్రహం:
"అధికారుల అండదండలతోనే ఈ అక్రమ మద్యం వ్యాపారం సాగుతోంది. గ్రామాల్లో ప్రశాంతత కరువైంది. బెల్ట్ షాపుల దగ్గర మందుబాబుల గొడవలతో బతకలేకపోతున్నాం. కుటుంబాలు రోడ్డున పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణం" అని మండల మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తేటతెల్లముగా తెలంగాణలో ఇంత జరుగుతున్నా పోలీస్, ఎక్సైజ్ శాఖలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న 'అసలు' మతలబు ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వట్టిపల్లి మండలంలో బెల్ట్ షాపులను పూర్తిగా రద్దు చేసి, అక్రమ దందాను అరికట్టాలని, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణ స్ఫూర్తితో బీసీ ఉద్యమం!

**– బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం పిలుపు**

**ముషీరాబాద్, జూన్ 14(వుదయం)**
తెలంగాణ ఉద్యమం చూపిన ఐక్యత, చైతన్యం, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని బీసీ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం (BCI) పిలుపునిచ్చింది. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నిర్వహించిన బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం విస్తృత స్థాయి రాష్ట్ర సమావేశం ఘనంగా జరిగింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు హాజరై ఉద్యమ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.ఈ సందర్భంగా బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు చిరంజీవులు మాట్లాడుతూ, బీసీలకు సామాజిక న్యాయం, రాజకీయ ప్రాధాన్యత, ఆర్థిక స్వావలంబన కల్పించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, వనరులపై హక్కు,



బడ్జెట్‌లో వాటా, రాజకీయ అధికారం సాధించడమే లక్ష్యంగా "హిస్సా - ఇజ్జత్ - హుకూమత్" నినాదంతో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.గత ఎనిమిది దశాబ్దాలుగా బీసీ సమాజం ఎదుర్కొంటున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక వివక్షను ప్రస్తావిస్తూ, జనాభాలో అధిక శాతం ఉన్నప్పటికీ బీసీలు అధికార నిర్మాణాల్లో తగిన ప్రాతినిధ్యం పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. .సమావేశానికి కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ ప్రొఫెసర్ బెనర్జీ అధ్యక్షత వహించగా, ప్రొఫెసర్ విజయ్ బాబు, ప్రొఫెసర్ సాయిలు, ప్రొఫెసర్ శ్రీనివాసులు, ప్రొఫెసర్ ప్రసాద్ గౌడ్, ప్రొఫెసర్ వీరస్వామి తదితర మేధావులు పాల్గొని బీసీ ఉద్యమ దిశ, దశ, భవిష్యత్ కార్యాచరణపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల కమిటీల సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. అలాగే బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర కన్వీనర్లుగా చెన్న శ్రీకాంత్, అవ్వారు వేణు, ఎర్రమాడ వెంకన్న, లింగేష్ యాదవ్లకు నియామక పత్రాలు ప్రదానం చేశారు. అదేవిధంగా ప్రొఫెసర్ బెనర్జీని రాష్ట్ర వైస్ చైర్మన్‌గా, ప్రొఫెసర్ విజయ్ బాబును పొలిటికల్ అడ్వైజర్‌గా నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు.సమావేశంలో బీసీ ఉద్యమ విస్తరణ, సంస్థాగత బలోపేతం, సభ్యత్వ నమోదు, భావజాల ప్రచారం, యువతకు శిక్షణా కార్యక్రమాలు, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమ నిర్మాణం, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.తెలంగాణ ఉద్యమం సాధించిన ఫలితాల మాదిరిగానే బీసీ సమాజం కూడా ఐక్యంగా ఉద్యమించి తన హక్కులు, వాటా, అధికారాన్ని సాధించుకోవాలని సమావేశం తీర్మానించింది.

# సర్కారు బడులకు మహర్దశ

- పాఠశాలల ప్రహారిలకు రూ. 2.56 కోట్లు మంజూరు.... పనులు
- తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు ,జూన్ 14 (వుదయం ప్రతినిధి)**
తాండూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ బడులకు మహర్దశ తీసుకొచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు తాండూరు నియోజకవర్గంలోని తాండూరు, తాండూరు మండలం బషీరాబాద్, యాలాల, పెద్దేముల్ కోట్‌పల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రహారీ గోడలను నిర్మించేందుకు ఈ నిధులను మంజూరు చేసినట్లు స్పష్టం చేశారు. మొత్తం 42 పాఠశాలలకు రూ. 50వేలు, రూ.2, రూ.4, రూ. 5, రూ. 7 లక్షల చొప్పున మొత్తం రూ. 2 కోట్ల 56 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు.కాంగ్రెస్



ప్రభుత్వం సర్కారు బడుల బలోపేతానికి పెద్ద పీట వేస్తోందని అన్నారు. ఈ నిధులతో త్వరగా ప్రహారి నిర్మాణ ప్రారంభించేలా చూడాలని ప్రజాప్రతినిధులకుసర్పంచులకు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో పునర్ప్రారంభం అయ్యే లోపు కాంపౌండ్ వాళ్ళు పూర్తయిన పాఠశాలలో ప్రారంభించాలని ప్రతినిధులకు సూచించారు

# పెరుగు రాజన్న కుంటలో కబ్జాదారుల హల్‌చల్



- 15 ఎకరాల భూమి కబ్జా జరిగినట్లు నిర్ధారించిన రెవెన్యూ అధికారులు
- నేను వదిలిపెట్టను " అంటూ బెదిరింపులకు దిగుతున్న ఓ కబ్జాదారు
- హద్దుల నిర్ణయానికి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలి – తీగలకుంటపల్లి గ్రామస్తుల డిమాండ్

**కోహెడ జూన్ 14 (వుదయం ప్రతినిధి)**
కోహెడ మండలంలోని తీగలకుంటపల్లి గ్రామ శివారులో ఉన్న పెరుగు రాజన్న కుంట భూములపై వివాదం మరింత ముదురుతోంది. ఇటీవల నిర్వహించిన సర్వేలో 29 ఎకరాల చెరువు శిఖం భూమిలో 15 ఎకరాల భూమి ఆక్రమణలు జరిగినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించినట్లు గ్రామస్తులు తెలిపారు. అయినప్పటికీ ఓ కబ్జాదారుడు ప్రభుత్వ భూమిని వదిలిపెట్టబోమని, తమకు అనుకూలంగా వ్యవహరించాలని బెదిరింపులకు పాల్పడుతున్నాడనీ ఆరోపిస్తున్నారు.పెరుగు రాజన్న కుంట ప్రభుత్వ ఆస్తి కావడంతో చెరువు పూర్తి స్థాయిలో రక్షణ పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.
సర్వేలో నిర్ధారించిన హద్దుల ప్రకారం వెంటనే సరిహద్దులను గుర్తించి, హద్దు కాలువ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.హద్దుల నిర్ణయ ప్రక్రియ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన పోలీసు బందోబస్తు కల్పించాలని, ఆక్రమణదారుల ఒత్తిళ్లు మరియు బెదిరింపులను అరికట్టాలని రెవెన్యూ , ఇరిగేషన్ అధికారులను గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములను కాపాడడంలో అధికారులు రాజీ పడకుండా చట్టపరమైన చర్యలు తీసుకుని చెరువును పూర్తిగా ఆక్రమణల నుంచి విముక్తి చేయాలని వారు కోరుతున్నారు.

# పెన్నార్ కార్మికులకు 'బి.ఆర్.టి.యు' అండ!





**పెన్నార్ కార్మికులకు అండగా బి ఆర్ టి యు మెరుగైన వేతన ఒప్పందం అందించాం అరచేతిలో స్వర్గం చూపిస్తున్న యూనియన్లను తిప్పికొట్టండి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పెన్నార్ పరిశ్రమ యూనియన్ ఎన్నికల్లో బిఆర్టియు యూనియన్ ని గెలిపించండి**

**పటాన్ చెరు (వుదయం):**
పెన్నార్ పరిశ్రమలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతి కార్మికుడికి అండగా నిలుస్తూ మెరుగైన వేతన ఒప్పందం అందించడంతోపాటు రాబోయే రోజుల్లో మరిన్ని హక్కులు సాధించేందుకు కృషి చేస్తున్న బి ఆర్ టి యు యూనియన్ ను పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో గెలిపించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మధ్యాహ్నం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన బి ఆర్ టి యు (పెన్నార్ ఇండస్ట్రీస్) సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా పరిశ్రమ గుర్తింపు కార్మిక సంఘంగా బి ఆర్ టి యు యూనియన్ కార్మికుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తూ వారి మన్ననలు పొందడం జరిగిందని తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు పరచడంతో పాటు సీటీసి లేకుండా వేతన ఒప్పందం, పెండింగ్ సమస్యలను పరిష్కరించడం, మెడికల్ ఇన్సూరెన్స్ పరిమితి, ఫెస్టివల్ అడ్వాన్స్, ఎడ్యుకేషన్ లోన్, మహిళా కార్మికుల కోసం ప్రత్యేక సెలవులు, అటెండెన్స్ బోనస్ పెంచడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20న జరగనున్న పెన్నార్ పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో గంట గుర్తుపై ఓటు వేసి బి ఆర్ టి యు యూనియన్ నీ గెలిపిస్తే.. అందరికీ ఆమోదయోగ్యమైన వేతన ఒప్పందం, ప్రశాంత వాతావరణంలో విధుల నిర్వహణ, , శాశ్వత ఉద్యోగ నియామకాలను పెంచడం, న్యాయబద్ధంగా యాజమాన్యం నుండి కార్మికులు రావాల్సిన బెనిఫిట్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులోను కార్మికులకు తగు ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు.. ఈ సమావేశంలో బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు, యూనియన్ అధ్యక్షులు రాంబాబు యాదవ్, బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి,
యూనియన్ గౌరవ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, కార్మిక సంఘం ప్రతినిధులు, భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



# ఆంధ్ర ఓటర్లను తొలగించాలి: ఫరూక్ హుస్సేన్

**మహబూబ్ నగర్ జిల్లా జూన్ 14 (వుదయం**
ఈరోజు మహబూబ్ నగర్ లోని మహబూబియా హాల్ లో తెలంగాణఉద్యమకారుల ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించాలి ఉమ్మడి జిల్లా కన్వీనర్ షేక్ ఫరూక్ హుస్సేన్ డిమాండ్ ఈ సమావేశంలో ప్రధానంగా ప్రభుత్వంఉద్యమకారులను గుర్తించి వారికి ఇంటి నిర్మాణానికి అవసరమైన 250 గజాల స్థలము ఉచితంగా కేటాయించిపావలా వడ్డీకి ఇంటి నిర్మాణానికి బ్యాంకు రుణము అదే విధంగా వారి పిల్లలకు విద్యా ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు అన్ని మండల కేంద్రాలలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాలు ఏర్పాటు చేయాలని, తెలంగాణలోని ఆంధ్ర ఓటర్లను ఎస్ఐఆర్ ద్వారా తొలగించాలని డిమాండ్ చేయడం జరిగింది
ఈ సమావేశంలో జిల్లా కోకన్వీనర్ ఎన్ ప్రభాకర్ సంఘ నాయకులు సయ్యద్ నూర్ ఉల్ హసన్ సయ్యద్ నజీబుద్దిన్అహ్మద్ మహమ్మద్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం: ఆనంద్ కుమార్ గౌడ్

**మహబూబ్‌నగర్ జిల్లా జూన్ 14 (వుదయం ప్రతినిధి)**
తెలంగాణ యోగ అసోషియేషన్ సౌజన్యంతో ఉమ్మడి పాలమూరు జిల్లా యోగ అసోసియేషన్ ఆనంద్ కుమార్ గౌడ్ అధ్యక్షులు
తెలంగాణ రాష్ట్రక్రీడా ప్రాదికారిక సంస్థ సౌజన్యంతో జిల్లా యువజన క్రీడా ప్రాదికారిక సంస్థ సౌజన్యంతో జిల్లా ఒలంపిక్ అసోషియేషన్ సౌజన్యంతో... నేడు ఉమ్మడి పాలమూరు జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షునిగా ఆనంద్ కుమార్ గౌడ్ ఎన్నుకొన్నారుఈ సందర్బంలో మాట్లాడుతు నాపై ఉంచిన విశ్వాసానికి తగిన విధంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా యోగ అభివృద్ధికి,
యువతలో యోగ పట్ల అవగాహన పెంపొందించేందుకు, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చరు.ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించిన అసోసియే



షన్ సభ్యులు
, యోగ గురువులు, శ్రేయోభిలాషులు మరియు మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు .ఈ ఎన్నికల ప్రక్రియలో మాజీ అధ్యక్షులు కె. రాములు , ఎన్నికల అబ్జర్వర్ చెన్న వీరయ్య , మాజీ ప్రధాన కార్యదర్శి బాలరాజు , పతంజలి యోగ సమితి యోగ నిర్వాహకులు పాండురంగం , విశ్రాంత క్రీడాధికారి రమేష్ కుమార్ , విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ చంద్రశేఖర్ , డైరెక్టర్ సూర్యప్రకాష్ , అసిస్టెంట్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కిషన్ దాస్ ,
ఫిజికల్ డైరెక్టర్ అరుణ, రాష్ట్ర పీఈడీ అధ్యక్షులు దోమల నిరంజన్ తదితర ప్రముఖులు, పెద్దలు పాల్గొన్నారు.

# తాపీ మేస్త్రిల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం

- భవన నిర్మాణానికి స్థలం కేటాయింపు..
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**అమీన్పూర్ (వుదయం):**
పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని భవన నిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రిల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం అమీన్పూర్ డివిజన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల ట్రేడ్ యూనియన్ మరియు తాపీ మేస్త్రి యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో భవన నిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రీల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. సమస్యల పరిష్కారానికి సామర్థ్యంతో ముందుకు వెళుతూ సమన్వయంతో పని చేసుకోవాలని సూచించారు. అతి త్వరలో తాపీ మేస్త్రీలు, భవన నిర్మాణ కార్మికుల కోసం స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సంఘం అధ్యక్షులు నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నారాయణపేట టౌన్ జూన్14(వుదయం ప్రతినిధి)**
నారాయణపేట జిల్లా కేంద్రంలోని లక్ష్మి గార్డెన్ హాల్లో నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ అభ్యసన పాఠశాల 200405 పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకే వేదికపై కలుసుకుని ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఒకే తరగతి గదిలో చదువుకొని వివిధ ఉద్యోగాలు వ్యాపార రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు 21 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలవడంతో అలనాటి తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకుని ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఆశీస్సులుపొందారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆద్యాంతం అత్యంత ఉత్సాహ భరితంగా కొనసాగింది. తమకు చదువు నేర్పిన ఉపాధ్యాయ బృందం అంబదాస్, ఆంజనేయులు, వినోద్ కుమార్, అనురాధ, శశికళ, హిమాన్షు కుమార్ తో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి**
నిజాంపేట్ మండల్ పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన మహమ్మద్ గౌస్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తెల్లవారుజామున మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దొంతరమైన దుర్గయ్య, ఉపాధ్యక్షులు ఎల్లమ్ యాదవ్, ఎండి అబ్దుల్,మంగలి నర్సింలు,సాకలి శ్రీనివాస్, దొంతరమైన శ్రీనివాస్, మంగలి శ్రీనివాస్, సాకలి ఎల్లం, కొమ్మాట ఎల్లయ్య, దేశెట్టి శ్రీనివాస్, ఎండి హబీబ్, నాంపల్లి, మెట్టు రాజు, అబ్దుల్, శనమాద్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.



# చక్కని ఆరోగ్యం

## యోగా అంటే కేవలం వ్యాయామం మాత్రమే కాదు.. అనేక విధాలుగా దోహదం చేస్తుంది..

ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళనలు, నిరంతర పరుగుల మధ్య ప్రశాంతత కోసం చాలామంది యోగాను ఆశ్రయిస్తున్నారు. సాధారణంగా యోగాను శారీరక దృఢత్వం, వశ్యతను పెంచే వ్యాయామంగా భావించినప్పటికీ, దాని ప్రభావం అంతకంటే చాలా ఎక్కువగా ఉంటుంది. యోగా ప్రారంభిస్తాడు. యోగ శరీరంపై తిరిగి విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. రోజువారీ జీవితంలో చాలామంది తమ శరీరాన్ని కేవలం పనులు చేయడానికి ఉపయోగించే సాధనంగా మాత్రమే భావిస్తారు. యోగా సాధన ద్వారా శరీరం అలసిపోయిందా, బలంగా ఉందా, విశ్రాంతి అవసరమా వంటి



శరీరాన్ని మాత్రమే కాకుండా మనసును, భావోద్వేగాలను, ఆత్మను కూడా సానుకూలంగా ప్రభావితం చేస్తుంది. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం ద్వారా వ్యక్తిలో అంతర్గత ప్రశాంతత, ఆత్మపరిశీలన, భావోద్వేగ సమతుల్యత పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. యోగాలోని ముఖ్యమైన ప్రయోజనాల్లో ఒకటి వ్యక్తిని తనతో తాను గడపడం నేర్పించడం. నేటి కాలంలో చాలామంది మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, వివిధ రకాల శబ్దాల మధ్య జీవిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఎవరి ఆలోచనలను వారు గమనించే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. అయితే యోగా ఆసనాలను చేస్తున్న సంకేతాలను గమనించడం ప్రారంభిస్తారు. చిన్న చిన్న కదలికలకూ అర్థం ఉన్నట్లు అనిపిస్తుంది. దీంతో శరీరం వ్యతిరేకంగా కాకుండా కలిసి పనిచేస్తోందనే అవగాహన పెరుగుతుంది.

నిశ్శబ్దాన్ని, ప్రశాంతతను ఆస్వాదించడం కూడా యోగా నేర్పించే ముఖ్యమైన అంశం. ఎప్పుడూ కదలికలతో నిండిన జీవితంలో నిశ్శబ్దం చాలా మందికి అసౌకర్యంగా అనిపిస్తుంది. బయట ప్రశాంతంగా ఉన్నప్పటికీ మనసు మాత్రం నిరంతరం ఆలోచనలతో పరుగులు తీస్తూ ఉంటుంది. యోగా చిన్న చిన్న విరామాల ద్వారా ఈ నిశ్శబ్దాన్ని పరిచయం చేస్తుంది. ఒక ఆసనాన్ని కొద్దిసేపు



ప్పుడు శ్వాస, శరీర కదలికలపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా వ్యక్తి తనను తాను మరింత లోతుగా అర్థం చేసుకునే అవకాశం పొందుతాడు. మొదట్లో ఇది అసౌకర్యంగా అనిపించినప్పటికీ, క్రమంగా ఆత్మపరిశీలన అలవాటుగా మారుతుంది. భావోద్వేగాల వల్ల కలిగే అంతర్గత ఒత్తిడిని తగ్గించడంలో కూడా యోగా సహాయపడుతుంది. చాలామంది తమ భావాలను అణచిపెడతారు లేదా పట్టించుకోరు. కానీ అవి శరీరంలోనే నిలిచిపోయి మానసిక ఒత్తిడికి కారణమవుతాయి. యోగా ఈ భావోద్వేగాలను బలవంతంగా బయటకు తీసుకురాదు. అయితే వాటిని గుర్తించి విడిచిపెట్టేందుకు అవసరమైన ప్రశాంత వాతావరణాన్ని కల్పిస్తుంది. దీని వల్ల గతంలో తీవ్రంగా స్పందించే పరిస్థితులపట్ల కూడా వ్యక్తి క్రమంగా సమతుల్యంగా స్పందించడం నిలబెట్టడం, శ్వాసపై దృష్టి పెట్టడం, కదలికల మధ్య విరామం తీసుకోవడం ద్వారా మనసు క్రమంగా ప్రశాంతతను స్వీకరించడం నేర్చుకుంటుంది. అలాగే యోగా జీవితాన్ని నియంత్రించాలనే తపన నుంచి అవగాహన వైపు దృష్టిని మళ్లిస్తుంది. సాధారణంగా మనుషులు పరిస్థితులను, ఫలితాలను, ఇతరులను తమ నియంత్రణలో ఉంచాలని ప్రయత్నిస్తుంటారు. అయితే యోగాలో ప్రతి ఆసనాన్ని పరిపూర్ణంగా చేయడం సాధ్యం కాదు. శరీరం ఎలా స్పందిస్తుందో గమనిస్తూ, అవసరమైతే సర్దుబాటు చేసుకుంటూ ముందుకు సాగాల్సి ఉంటుంది. ఈ అలవాటు క్రమంగా రోజువారీ జీవితంలో కూడా ప్రతిఫలిస్తుంది. వెంటనే స్పందించకుండా కాసేపు ఆలోచించడం, ప్రతి పరిస్థితిని పరిశీలించడం వంటి లక్షణాలు పెరుగుతాయి.

## పాదాల విషయంలో జాగ్రత్తగా..!

ఒక్కోసారి ఎంత జాగ్రత్తగా ఉన్నా.. పాదాలు నీటిలో నానుతూ ఉంటాయి. ఈ క్రమంలో– అవి ఇన్ఫెక్షన్లకు గురయ్యే అవకాశాలు ఎక్కువ. అయితే కొన్ని జాగ్రత్తలు పాటిస్తే.. వర్షాకాలంలో సైతం పాదాల అందాన్ని, ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చు అంటున్నారు నిపుణులు. మనం కాలిగోళ్లు ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలి. లేదంటే వాటిలో మురికి చేరి దురద, ఇతర చర్మ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

వర్షాకాలంలో పాదాలను రోజూ స్క్రబ్ చేసుకోవడం మంచిది. దీనివల్ల పాదాలు పగలకుండా ఉంటాయి. ఇందుకోసం గోరువెచ్చని నీటిలో కొద్దిగా షాంపూ లేదా లిక్విడ్ సోప్ కలుపుకోవాలి. దీనిలో పాదాలను పది నిమిషాల పాటు ఉంచాలి. ఆ తర్వాత ఫుట్ స్క్రబ్‌తో శుభ్రం చేసుకోవాలి. అలాగే రోజూ ప్యూమిస్ స్టోన్‌ని



ఎన్ని చిట్కాలు పాటించినా పాదాల శుభ్రత విషయంలో జాగ్రత్తగా లేకపోతే ఇన్ఫెక్షన్లకు గురవ్వాల్సి వస్తుంది. అందుకే వర్షాకాలంలో బయట నుంచి తిరిగి రాగానే.. ప్రత్యేకించి నడిచి వచ్చే సందర్భాలలో పాదాలను లిక్విడ్ వాష్‌తో శుభ్రం చేసుకోవాలి. లేదంటే సబ్బును ఉపయోగించి గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఆ తర్వాత పాదాలను బాగా పొడిగా తుడుచుకొని వేళ్ల మధ్యలో యాంటీ ఫంగల్ పౌడర్ చల్లుకోవాలి. అలాగే ఉపయోగించి పాదాలను శుభ్రం చేసుకోవాలి. ఆ తర్వాత మాయిశ్చరైజర్ రాసుకోవాలి. దీనివల్ల మృతకణాలు తొలగిపోవడమే కాకుండా పాదాలకు రక్తప్రసరణ కూడా బాగా జరుగుతుంది. అయితే దీనికోసం నిపుణులు సూచించిన నాణ్యమైన ఉత్పత్తులను మాత్రమే వాడటం మంచిది.

పాదాలకు గాయాలు ఉన్నట్లయితే వాటి ద్వారా బ్యాక్టీరియా, రోగాలను కలిగించే ఇతర క్రిములు శరీరంలోకి సులభంగా ప్రవేశిస్తాయి. వర్షాకాలంలో ఈ బెడద మరీ ఎక్కువ. అందుకే పాదాలకు గాయాలవకుండా చూసుకోవాలి. ఒకవేళ గాయాలున్నట్లయితే తగిన జాగ్రత్తలు పాటించడం అవసరం అంటున్నారు నిపుణులు.

## నలభై దాటినా.. ఇమ్యూనిటీ తగ్గకుండా..!



మెనోపాజ్ వల్ల కావచ్చు.. జీవనశైలిలో మార్పుల వల్ల కావచ్చు.. ఇలా కారణమేదైనా నలభైల్లోకి అడుగుపెట్టిన మహిళలు వయసుతో పాటు ఉన్నట్లుండి బరువు పెరుగుతుంటారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోవడం, చక్కటి ఆహార నియమాలు పాటించకపోవడం వల్ల కూడా ఈ వయసులో వివిధ అనారోగ్యాలు చుట్టుముడతాయి. మరి, ఇలా జరగకుండా.. ఈ వయసులో రోగనిరోధక శక్తిని పెంచుకోవాలంటే కొన్ని ఆహార పదార్థాలు రోజువారీ మెనూలో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు. మరి, అవేంటో తెలుసుకుందాం..

నలభై దాటాక బరువు అదుపులో ఉంచుకోవాలన్నా, రోగనిరోధక శక్తిని పెంచుకోవాలన్నా సబ్జా గింజలు మంచి ఆహారమంటున్నారు నిపుణులు. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. గ్లూటెన్ ఉండదు. యాంటీ ఆక్సిడెంట్లు, ఒమేగా–3 ఫ్యాటీ ఆమ్లాలు.. నిండి ఉన్న సబ్జా గింజలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇక ఈ గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉండడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. తద్వారా ఆహారపు కోరికలు అదుపులో ఉంటాయి. వీటిని నీటిలో నానబెట్టుకుని తీసుకోవాల్సి ఉంటుంది. లేకపోతే సలాడ్లు, స్మూతీలలో కలుపుకొని తీసుకున్నా ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.

నారింజ, ద్రాక్ష, నిమ్మ.. వంటి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్–సి తదితర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీర బరువును అదుపులో ఉంచడమే కాకుండా రోగనిరోధక శక్తిని కూడా పెంపొందిస్తాయి. అంతేకాదు.. మెదడు పనితీరునూ మెరుగుపరుస్తాయి. గుండెకు రక్షణనిస్తాయి. అలాగే చర్మ ఆరోగ్యానికీ ఈ పోషకాలు ఎంతో మంచివంటున్నారు నిపుణులు.

మెనోపాజ్‌కు దగ్గరవుతోన్న మహిళల్లో ఐరన్, విటమిన్–డి స్థాయులు క్రమంగా తగ్గిపోతుంటాయి. ఇలాంటప్పుడు ఈ రెండు పోషకాలు పుష్కలంగా లభించే కోడిగుడ్లు తప్పనిసరిగా ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు. వీటి వల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంటున్నారు. అదేవిధంగా గుడ్లలోని ప్రొటీన్లు మెనోపాజ్ కారణంగా స్త్రీలలో పెరిగే చెడు కొవ్వును కరిగించడంలో సహకరిస్తాయంటున్నారు నిపుణులు.

## వాముతో ఉపశమనం..

ఈ రోజుల్లో చాలామంది అజీర్తి, దగ్గు.. వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వచ్చినా ట్యాబ్లెట్లతో తగ్గించుకుంటున్నారు. అయితే వీటిని తరచూ వాడడం వల్ల రోగనిరోధక శక్తి దెబ్బతింటుందంటున్నారు నిపుణులు. అయితే వంటింట్లో లభించే వాముతో ఇలాంటి చిన్న అనారోగ్యాల్ని దూరం చేసుకోవచ్చని సూచిస్తున్నారు. అదెలాగో



తెలుసుకుందాం రండి.. ఎసిడిటీతో బాధపడుతున్నారా? అయితే.. గిన్నెలో ఒక గ్లాసు నీళ్లు పోసి అందులో ఒక టీస్పూన్ వాము, ఒక టీస్పూన్ జీలకర్ర.. వేసి బాగా మరిగించాలి. ఎసిడిటీతో బాధపడుతున్నప్పుడు ఈ మిశ్రమాన్ని తాగితే సమస్య నుంచి ఉపశమనం లభిస్తుందని చెబుతున్నారు నిపుణులు. గర్భం దాల్చిన మహిళలకు, పాలిచ్చే తల్లులకు వాము చాలా ఉపయోగపడుతుంది. గర్భిణులకు సాధారణంగా ఎదురయ్యే మలబద్ధకం, అజీర్తిని ఇది దూరం చేస్తుంది. అలాగే బాలింతల్లో పాల ఉత్పత్తిని పెంచుతుందంటున్నారు నిపుణులు. వాములో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్.. గుణాల వల్ల దగ్గు వంటి ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందట. అలాగే ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఆర్థ్రైటిస్ వల్ల ఏర్పడే నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయని చెబుతున్నారు. వాము నూనెను టూత్‌పేస్ట్, మౌత్ వాష్‌ల్లో వాడతారు. ఇది నోటిలోని బ్యాక్టీరియాతో పోరాడి నోటి నుంచి దుర్వాసన రాకుండా చేస్తుందంటున్నారు. అలాగే కొద్దిగా వామును నోట్లో వేసుకుని నమిలినా ఫలితం ఉంటుందని చెబుతున్నారు. నెలసరి సమయంలో కొంతమందికి కడుపునొప్పి రావడం సహజం. అలాంటి సమయంలో వేయించిన వామును పాలలో కలిపి, వేడి చేసుకుని తాగితే ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. వామును కూరలు, పకోడీలు, పరాటాలు, చపాతీలు.. మొదలైన ఆహార పదార్థాల తయారీలో వాడితే అటు రుచికి రుచి.. ఇటు ఆరోగ్యానికి ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చట. వాము వేసి మరిగించిన నీటిని గోరువెచ్చగా అయ్యే దాకా పక్కన పెట్టాలి. ఆపై ఈ నీటితో పుక్కిలిస్తే పంటి నొప్పులు తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు నిపుణులు.

## జుట్టు తడిగా ఉండగానే నిద్రపోతే..!

కొందరు రాత్రి పూట తలస్నానం చేసి, జుట్టు తడిగా ఉండగానే నిద్రపోతుంటారు. అయితే దీనివల్ల సౌందర్యపరంగా పలు సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. ఇలా జరగక్కూడదంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమంటున్నారు. వీలు కుదుర్చుకొని ఉదయాన్నే తలస్నానం చేయడం మంచిది. తద్వారా రాత్రి పడుకునే సమయానికి కేశాలు సహజసిద్ధంగా ఆరిపోతాయి.



కాబట్టి హెయిర్ డ్రయర్స్ ఉపయోగించే అవసరం ఉండదు. తద్వారా జుట్టు డ్యామేజ్ కాకుండానూ కాపాడుకోవచ్చు. తలస్నానం చేశాక కాటన్ టీ–షర్ట్ లేదంటే కాటన్ టవల్‌తో జుట్టును పొడిగా తుడుచుకోవాలి. కాటన్ వస్త్రం వెంట్రుకల్లోని తేమను సులభంగా పీల్చేసుకుంటుంది. తద్వారా జుట్టు త్వరగా ఆరిపోతుంది. వెంట్రుకలు దృఢత్వాన్ని కోల్పోకూడదంటే తలస్నానం చేశాక కండిషనర్ రాసుకోవడం మర్చిపోవద్దంటున్నారు నిపుణులు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో పడుకునే ముందే తలస్నానం చేయాల్సి వస్తే సిల్క్ దిండు కవర్‌ను ఉపయోగించమంటున్నారు నిపుణులు. తద్వారా దిండుకు, వెంట్రుకలకు మధ్య రాపిడి తక్కువగా జరిగి జుట్టు డ్యామేజ్ కాకుండా కొంతవరకు రక్షించుకోవచ్చంటున్నారు. రాత్రుళ్లు జుట్టు ఆరబెట్టుకునే సమయం లేని వారు తక్కువ వేడితో బ్లో–డ్రయర్స్ ఉపయోగించి వెంట్రుకల్ని ఆరబెట్టుకుంటే జుట్టు మరీ ఎక్కువగా డ్యామేజ్ కాకుండా జాగ్రత్తపడచ్చని చెబుతున్నారు నిపుణులు. దిండు కవర్లను ఎప్పటికప్పుడు మార్చడం వల్ల కూడా వాటిపై చేరిన బ్యాక్టీరియా ఫంగస్‌ల నుంచి కుదుళ్లను, ముఖ చర్మాన్ని కాపాడుకోవచ్చంటున్నారు నిపుణులు.

## సౌందర్య సంరక్షణకూ 'టీ'..!



కొంతమంది తమ రోజును బ్లాక్ లేదా గ్రీన్‌టీతో ప్రారంభిస్తారు. కానీ అదే టీని మన సౌందర్య సంరక్షణ కోసం ఉపయోగించుకోవచ్చంటున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందాం..

చర్మం పొడిబారినప్పుడు నిర్జీవంగా కనిపిస్తుంటుంది. ఇలాంటప్పుడు చల్లని గ్రీన్‌టీతో ముఖం కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల ముఖంపై మురికి తొలగిపోయి, చర్మం పొడిబారే సమస్య కూడా తగ్గుతుందంటున్నారు. అలాగే చర్మం తాజాగా కనిపిస్తుందని చెబుతున్నారు.

వాడేసిన టీ–బ్యాగులను కాసేపు ఫ్రిజ్‌లో ఉంచి వాటిని కాసేపు కళ్లపై పెట్టుకొని చూడండి. ఇలా చేయడం వల్ల కళ్ల వాపు, అలసట తగ్గుతుందట. తలస్నానం చేసే ముందు బ్లాక్ టీని తలంతా రాసుకోవాలి. పది, పదిహేను నిమిషాల తర్వాత షాంపూతో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుందని చెబుతున్నారు నిపుణులు. వ్యాక్సింగ్ చేసుకున్నప్పుడు కొన్నిసార్లు చర్మం ఎర్రగా కందిపోయి దురదగా అనిపించొచ్చు. సమస్య ఉన్నచోట చల్లని టీ–బ్యాగుల్ని కాసేపు ఉంచడం వల్ల ఉపశమనంగా అనిపిస్తుందట. కొందరిలో పాదాలకు ఎక్కువ చెమట పట్టడం వల్ల వాటి నుంచి దుర్వాసన వస్తుంటుంది. ఇలాంటివారు పెద్ద గిన్నెడు నీళ్లలో రెండు కప్పుల గ్రీన్‌టీ డికాక్షన్ వేసి బాగా వేడి చేయాలి. ఆ నీటిని టబ్బులో పోసి పాదాల్ని కాసేపు అందులో ఉంచాలి. ఇలా చేయడం వల్ల చెమట సమస్యతో పాటు పాదాల పగుళ్లు తగ్గే అవకాశం ఉందంటున్నారు నిపుణులు.

## అంటువ్యాధుల పట్ల పెరుగుతున్న ఆందోళనలు..

ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి దేశంలో పలు చోట్ల అంటువ్యాధులపై ఆందోళనలు మళ్లీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా షిగెల్లా ఇన్ఫెక్షన్ కేసులు గణనీయంగా పెరగడం, అలాగే నిపా వైరస్, వెస్ట్ నైల్ ఫీవర్ కేసులపై కేంద్ర ఆరోగ్య శాఖ నిఘా కొనసాగుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ మూడు వ్యాధులు వేర్వేరు మార్గాల్లో వ్యాపించినప్పటికీ, కొన్ని సందర్భాల్లో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉండటంతో జాగ్రత్తలు తప్పనిసరి అని చెబుతున్నారు. వర్షాకాలంలో వరదలు, నీటి కాలుష్యం, అధిక తేమ, దోమల పెరుగుదల, పారిశుద్ధ్య సమస్యలు వంటి కారణాల వల్ల అంటువ్యాధుల వ్యాప్తికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. అందువల్ల ఈ సీజన్‌లో నీటి ద్వారా, ఆహారం ద్వారా, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ఎక్కువగా కనిపిస్తాయని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవలి వారాల్లో కేరళలోని వయనాడ్ జిల్లాలో పాఠశాలలకు సంబంధించిన షిగెల్లా వ్యాప్తి ఘటనలు నమోదయ్యాయి. షిగెల్లా అనేది పేగులను ప్రభావితం చేసే బ్యాక్టీరియా సంక్రమణ. కలుషితమైన నీరు, ఆహారం లేదా చేతుల ద్వారా ఇది సులభంగా వ్యాపిస్తుంది. చాలా తక్కువ మోతాదులో బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించినా వ్యాధి సోకే ప్రమాదం ఉంటుంది. ఈగల ద్వారా కూడా ఆహారంపై బ్యాక్టీరియా చేరే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. షిగెల్లా ఇన్ఫెక్షన్ లక్షణాల్లో తరచూ విరేచనాలు, కడుపునొప్పి, కడుపులో మురికలు, జ్వరం, వికారం, మలంలో రక్తం కనిపించడం వంటివి ఉంటాయి. ముఖ్యంగా రక్తంతో కూడిన విరేచనాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. స్వయంగా మందులు వేసుకుని విరేచనాలను ఆపే



ప్రయత్నం చేయడం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు.

ఇక నిపా వైరస్ విషయానికి వస్తే, కేరళలో 2018 నుంచి పలు మార్లు ఈ వైరస్ కేసులు నమోదవుతున్నాయి. తాజా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉంది. ఈ వైరస్ ప్రధానంగా ఫ్రూట్ బ్యాట్స్ నుంచి మనుషులకు వ్యాపిస్తుంది. కలుషితమైన పండ్లు, సోకిన జంతువులు లేదా కొన్ని సందర్భాల్లో బాధిత వ్యక్తులతో సన్నిహిత సంబంధాల ద్వారా కూడా వ్యాప్తి చెందుతుంది. నిపా వైరస్ ప్రారంభ లక్షణాలు సాధారణ వైరల్ జ్వరంలా కనిపిస్తాయి. జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, అలసట, బలహీనత వంటి సమస్యలు మొదట కనిపిస్తాయి. అయితే కొంతమందిలో శ్వాసకోశ ఇబ్బందులు, మెదడు సంబంధిత సమస్యలు వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. అందువల్ల ప్రభావిత ప్రాంతాల్లో లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

వెస్ట్ నైల్ ఫీవర్ కూడా ఇటీవల కేరళలో ఆందోళన కలిగిస్తున్న మరో వైరల్ వ్యాధి. ఇది దోమ కాట్ల ద్వారా వ్యాపిస్తుంది. ఈ వైరస్ సోకిన వారిలో 70 నుంచి 80 శాతం మందికి ఎలాంటి లక్షణాలు కనిపించవు. అయితే కొందరిలో జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, అలసట, చర్మంపై దద్దుర్లు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అత్యంత అరుదుగా వృద్ధులు లేదా రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్నవారిలో మెదడు, నాడీ వ్యవస్థపై ప్రభావం చూపే తీవ్రమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ మూడు వ్యాధుల నుంచి రక్షణ పొందేందుకు కొన్ని సాధారణ జాగ్రత్తలు చాలా కీలకం. చేతులను సబ్బుతో తరచూ శుభ్రంగా కడుక్కోవడం, శుద్ధి చేసిన నీటినే తాగడం, తాజాగా తయారుచేసిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవడం, ఆహారాన్ని మూతపెట్టి ఉంచడం, దోమల కాట్ల నుంచి రక్షణ కోసం రిపెలెంట్లు ఉపయోగించడం, పూర్తి దుస్తులు ధరించడం వంటి చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

జ్వరం లేదా జీర్ణాశయ సమస్యలను సాధారణ సీజనల్ ఇబ్బందులుగా నిర్లక్ష్యం చేయకుండా అవసరమైనప్పుడు వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యమని నిపుణులు పేర్కొంటున్నారు. భయపడాల్సిన అవసరం లేకపోయినా, అవగాహనతోపాటు పరిశుభ్రత, సురక్షితమైన ఆహారం, దోమల నియంత్రణ, సకాలంలో వైద్య చికిత్స తీసుకోవడం ద్వారా ఈ వ్యాధుల వల్ల కలిగే తీవ్రమైన సమస్యలను చాలా వరకు నివారించవచ్చని చెబుతున్నారు. వాతావరణ మార్పులు, పట్టణీకరణ, జనసాంద్రత పెరుగుదల వంటి కారణాలతో కొత్త అంటువ్యాధుల ప్రమాదం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన, ఆరోగ్య శాఖ నిఘా, సకాలంలో చికిత్స అందుబాటులో ఉండటం అత్యంత అవసరమని ప్రజారోగ్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఏథర్ ఎనర్జీ రూ.2,500 కోట్ల సమీకరణ

ATHER

విద్యుత్ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ రూ.2,500 కోట్ల నిధులను సమీకరించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇందులో రూ.1,500 కోట్లను క్యూఐపీ ద్వారా, మిగతా రూ.1,000 కోట్లను ఇతర మార్గాల ద్వారా సేకరించనుంది. ఈ తాజా నిధులను సంస్థ మూలధన అవసరాలు, పరిశోధన, విక్రయాల నెట్‌వర్క్ విస్తరణకు ఉపయోగించనున్నట్లు సంస్థ స్టాక్ మార్కెట్లకు ఇచ్చిన సమాచారంలో వెల్లడించింది. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా జులైలో ఈ ప్రక్రియను ప్రారంభించాలని కంపెనీ భావిస్తోంది. మే 2025లో ఐపీఓకి వచ్చిన తర్వాత సంస్థ చేపడుతున్న తొలి మూలధన సమీకరణ ఇదే.




# మళ్లీ మొదలైన ఐపీఓ సందడి..

ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు ఐపీఓల ద్వారా మొత్తంగా 3.5 బిలియన్ డాలర్లనే (సుమారు రూ.33,500 కోట్లు) కంపెనీలు సమీకరించాయి. గత రెండు సంవత్సరాల్లో రికార్డు స్థాయిలో 20 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.1,90,000 కోట్లు) పైగా నిధుల సమీకరణ జరిగింది. ఆ రెండు సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడాది ఐపీఓల ద్వారా నిధుల సమీకరణ చాలా తక్కువగానే ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే రాబోయే రెండు నెలల్లో ప్రాథమిక మార్కెట్ కాస్త పుంజుకోనుండటం ఊరటనిచ్చే విషయం. తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ), సంస్థాగత మదుపర్లకు షేర్ల కేటాయింపు (ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్), ప్రభుత్వ వాటాల విక్రయాలకు సంబంధించిన ఇష్యూల ద్వారా డజనుకు పైగా కంపెనీలు మొత్తంగా రూ.60,000 కోట్ల నిధుల సమీకరణకు సిద్ధమవుతున్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటివరకు నిస్తేజంగా ఉన్న మార్కెట్‌కు.. ఈ ఐపీఓలు మళ్లీ పునరుత్తేజాన్ని తీసుకొనిరానున్నాయి. రాబోయే కొన్ని నెలల్లో ఐపీఓకు రానున్న కంపెనీల్లో ఎస్‌బీఐ ఫండ్స్ మేనేజ్‌మెంట్ అత్యధికంగా రూ.13,000 కోట్ల నిధులను సమీకరించే అవకాశం ఉంది. మలివిడత వాటా విక్రయం ద్వారా వారీ ఎనర్జీస్ రూ.7,000 కోట్లు, జేఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూ.7,500 కోట్లు సమీకరించాలని భావిస్తున్నాయి.




లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో మలివిడత పబ్లిక్ ఆఫర్ ద్వారా 2% వాటాను విక్రయించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ లావాదేవీ ద్వారా సుమారు రూ.10,000 కోట్లను ప్రభుత్వం సమీకరించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. హిందుస్థాన్ జింక్‌లోనూ 2% వాటా విక్రయం ద్వారా రూ.5000 కోట్లను సమీకరించే యోచనలో ప్రభుత్వం ఉంది. 1 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.9,500 కోట్లు) నిధులను సమీకరించేందుకు మార్కెట్ల నియంత్రణాధికార సంస్థ సెబీకి జెప్టో ముసాయిదా పత్రాలను సమర్పించింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ) కూడా 2.5 బిలియన్ డాలర్ల సమీకరణ కోసం పబ్లిక్ ఇష్యూ సన్నాహాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రైమ్ డేటాబేస్ గణాంకాల ప్రకారం.. సుమారు 163 కంపెనీలు ఐపీఓకు వచ్చేందుకు సెబీ నుంచి అనుమతిని పొందాయి. మరో 62 కంపెనీలు ముసాయిదా పత్రాలను దాఖలు చేసి నియంత్రణ సంస్థల అనుమతి కోసం ఎదురుచూస్తున్నాయి. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత చురుకైన ప్రాథమిక మార్కెట్లలో ఒకటిగా కొనసాగుతోందడానికి ఇదే నిదర్శనం. ఇదేకాకుండా.. రాబోయే రెండు నెలల్లో 50కి పైగా నమోదిత (లిస్టెడ్) కంపెనీల లాక్–ఇన్ పీరియడ్‌లు ముగియనున్నట్లు నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ వద్ద లభ్యమవుతున్న వివరాల ఆధారంగా తెలుస్తోంది. దీని వల్ల వ్యవస్థాపకులు, కంపెనీల తొలి పెట్టుబడుదార్లు అమ్ముకోవడానికి రూ.80,000 కోట్లకు పైగా (8.4 బిలియన్ డాలర్లు) విలువైన షేర్లు అందుబాటులోకి రావచ్చు. ఈ పరిణామం స్టాక్ మార్కెట్లో షేర్ల సరఫరాను మరింత పెంచే అవకాశం ఉంది. అయితే ఒకేసారి అనేక పెద్ద ఇష్యూలు ప్రారంభిస్తే కొత్త షేర్ల సరఫరాను గ్రహించే మార్కెట్ సామర్థ్యం పరీక్షకు గురికావచ్చని కొంతమంది పెట్టుబడిదార్లు హెచ్చరిస్తున్నారు.

## మే నెల్లోనూ రష్యా నుంచి భారీగా చమురు కొనుగోళ్లు

రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ కొనసాగిస్తోంది. మే నెలలో రష్యా నుంచి అత్యధిక చమురు కొనుగోలు చేసిన రెండో దేశంగా నిలిచింది. ఈ నెలలో మొత్తంగా 5.8 బిలియన్ యూరోల విలువైన రష్యా ఇంధనం, బొగ్గు భారత్ కొన్నట్లు ఐరోపాకు చెందిన సెంటర్ ఫర్ రీసెర్చ్ ఎనర్జీ అండ్ క్లీన్ తన నివేదికలో వెల్లడించింది. రష్యా నుంచి దిగుమతుల్లో 83శాతం చమురు ఉండగా.. ఇతర పెట్రోలియం ఉత్పత్తులు 429 మిలియన్ యూరోలు, బొగ్గు 550 మిలియన్ యూరోల మేర భారత్ కొనుగోలు చేసింది. ఏప్రిల్ నెలతో పోలిస్తే మేలో రష్యా ముడిచమురు దిగుమతులు 21శాతం పెరిగాయి. వడినార్ రిఫైనరీ కొనుగోళ్లు 36 శాతం, జామ్‌నగర్ రిఫైనరీ కొనుగోళ్లు ఈ సమయంలో 14శాతం వృద్ధి చెందాయి. ఇక ప్రభుత్వ రంగ చమురు కర్మాగారాలు కూడా రష్యా క్రూడ్ ఆయిల్ దిగుమతులను గణనీయంగా పెంచాయి. గతేడాది నవంబర్‌లో రష్యా చమురు కొనుగోళ్లను నిలిపివేసిన ది న్యూ మంగళూరు, విశాఖపట్నం రిఫైనరీలు తాజాగా మార్చిలో తిరిగి మొదలుపెట్టాయి. మే నెల నాటికి భారీగా పెంచాయి. మరోవైపు ప్రపంచ వ్యాప్తగా రష్యా నుంచి చమురు కొనగోలు చేస్తున్న భారత్, తుర్కియే, బ్రూనై, జార్జియాలు 641 మిలియన్ యూరోల చమురును ఎగుమతి చేశాయి. వీటిల్లో అత్యధికంగా ఐరోపా, ఆస్ట్రేలియా, అమెరికా, న్యూజిలాండ్‌లు వీటి నుంచి కొనుగోలు చేశాయి. భారత్‌లోని జామ్‌నగర్ రిఫైనరీ నుంచి రిలయన్స్.. అమెరికాకు చమురు ఎగుమతి చేసింది.




## డిస్కవరీ, పారామౌంట్ విలీనం ప్రతికూల ప్రభావం చూపదు




వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ, పారామౌంట్ స్కైడ్యాన్స్ విలీనం వల్ల పరిశ్రమలో పోటీతత్వానికి, వినియోగదార్లకు ఎలాంటి హాని కలిగే అవకాశం లేదని అమెరికా న్యాయ శాఖ తెలిపింది. వార్నర్ బ్రదర్స్ ను కొనుగోలు చేయాలన్న పారామౌంట్ స్కైడాన్స్ ప్రతిపాదనపై విచారణను ముగించినట్లు పేర్కొంది. ఈ దిగ్గజ హాలీవుడ్ మీడియా సంస్థల విలీనం వినోద రంగంలో పోటీని పెంచుతుందని, అమెరికాలోని వినియోగదార్లకు, సిబ్బందికి ప్రయోజనాలు చేకూరుతాయని తమ యాంటీట్రస్ట్ విభాగం గుర్తించిందని వెల్లడించింది. వార్నర్ బ్రదర్స్ డిస్కవరీని కొనుగోలు చేయడానికి డేవిడ్ ఎల్లిసన్‌కు చెందిన పారామౌంట్ స్కైడ్యాన్స్ ఫిబ్రవరి ఆఖర్లో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. నెలలపాటు చర్చలు జరపడంతో పాటు పోటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ బిడ్‌ను వెనక్కి నెట్టి పారామౌంట్ ఈ విజయాన్ని సొంతం చేసుకుంది. పారామౌంట్‌ను గతేడాదే స్కైడ్యాన్స్ కొనుగోలు చేసింది. ఈ విలీనం వల్ల పరిశ్రమ వృద్ధికి మేలు జరుగుతుందని కంపెనీలు వాదిస్తున్నాయి. హెచ్‌బీఓ మ్యాక్స్, పారామౌంట్ + లైబ్రరీల కలయికతో వినియోగదార్లకు మరింత కంటెంట్ అందుబాటులోకి వస్తుందని చెబుతున్నాయి. అయితే ఇప్పటికే పరిశ్రమ కొన్ని ప్రధాన సంస్థల నియంత్రణలో ఉన్నందుకు మరిన్ని విలీనాలకు దారితీస్తున్న పరిణామాలపై అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి.

# రోల్స్ రాయిస్ ఇంజిన్ ఎంఆర్ఓ కేంద్రం!




మన దేశంలో పౌర విమానాల ఇంజిన్‌ల కోసం నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ (ఎంఆర్ఓ) కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి బ్రిటన్ ఇంజినీరింగ్ దిగ్గజం రోల్స్ రాయిస్ ఆసక్తి చూపుతోంది. విలాసవంత కార్లతో పాటు విమాన ఇంజిన్లకు ఈ సంస్థ ప్రఖ్యాతి గాంచిన విషయం విదితమే. వైమానికదళ కార్యక్రమాల కోసం, భారత్‌లో విమాన ఇంజిన్ల అభివృద్ధికి మద్దతుగా 'ఏరో గ్యాస్ టర్బైన్ కాంప్లెక్స్' ఏర్పాటు చేయాలనీ ప్రతిపాదించింది. భారత అణువిద్యుత్ రంగంలో అవకాశాలనూ రోల్స్‌రాయిస్ అన్వేషిస్తోంది. ఈ ప్రణాళికలు కార్యరూపం దాలిస్తే, గణనీయమైన పెట్టుబడులు, ఉద్యోగాలు వస్తాయని అంచనా.
భారత్‌లో విమాన ఇంజిన్ తోడ్పాటు సేవలకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. ముఖ్యంగా ఎయిరిండియా, ఇండిగో సంస్థలు.. రోల్స్ రాయిస్ ఇంజిన్‌లతో నడిచే 100కు పైగా ఎయిర్‌బస్ ఏ350 విమానాల కోసం ఆర్డర్లు ఇవ్వడమే ఇందుకు కారణమని రోల్‌రాయిస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ (ట్రాన్స్‌ఫర్మేషన్ ఇండియా) శశి ముకుందన్ తెలిపారు. ప్రస్తుతం దేశంలో దాదాపు 100 విమానాలు రోల్స్ రాయిస్ ఇంజిన్‌లతో నడుస్తున్నాయని, వీటికి సంబంధించిన నిర్వహణ పనులు సింగపూర్, హాంకాంగ్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. భారత్‌లో ఎంఆర్ఓ కేంద్రం ఏర్పాటు ద్వారా ఈ సేవలు ఇక్కడే లభిస్తాయన్నారు.
బ్రిటన్ ప్రభుత్వ మద్దతుతో, పూర్తి సాంకేతిక పరిజ్ఞాన బదిలీతో భారత్‌లో ఏరో గ్యాస్ టర్బైన్ గ్యాస్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడానికి రోల్స్ రాయిస్ ప్రతిపాదించిందని ముకుందన్ పేర్కొన్నారు. ప్రతిష్ఠాత్మక అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ) కార్యక్రమం కోసం ప్రతిపాదించిన విమాన ఇంజిన్‌ను భారత్‌లో అభివృద్ధి చేయొచ్చని, దీనికి సంబంధించి గ్రౌండ్ ట్రయల్స్ 2032 నాటికి, మొదటి విమాన ప్రయాణం 2034 నాటికి లక్ష్యంగా పెట్టుకోవచ్చన్నారు. ప్రస్తుతం దేశంలో సివిల్, డిఫెన్స్ ఏరోస్పేస్, పవర్‌సిస్టమ్స్, నేవల్, ల్యాండ్ డిఫెన్స్ రంగాల్లో రోల్స్ రాయిస్ కార్యకలాపాలు సాగిస్తోంది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్, ఫోర్స్ మోటార్స్ సంస్థలతో సంయుక్త సంస్థలు ఉన్నాయి. రక్షణ, అణుశక్తి రంగాల్లో ప్రణాళికలు కార్యరూపం దాలిస్తే, కంపెనీ దేశంలో బిలియన్ డాలర్ల (రూ.9500 కోట్ల) పెట్టుబడులు పెట్టడమే కాకుండా, 10,000 కంటే ఎక్కువ ఉద్యోగాలను సృష్టించే అవకాశం ఉందని ముకుందన్ స్పష్టం చేశారు.






## నాలుగేళ్ల తర్వాత భారత్‌కు స్వర్ణం

ఆర్చరీ ప్రపంచ కప్ స్టేజ్ –3 రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో భారత్ స్వర్ణం గెలుచుకుంది. ఫైనల్‌లో ఒలింపిక్ ఛాంపియన్స్ దక్షిణ కొరియాను భారత ఆర్చర్లు ధీరజ్ బొమ్మదేవర – కుంకుమ్ మొహోద్ జోడీ ఓడించింది. ఓహ్ యే–జిన్, కిమ్ జె–డివోక్‌పై 5–1 తేడాతో అద్భుత విజయం సాధించింది. తొలి రెండు రౌండ్లలో 37–36, 37–36తో భారత్‌దే ఆధిపత్యం. ఇక మూడో రౌండ్‌లోనూ పోటాపోటీగా జరిగినా.. 39–39తో ఇరు జట్లూ సమంగా నిలిచాయి. దీంతో భారత్ విజేతగా అవతరించింది. ఇక మిక్స్‌డ్ ఈవెంట్‌లో ధీరజ్ – కుంకుమ్‌కు ఇదే తొలి వరల్డ్ కప్ గోల్డ్ మెడల్ కావడం గమనార్హం. ఇక నాలుగేళ్ల తర్వాత భారత్ వరల్డ్ కప్ స్టేజ్‌లో ఈ విభాగంలో బంగారు పతకం సాధించింది. చివరిసారిగా 2022 ఈవెంట్‌లో రిధి ఫోర్ – తరుణ్‌దీప్ రాయ్ జోడీ గోల్డ్‌ను గెలుచుకుంది.

## తొలి వన్డేలో అఫ్గానిస్థాన్‌పై భారత్ ఘనవిజయం





అఫ్గానిస్థాన్‌తో మూడు వన్డేల సిరీస్‌లో టీమ్‌ఇండియా ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. వర్షం కారణంగా మ్యాచ్ బాగా ఆలస్యంగా ఆరంభమైంది. ఇన్నింగ్స్‌ను 25 ఓవర్లకు కుదించారు. గుర్బాజ్ (102; 51 బంతుల్లో 8×4, 8×6) విధ్వంసంతో మొదట అఫ్గానిస్థాన్ మెరుగైన స్కోరు సాధించింది. 24.5 ఓవర్లలో 194 పరుగులకు ఆలౌటైంది. అరంగేట్ర బౌలర్లు గుర్నూర్ బ్రార్ (3/27), హర్ష్ దూబె (3/47) అదరగొట్టారు. అర్ష్‌దీప్ (2/27), నితీశ్ కుమార్ రెడ్డి (2/31) కూడా రాణించారు. గిల్ (84 నాటౌట్; 66 బంతుల్లో 11×4, 2×6) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో లక్ష్యాన్ని భారత్.. 22.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. రాహుల్ (39 నాటౌట్; 19 బంతుల్లో 4×4, 3×6), ఇషాన్ కిషన్ (34; 22 బంతుల్లో 3×4, 1×6) బ్యాటు ఝుళిపించారు. దంచేశారు..: అఫ్గానిస్థాన్ మంచి స్కోరే చేసినా.. టీమ్‌ఇండియా ఎలాంటి తడబాటు లేకుండా, అలవోకగా పని పూర్తి చేసింది. ఛేదన ఆద్యంతం భారత్‌దే స్పష్టమైన పైచేయి. కెప్టెన్ గిల్ అదిరే భాగస్వామ్యాలతో జట్టును విజయపథంలో నడిపించాడు. ఓపెనర్ రోహిత్ శర్మ (16; 16 బంతుల్లో 2×4, 1×6) జాగ్రత్తగా ఆరంభించినా... జోరందుకున్నాడు. కానీ దురదృష్టవశాత్తు రనౌటై త్వరగా నిష్క్రమించాడు. ఆరో ఓవర్లో జట్టు స్కోరు 46 వద్ద అతడు వెనుదిరిగాడు. కానీ అది భారత్‌పై ఎలాంటి ప్రభావం చూపలేదు. ఇషాన్ కిషన్ వస్తూనే విరుచుకుపడ్డాడు. మరోవైపు ఎదుర్కొన్న తొలి 25 బంతుల్లో 24 పరుగులే చేసిన గిల్.. క్రమంగా బ్యాట్ ఝుళిపించాడు. చకచకా బౌండరీలు బాదేశాడు. నబి ఓవర్లో సిక్స్, రెండు ఫోర్లతో అర్ధశతకం (37 బంతుల్లో) పూర్తి చేశాడు. 12 ఓవర్లలో 109/1తో భారత్ లక్ష్యం దిశగా దూసుకెళ్లింది. రెండో వికెట్‌కు 43 బంతుల్లోనే 70 పరుగులు జోడించిన ఇషాన్ ఔటైనా.. గిల్ అదిరే బ్యాటింగ్‌ను కొనసాగించాడు. శ్రేయస్ (12) ఎక్కువసేపు నిలవకపోయినా.. భారత్ ఆందోళన చెందాల్సిన అవసరం లేకపోయింది. సాధికారికంగా బ్యాటింగ్ చేస్తున్న గిల్‌కు తోడైన రాహుల్ విధ్వంసక బ్యాటింగ్‌తో లక్ష్యాన్ని టీమ్‌ఇండియా మరింత త్వరగా అందుకుంది. గిల్ సెంచరీ చేసేలా కనిపించాడు. కానీ రాహుల్ జోరుతో అది సాధ్యం కాలేదు. జియావుర్ ఓవర్లో రెండు ఫోర్లు, రెండు సిక్స్‌లు బాదిన అతడు.. సలీమ్ ఓవర్లో మరో రెండు ఫోర్లు కొట్టడంతో భారత్ పని పూర్తయింది. రాహుల్–గిల్ జంట అభేద్యమైన నాలుగో వికెట్‌కు 32 బంతుల్లోనే 53 పరుగులు జోడించింది. భారత బ్యాటర్లలో శ్రేయస్ ఒక్కడే సాధికారికంగా కనిపించలేదు.
గుర్బాజ్ దూకుడు: అఫ్గానిస్థాన్ ఇన్నింగ్స్‌లో గుర్బాజ్ ఆటే హైలైట్. అఫ్గాన్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగగా.. భారత్ 26 పరుగులకే 3 వికెట్లు పడగొట్టి ఆ జట్టును కష్టాల్లోకి నెట్టింది. కానీ అర్ష్‌దీప్ ఓవర్లో ఫోర్, సిక్స్‌తో మొదలెట్టిన గుర్బాజ్.. వికెట్లు పడ్డా ఆగకుండా చెలరేగిపోయాడు. ఎడాపెడా ఫోర్లు, సిక్స్‌లు బాదిన అతడు.. 25 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేశాడు. హష్మతుల్లా (27; 30 బంతుల్లో 3×4) అతడికి అండగా నిలిచాడు. 10 ఓవర్లకు అఫ్గాన్ 79/3తో నిలవగా.. గుర్బాజ్ విధ్వంసాన్ని కొనసాగించాడు. 48 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. అయితే 16వ ఓవర్లో అతణ్ని నితీశ్ ఔట్ చేయడంతో భారత్ ఊపిరిపీల్చుకుంది.

# ఇక్కడికి క్రికెట్ ఆడేందుకే వచ్చాం



మహిళల టీ20 ప్రపంచ కప్ కోసం భారత్ సిద్ధమైంది. తొలి మ్యాచ్‌లోనే పాకిస్థాన్‌తో టీమ్‌ఇండియా తలపడనుంది. ఈ క్రమంలో షేక్ హ్యాండ్ అంశం మరోసారి చర్చకొచ్చింది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గత టోర్నీల్లో ప్లేయర్లు కరచాలనం చేసుకోలేదు. దీంతో ఈసారి ఏమవుతుందనేది ఉత్కంఠగా మారింది. ఇదే ప్రశ్నను భారత కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ ఎదుట విలేకర్లు ఉంచారు. ఆమె దానికి స్పందిస్తూ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "మేం ఇక్కడికి క్రికెట్ ఆడేందుకు మాత్రమే వచ్చాం. మనం ఆట గురించి మాత్రమే మాట్లాడుకుందాం. క్రికెట్ మినహా.. మరే ఇతర అంశాలపై మాట్లాడం. నేను కూడా ఆట గురించి మాత్రమే ఆలోచిస్తున్నా. ఇతర జట్లతో ఎలా ఆడతామో.. అలాగే పాకిస్థాన్‌తోనూ తలపడతాం. వందశాతం విజయం కోసం ప్రయత్నిస్తాం" అని హర్మన్ తెలిపింది. "మాపై ఒత్తిడి లేదని చెప్పను. తప్పకుండా ఉంటుంది. నేను క్రికెట్‌ను చూడటం మొదలు పెట్టినప్పటి నుంచి.. సపోర్టర్‌గానూ ఒత్తిడిని ఫీలయ్యా. ఇప్పుడు మేం ఆడుతున్నాం. కాబట్టి, మాపై ఇంకాస్త అదనంగానే ఒత్తిడి ఉంటుంది. అయితే, మేం అదృష్టవంతులమని చెబుతా. ఇలాంటి పెద్ద మ్యాచుల్లో ఆడే అవకాశం రావడం నిజంగా అద్భుతం. ఆటను ఆస్వాదిస్తూనే విజయం సాధిస్తాం" అని హర్మన్ స్పష్టం చేసింది.

## 'బాయ్‌ఫ్రెండ్‌గా తప్పదు..' జస్టిన్ ట్రూడో స్పందన



కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. దానికి కారణం ఫిఫా వరల్డ్ కప్‌లో అమెరికా మ్యాచ్‌కు హాజరు కావడమే. తన గర్ల్‌ఫ్రెండ్ కేటీ పెర్రీతో కలిసి అమెరికా – పరాగ్వే మ్యాచ్‌ను ఆయన వీక్షించారు. ఈ మ్యాచ్‌లో అమెరికా 4–1 తేడాతో విజయం సాధించింది. ఫిఫా వరల్డ్ కప్ పోటీలకు అమెరికా ఆతిథ్యం ఇస్తోన్న సంగతి తెలిసిందే. మరి అమెరికా మ్యాచ్‌కు హాజరైతే తప్పేంటనే అనుమానం రాక మానదు. అయితే, ఆయన తన సొంత దేశం కెనడా మ్యాచ్‌కు హాజరు కాకుండా.. అమెరికా ఆడిన గేమ్‌కు వెళ్లడమే ఇక్కడ విమర్శలకు తావిచ్చింది. ఈ క్రమంలో తనపై వస్తోన్న విమర్శలకు జస్టిన్ ట్రూడో స్పందించారు. 'కొన్నిసార్లు సపోర్టివ్ బాయ్‌ఫ్రెండ్ బాధ్యతలు పిలుస్తాయి. కానీ, కప్ ఎవరు గెలవాలని నేను కోరుకుంటున్నానో మీకు తెలుసు'' అని కెనడా జాతీయ జెండాను జత చేసి ట్రూడో పోస్టు పెట్టారు. గతేడాది నుంచి ట్రూడో–పెర్రీ తరచూ బయట కనిపిస్తూ ఉన్న వీడియోలు వైరల్‌గా మారాయి. మరోవైపు బోస్నియాతో జరిగిన పోరును కెనడా 1–1తో డ్రా చేసుకుంది. వరల్డ్ కప్‌లో తొలిసారి పాయింట్‌ను సాధించడం గమనార్హం. అమెరికా, మెక్సికోతోపాటు కెనడా కూడా ఫిఫా వరల్డ్ కప్‌కు ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే.

## బ్రెజిల్‌కు నిరాశ..

ఫిఫా ప్రపంచ కప్ టైటిల్ ఫేవరెట్లలో ఒకటైన బ్రెజిల్‌ను.. గత ఫిఫా ప్రపంచకప్‌లో సంచలన ప్రదర్శనతో సెమీస్ చేరిన ఆఫ్రికా జట్టైన మొరాకో నిలువరించింది. గ్రూప్–సిలో భాగంగా జరిగిన మ్యాచ్‌లో ఇరు జట్లు ఎంత పోరాడినప్పటికీ చెరో గోల్ మాత్రమే సాధించాయి. దీంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. మ్యాచ్ ప్రారంభమైన 21 నిమిషానికే మొరాకో ఆటగాడు ఇస్మాయిల్ సైబారి గోల్ కొట్టి ఆ దేశ అభిమానులను ఆనందంలో ముంచెత్తాడు. అయితే 32 నిమిషంలో బ్రెజిల్ ఆటగాడు వినీసియస్ జూనియర్ అద్భుత రీతిలో గోల్ కొట్టడంతో ఇరు జట్లు 1–1తో సమం అయ్యాయి. అనంతరం గోల్ కోసం ఇరు జట్ల ప్లేయర్లు హోరీహోరీగా పోటీపడ్డప్పటికీ సఫలం కాలేకపోయారు. ముఖ్యంగా తొలి అర్ధభాగంలో మొరాకో జట్టు ఆధిపత్యం చెలాయించింది. పదేపదే బ్రెజిల్ గోల్‌పోస్ట్ వైపునకు దూసుకొచ్చింది. ఈ మ్యాచ్‌లో బంతి 54 శాతం బ్రెజిల్ నియంత్రణలోనే ఉన్నప్పటికీ అందివచ్చిన అవకాశాలను ఆ జట్టు వినియోగించుకోలేకపోయింది. ఇక లక్ష్యం దిశగా బ్రెజిల్ ఆటగాళ్లు 5 సార్లు, మొరాకో ప్లేయర్లు 4 సార్లు షాట్స్ కొట్టారు. బ్రెజిల్‌కు 6 కార్నర్స్ లభించినప్పటికీ ఉపయోగించుకోలేకపోయింది. ఈ మ్యాచ్ డ్రా కావడం బ్రెజిల్‌కు పెద్ద షాక్‌గానే చెప్పవచ్చు. ఎందుకంటే 1934 నుంచి జరిగిన సాకర్ ప్రపంచకప్ ఆరంభ మ్యాచ్‌ల్లో ఆ జట్టు ప్రతిదీ నెగ్గింది.



# వుదయం సినిమా

MOVIE TIME!

## టాప్కోస్ ను ఏర్పాటు చేసిన టెలివిజన్ ప్రొడ్యూసర్స్

**వుదయం సినిమా** గత రెండేళ్లుగా తెలుగు, తమిళ, కన్నడ, మళయాల టెలివిజన్ నిర్మాతలతో ఎన్నోసార్లు చర్చించి, చివరగా జనవరి 2026లో చెన్నైలో అన్ని ఆర్గనైజేషన్స్ కలిసి మీటింగ్ నిర్వహించుకుని 'టెలివిజన్ అండ్ ఓటిటి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఆఫ్ సౌత్'(టాప్కోస్)ను ఏర్పాటు చేశారు. ఇందుకోసం కావలసిన అన్ని ప్రక్రియలు రిజిస్ట్రేషన్, బైలాస్ ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన ప్రతినిధులతో కలిసి 'టెలివిజన్ అండ్ ఓటిటి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఆఫ్ సౌత్'సంస్థ అధికారికంగా ఏర్పరిచారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఈ టాప్కోస్ కు సంబంధించిన వివరాలను అన్నిటినీ తెలియజేశారు.



# 'పెద్ది' సక్సెస్ మీట్



**వుదయం:** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లేటెస్ట్ సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ 'పెద్ది'. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో, మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు అందుకుని రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్లతో సంచలన విజయాన్ని సాధించింది. 2026 సౌత్ ఇండియా నంబర్ వన్ గ్రాసర్ గా నిలిచింది అన్ని ప్రాంతాల్లో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో విజయవంతంగా ప్రదర్శితమౌతోంది. ఈ సందర్భంగా చిత్ర బృందం సక్సెస్ ప్రెస్ మీట్‌ను నిర్వహించింది. దర్శకుడు బుచ్చిబాబు సానా, నిర్మాత సతీష్ కిలారు, లిరిక్ రైటర్ అనంత శ్రీరామ్, మైత్రీ శశి ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.బుచ్చిబాబు గారు.. చరణ్ గారికి 'పెద్ది' వంటి అద్భుతమైన సినిమా ఇచ్చారు. మీ తదుపరి సినిమా కూడా చరణ్ గారితోనే ఉంటుందని వింటున్నాం. అది ఎంతవరకు నిజం?–దేనికైనా సమయమే నిర్ణయిస్తుంది. సమయం వచ్చినప్పుడు అది బయటకు వస్తుంది. నేను కూడా అది జరగాలని కోరుకుంటున్నాను.అనంత శ్రీరామ్ గారు.. 'పెద్ది'లో అన్ని రకాల పాటలు రాశారు. అయితే ఐటెమ్ సాంగ్‌పై కొన్ని విమర్శలు వస్తున్నాయి. దానిపై మీ స్పందన?–ఐటెమ్ సాంగ్‌ను ఐటెమ్ సాంగ్‌లాగే ఆస్వాదించాలి. విమర్శ గానీ, ఆరోపణగానీ నిర్దిష్టంగా ఉండాలి. ప్రత్యేకంగా ఎజెండా పెట్టుకుని మాట్లాడితే దానికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. తాత్వికంగా, తార్కికంగా మాట్లాడితే, ఎవరైనా చేసిన విమర్శలకు నేను నిజాయితీగా సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉంటాను.

# 'హ్యాపీ' రీ రిలీజ్‌తో కేరళలో సెన్సేషన్ క్రియేట్ చేసిన అల్లు అర్జున్



**వుదయం:** ఇండియన్ సినీ ఇండస్ట్రీలో పాన్ ఇండియా స్టార్ అనే పదం పాపులారిటీ పొందక ముందే చాలా మంది యాక్టర్స్ ఆశించే పాన్ ఆల్ ఇండియా స్థాయి గుర్తింపు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సంపాదించారు. దాదాపు రెండు దశాబ్దాల ముందే ఆర్య, హ్యాపీ, బన్నీ, దేశముదురు వంటి సినిమాల మలయాళ డబ్బింగ్ వెర్షన్స్ ద్వారా అక్కడి ప్రేక్షకులతో ఆయకు ప్రత్యేకమైన అనుబంధం ఏర్పడింది.మలయాళ టీవీ చానెల్స్‌లో తెలుగు సినిమాల డబ్బింగ్ వెర్షన్స్ ప్రసారమవుతున్న సమయంలోనే అల్లు అర్జున్ తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజన్స్, స్టైలిష్ యాక్టింగ్, డాన్స్ మూవ్స్, అందరికీ కనెక్ట్ అయ్యే రొమాంటిక్ పాత్రలతో మలయాళ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. రీసెంట్‌గా మలయాలంలో రీరిలీజైన హ్యాపీ సినిమా అక్కడ సెన్సేషన్ క్రియేట్ చేసింది. దీంతో కేరళలోని బన్నీ ఫ్యాన్స్ సంబరాలు చేసుకున్నారు. ఎందుకంటే అవి పుష్ప సినిమా కంటే ముందే మొత్తం పాన్ ఇండియా యుగానికి ముందే ఏర్పడిన అభిమానాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి.

# 'నాట్ ఎ టీజర్'లాంచ్ ఈవెంట్



**వుదయం:** సూపర్‌స్టార్మహేష్ బాబు, నమ్రతా శిరోద్కర్ జిఎంబి ఎంటర్‌టైన్‌మెంట్, ప్రముఖ దర్శకుడు వెంకటేష్ మహా దర్శకత్వంలో, వెర్సటైల్ యాక్టర్ సత్యదేవ్ కథానాయకుడిగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సైకాలజికల్ థ్రిల్లర్ 'రావు బహదూర్' చిత్రాన్ని సగర్వంగా సమర్పిస్తున్నారు. వెంకటేష్ మహా ఈ చిత్రానికి దర్శకత్వం వహించడమే కాకుండా కథ, ఎడిటింగ్ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏ+ఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మించాయి. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, అలాగే ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్న 'ఓ సుందరి' పాట సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. 'ఇంటు ది వరల్డ్ ఆఫ్ రావు బహదూర్' వీడియోకు అద్భుతమైన స్పందన లభించింది. చిత్ర నిర్మాతలు 'నాట్ ఎ టీజర్'ను లాంచ్ చేశారు.మూడు నిమిషాల పది సెకన్ల నిడివి గల ఈ వీడియో, కథానాయకుడి విచిత్రమైన, రహస్యాలతో నిండిన ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్తుంది. జీవిత చరమాంకంలో ఉన్న వ్యక్తి.. ప్రాణాంతకమైన లివర్ క్యాన్సర్‌తో బాధపడుతూ, మరణం నీడలో జీవిస్తున్నప్పటికీ, వైద్యుల అంచనాలను తలకిందులు చేస్తూ అతడు బతికే పోరాటాన్ని కొనసాగిస్తాడు. ఆ ప్రయాణం ఒక అద్భుతంగా మారుతుంది. అనంతరం కథ గతం, వర్తమానం మధ్య ప్రయాణిస్తూ అతని యవ్వన దశ, ఒక అందమైన యువతితో ప్రేమకథ, అలాగే అతని అసాధారణ జీవితంలోని ఎన్నో రహస్యాలని ఆవిష్కరిస్తుంది.ఈ వీడియోలో సత్యదేవ్ చేసిన అద్భుతమైన ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. క్లిష్టమైన పాత్రల్లో పూర్తిగా లీనమయ్యే నటుడిగా పేరున్న సత్యదేవ్, ఈ పాత్రలో అద్భుతమైన నటన కనబరిచారు. వాస్తవం, భ్రమల మధ్య చిక్కుకుని ఒంటరితనం, అంతర్మథనం, భావోద్వేగాలతో సతమతమయ్యే వ్యక్తిగా నటన ఆకట్టుకుంటుంది.

# 'శ్రీనివాస మంగపురం' థర్డ్ సింగిల్



**వుదయం:** ఆర్ఎక్స్ 100, మంగళవారం చిత్రాలతో భారీ బ్లాక్‌బస్టర్స్ ను అందించిన దర్శకుడు అజయ్ భూపతి, జయ కృష్ణ ఘట్టమనేనిని తెలుగు చిత్రసీమకు పరిచయం చేస్తూ 'శ్రీనివాస మంగపురం' తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంతో బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. సీనియర్ నటుడు మోహన్ బాబు పవర్ ఫుల్ విలన్ పాత్రలో నటిస్తున్నారు. పి. కిరణ్ నిర్మాణంలో అశ్వినీ దత్ సమర్పిస్తున్నారు.ఇప్పటివరకు విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. జివి ప్రకాష్ కుమార్ అందించిన రెండు పాటలు చార్ట్ బస్టర్ హిట్స్ గా అలరిస్తున్నాయి.ఈ రోజు మేకర్స్ థర్డ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. గుండెపెలిపోతోందే సాంగ్ జూన్ 16న రిలీజ్ కానుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఫీల్ గుడ్ వైబ్‌ను ఇస్తోంది.టెంపుల్ బ్యాక్ డ్రాప్ లో హీరో–హీరోయిన్ లుక్స్ "గుండె పేలిపోతోందే" అనే టైటిల్‌కి తగ్గట్టుగా ప్రేమలోని అందమైన ఎమోషన్స్ ని పోస్టర్ ప్రజెంట్ చేస్తోంది.ఈ చిత్రానికి జయకృష్ణ ISC డీవోపీ, మాధవ్ కుమార్ గుల్లపల్లి ఎడిటర్, సాహి సురేష్ ప్రొడక్షన్ డిజైనర్, రియల్ సతీష్ యాక్షన్ కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు.నటీనటులు: జయకృష్ణ ఘట్టమనేని, రాషా తాడాని, మోహన్ బాబు.

# 'రిస్క్' మూవీ నుంచి "దేవుడు వరమందిస్తే"సాంగ్



**వుదయం:** జీకే మిరాకిల్స్ బ్యానర్‌పై ఘంటాడి కృష్ణ దర్శకత్వంలో, సందీప్ అశ్వ హీరోగా తెరకెక్కిన యూత్‌ఫుల్ సస్పెన్స్ థ్రిల్లర్ "రిస్క్" ప్రపంచవ్యాప్తంగా జూన్ 26న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఇటీవల విడుదలైన ట్రైలర్, పోస్టర్స్ ప్రేక్షకుల్లో మంచి అంచనాలు క్రియేట్ చేయడంతో పాటు ఇండస్ట్రీ వర్గాల్లో హిట్ టాక్‌ను సొంతం చేసుకుంటున్నాయి.ఈ చిత్రంలోని మెలోడీయస్ సాంగ్ "దేవుడు వరమందిస్తే" ను బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ త్రినాథ్ రావు నక్కిన లాంచ్ చేశారు. ఇప్పటికే ఈ పాటతో పాటు సినిమాకు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది.

# ఘనంగా 'పోలీస్ కంప్లైంట్' మూవీ సక్సెస్ సెలబ్రేషన్స్



**వుదయం:** వరలక్ష్మి శరత్‌కుమార్, నవీన్ చంద్ర, కృష్ణసాయి, రాగిణి ద్వివేది ప్రధాన పాత్రల్లో ఎంఎస్‌కే ప్రమిద శ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌పై బాల కృష్ణ మహారాణా నిర్మించిన హారర్–యాక్షన్ థ్రిల్లర్ 'పోలీస్ కంప్లైంట్' జూన్ 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. క్రియేటివ్ డైరెక్టర్ సంజీవ్ మేగోటి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటూ విజయవంతంగా ప్రదర్శితమవుతోంది.సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ ఫిల్మ్ ఛాంబర్‌లో చిత్రబృందం ఘనంగా సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించింది. కేక్ కట్ చేసి చిత్ర విజయాన్ని ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, ఈ సినిమా హీరోయిన్ వరలక్ష్మి శరత్‌కుమార్ సినిమా ప్రమోషన్‌లో పాల్గొనలేదని చిత్రయూనిట్ ఆరోపణల నేపథ్యంలో ఆమె ప్రొడ్యూసర్ కౌన్సిల్ ను సంప్రదించారు. ఈ వివాదాన్ని పెద్దల జోక్యంతో సానుకూలంగా పరిష్కరించుకున్నామని చెప్పాను. దీంతో దర్శకుడు సంజీవ్ మేగోటి గారు తన తప్పు లేకపోయినా వరలక్ష్మికి సారీ చెప్పారు. ఆయన ప్రదర్శించిన వినయం, సహనమే ఈ విజయానికి మరో కారణమని పేర్కొన్నారు. సినిమా మంచి కలెక్షన్లతో ముందుకు సాగడం ఇండస్ట్రీకి కూడా శుభపరిణామమని అన్నారు.దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ, "మా చిత్ర హీరోయిన్ వరలక్ష్మి శరత్ కుమార్ నాలెడ్జ్ కంటే మా నాలెడ్జ్ లక్ష రేట్లు ఎక్కువ ఉంది. అందుకే ప్రసన్న కుమార్ వంటి పెద్దల సూచన మేరకే ఆమెకు సారీ చెప్పడం జరిగింది. అంతేకానీ, సమస్య పూర్తి సర్దుమణిగిందని కూడా చెప్పలేను. మొత్తానికి ఒక వివాదంతో సతమతం అయ్యాం.. చివరికి విజయంతో శుభం కార్డు పడిందని భావిస్తున్నాం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో విడుదలైన 'పోలీస్ కంప్లైంట్'కు అద్భుతమైన స్పందన వస్తోంది.

# ప్రైమ్ వీడియోలో జూన్ 18 నుంచి స్ట్రీమింగ్‌కు రానున్న మోహన్‌లాల్ సస్పెన్స్ థ్రిల్లర్ 'దృశ్యం 3'



**వుదయం:** భారతీయ సినీ చరిత్రలో అత్యంత ప్రజాదరణ పొందిన థ్రిల్లర్ ఫ్రాంచైజీలలో ఒకటైన 'దృశ్యం' సిరీస్ మూడో భాగం 'దృశ్యం 3' ప్రపంచవ్యాప్తంగా జూన్ 18 నుంచి ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. జీతూ జోసెఫ్ రచన, దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని ఆంథోనీ పెరుంబవూర్ నిర్మించగా, మోహన్‌లాల్, మీనా, సిద్ధిక్ కీలక పాత్రల్లో నటించారు. థియేటర్లలో విజయవంతమైన ప్రదర్శన అనంతరం ఈ చిత్రం మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో కూడా అందుబాటులోకి రానుంది.'దృశ్యం 2' సంఘటనల తర్వాత జార్జ్‌కుట్టి తన కుటుంబానికి భద్రమైన భవిష్యత్తును నిర్మించుకున్నట్లు కనిపిస్తుంది. తన గత అనుభవాలను ఆధారంగా చేసుకుని ఒక విజయవంతమైన సినిమాను కూడా రూపొందిస్తాడు. అయితే గతం మళ్లీ అతడిని వెంటాడుతుంది.

# 'డ్యూడ్ 2' సన్నాహాలు



**వుదయం:** 'దేవదాస్ సార్..' అంటూ 'డ్యూడ్' సినిమాతో కుర్రకారుని అలరించింది మలయాళ భామ మమితా బైజు. ఆమె, హీరో ప్రదీప్ రంగనాథన్ జంటగా నటించిన చిత్రమిది. కీర్తిశ్వరన్ దర్శకత్వం వహించారు. ప్రేమ, స్నేహం లాంటి అంశాలతో రూపొందిన ఈ చిత్రంలో మమిత, ప్రదీప్‌ల జోడీ ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. గతేడాది విడుదలై యువతను విశేషంగా ఆకట్టుకున్న ఈ సినిమాకి.. ఇప్పుడు సీక్వెల్‌ను తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే ఓ కార్యక్రమంలో పాల్గొన్న దర్శకుడు కీర్తిశ్వరన్ 'డ్యూడ్ 2' గురించి మాట్లాడుతూ.. ''ఈ కొనసాగింపు చిత్రం గురించి ప్రదీప్ రంగనాథన్‌కు ఓ ఆలోచనను చెప్పాను. ఈ కథాలోచన అనుకున్నట్లుగా కార్యరూపం దాల్చితే.. సీక్వెల్‌ను త్వరలోనే పట్టాలెక్కిస్తాం'' అని అన్నారు. ప్రస్తుతం మమిత ఖాతాలో 'విశ్వనాథ్ అండ్ సన్స్', 'ఇరందు వానం' తదితర చిత్రాలున్నాయి.

# 'కాంచన 4'లో నయన్?



**వుదయం:** ఈ ఏడాది ప్రారంభంలోనే 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రంతో 'మీసాల పిల్లా' అంటూ కుర్రకారుని పాటలు పాడుకునేలా చేసింది అగ్రకథానాయిక నయనతార. ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా 'హాయ్', 'టాక్సిక్', 'డియర్ స్టూడెంట్స్' లాంటి వరుస ప్రాజెక్టులతో తీరిక లేకుండా గడుపుతోందీ భామ. ఇప్పుడీమె ఖాతాలోకి మరో చిత్రం చేరినట్లు తెలుస్తోంది. రాఘవ లారెన్స్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. తెరకెక్కిస్తున్న చిత్రం 'కాంచన 4'. ఈ హారర్ కామెడీలో ఓ ప్రత్యేక పాత్రలో నయన్ మెరవనున్నట్లు సమాచారం. ఈ సినిమాలోని ఫ్లాష్‌బ్యాక్‌కు సంబంధించిన కీలక సన్నివేశాల్లో ఆమె కనిపించనున్నట్లు తమిళ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 'కాంచన' ఫ్రాంచైజీలో రాబోతున్న ఈ చిత్రంలో పూజా హెగ్డే, నోరా ఫతేహి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda,RTC X Roads, Hyderabad - 500020, Telangana.
Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.